ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

THURSDAY 05TH MARCH 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 332 COST : 3\- KHAMMAM, TELANGANA

గురువారం 05 మార్చి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 332 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## తగ్గిన బంగారం ధరలు..

ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల మధ్య యుద్ధ ప్రభావం అంతర్జాతీయ గోల్డ్ మార్కెట్‌పై తీవ్రంగా పడుతోంది. యుద్ధం కారణంగా ఒక్కసారిగా భారీగా పెరిగిన బంగారం ధరలు నిన్నటి నుంచి తగ్గుతున్నాయి. హైదరాబాద్ నగరంలో నిన్న 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 1,64, 510 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 1,50,800 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 1,23,380 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. నిన్నటితో పోల్చుకుంటే పది గ్రాముల బంగారంపై.. గ్రాముకు ఒక రూపాయి చొప్పున 10 రూపాయలు తగ్గింది. ఈ రోజు 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 1,64, 500 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 1,50, 790 దగ్గర ట్రేడ్ అవుతోంది..

# సింగూర్ డ్యామ్ భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు

- త్వరలోనే స్వయంగా డ్యామ్ ను సందర్శిస్తా
- ప్రాజెక్టుల భూసేకరణకు 5000 కోట్లు
- జూన్ 2 నాటికి భూసేకరణ పూర్తి
- పాలెం వాగు ప్రాజెక్ట్ గేట్లు,రెగ్యులేటర్ సమస్యలను పరిష్కరిస్తా
- ప్రాజెక్ట్ పరిస్థితిని క్షేత్రస్థాయిలో వెళ్లి సమీక్షించండి
- అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు
- ప్రాజెక్టులపై మంత్రులు, అధికారులతో సచివాలయంలో సమీక్ష

హైదరాబాద్,మార్చి4(అక్షరం న్యూస్): సింగూర్ డ్యామ్ భద్రత ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ మహానగరానికి ప్రాణాధారంగ నిలిచిన సింగూర్ ప్రాజెక్టు పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. స్వయంగా తాను సింగూర్ ప్రాజెక్టును సందర్శించి పరిస్థితిని పూర్తిస్థాయిలో సమీక్షిస్తానని ఆయన ప్రకటించారు. బుధవారం ఉదయం సహచర మంత్రులు పొంగులేటి



శ్రీనివాసరెడ్డి, ధనసరి అనసూయ సీతక్క,వివేక్ వెంకటస్వామి లతో కలసి డాక్టర్ బి.ఆర్. అంబెద్కర్ సచివాల యంలో ఆయన నీటిపారుదలశాఖ ఇంజినీర్లతో ఉన్నత స్థాయిలో సమీక్ష సమావేశం

➢ మిగతా 2వ పేజిలో..

# అంతర్జాతీయ మహిళ దినోత్సవం కానుక

- 6 లక్షల మంది మహిళల హెల్త్ ప్రొఫైల్ తయారీ
- ఈ నెల 8 నుంచి స్క్రీనింగ్ ప్రారంభం
- టీ డయాగ్నస్టిక్స్ ద్వారా ఒక్కొక్కరికీ 30 రకాల పరీక్షలు
- 4 దశల్లో ఆరోగ్యశాఖ కార్యక్రమాలు
- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష



హైదరాబాద్,మార్చి4(అక్షరం న్యూస్)రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాక సంఘాల మహిళల హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయిం చింది. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ప్రారంభించాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు

➢ మిగతా 2వ పేజిలో..



# భారత్ చేరుకున్న ఫిన్‌లాండ్ అధ్యక్షుడు

### విమానాశ్రయంలో స్టబ్‌కు ఘనంగా స్వాగతం


న్యూఢిల్లీ,మార్చి4((అక్షరం న్యూస్) ఫిన్‌లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ భారత్ విచ్చేశారు. నాలుగు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం మధ్యాహ్నం ఆయన ఢిల్లీ చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ఆధ్వర్యంలోని బృందం ఘన స్వాగతం పలికింది. గార్డ్ ఆఫ్ ఆనర్ లభించింది. స్టబ్‌తోపాటు ఫిన్‌లాండ్‌కు చెందిన పలువురు కీలక నేతలు, అధికారులు కూడా ఇండియా చేరుకున్నారు. స్టబ్ తన పర్యటన సందర్భంగా ఇండియాతో కీలక ఒప్పందాలు చేసుకుంటారు.

ఈ మేరకు అనేక అంశాలపై చర్చలు జరపనున్నారు. ముఖ్యంగా ద్వైపాక్షిక సంబంధాలు, వ్యాపారం, వాణిజ్యం, సాంకేతిక రంగంలో సహకారం వంటి అంశాల్లో ఒప్పందాలు జరుగుతాయి. స్టబ్స్.. ఈ చర్చల్లో భాగంగా గురువారం ప్రధాని మోదీతో చర్చలు జరుపుతారు. అలాగే, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్‌తో కూడా

➢ మిగతా 2వ పేజిలో..

# ఐపీఎస్‌ల సంఖ్యను పెంచండి

- రాష్ట్రంలో ఐపీఎస్‌ల సంఖ్యను 105కు పెంచండి
- పెరుగుతున్న జనాభా, హైదరాబాద్ విస్తరణతో తెలంగాణకు మరింత మంది ఐపీఎస్‌లు అవసరం
- వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధులు ఇవ్వండి
- కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి
- మావోయిస్టుల అంశంపై నివేదిక అందజేసిన ముఖ్యమంత్రి
- తెలంగాణ పోలీసులను అభినందించిన అమిత్ షా
- ఈగల్ టీమ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచన



న్యూఢిల్లీ/హైదరాబాద్, మార్చి 4 (అక్షరం న్యూస్) తెలంగాణ రాష్ట్రానికి అదనంగా ఐపీఎస్‌లను కేటాయించాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. పెరిగిపోతున్న సైబర్ నేరాలు, డ్రగ్స్, వైట్ కాలర్ నేరాలను అరికట్టడం, శరవేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్, పెరుగుతున్న జనాభా, హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్ల పునర్వ్యవస్థీకరణ, కొత్తగా ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ఏర్పాటు నేపథ్యంలో తెలంగాణకు మరింత మంది ఐపీఎస్ అధికారులు అవసరమని వివరించారు. బుధవారం ఢిల్లీలో అమిత్ షాతో ఆయన నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి, డీజీపీ శివధర్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ అదనపు డీజీపీ విజయ్‌కుమార్, ఎస్ఐబీ ఐజీపీ బి.సుమతి సుమారు గంటన్నర పాటు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణకు సంబంధించిన పలు కీలక భద్రతా అంశాలు, పోలీస్ విభాగం బలోపేతం, మావోయిస్టుల అంశంపై చర్చించారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత 2016లో మొదటిసారి ఐపీఎస్ క్యాడర్ రివ్యూ జరిగిందని, 2021లో జరగాల్సిన రివ్యూ ఆలస్యంగా 2025లో జరిగిందని.. ఆ సమయంలోనూ ఏడుగురు ఐపీఎస్‌లను మాత్రమే తెలంగాణకు కేటాయించారని అమిత్ షాకు సీఎం వివరించారు. మూడో క్యాడర్ రివ్యూను నిర్దేశిత సంవత్సరమైన 2026లోనే చేపట్టాలన్నారు. ప్రస్తుతం తెలంగాణలో 83 ఐపీఎస్ అధికారులు ఉన్నారని.. వారి సంఖ్యను 105కు పెంచాలని కోరారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న

➢ మిగతా 2వ పేజిలో..

# చరిత్రాత్మక విజయంతో ఫైనల్లో న్యూజిలాండ్..



### అలెన్ బౌండరీల సునామీలో కొట్టుకుపోయిన దక్షిణాఫ్రికా..

లీగ్ ఆసాంతం అదరగొట్టి.. ఆఖర్లో తడబడిన దక్షణాఫ్రికా భారీ మూల్యం చెల్లించుకుంది. సూపర్ 8లో భారత్, వెస్టిండీస్, జింబాబ్వేపై భారీ తేడాతో గెలిచిన.. సఫారీలను న్యూజిలాండ్ చిత్తు చిత్తుగా ఓడించింది. ఓపెనర్ ఫిన్ అలెన్(100 నాటౌట్) బౌండరీల సునామీలో ప్రొటీస్ జట్టు కొట్టుకుపోయింది. 170 పరుగుల లక్ష్య ఛేదనలో అలెన్ చిరస్మరణీయ సెంచరీతో చెలరేగగా.. పొట్టి ప్రపంచకప్‌లో తొలిసారి దక్షిణాఫ్రికాపై విజయంతో చరిత్ర లిఖించింది కివీస్. విన్నింగ్ షాట్‌తో అలెన్ శతకం పూర్తి చేసుకోగా 9 వికెట్ల విజయంతో దర్జాగా రెండోసారి ఫైనల్‌కు దూసుకెళ్లింది బ్లాక్‌క్యాప్స్.టీ 20 ప్రపంచకప్‌ను ముద్దాడాలనుకున్న దక్షిణాఫ్రికా కల చెదిరింది. లీగ్ దశ నుంచి అజేయంగా సెమీస్‌లో అడుగుపెట్టిన సఫారీ జట్టును అనామక జట్టులా ఓడించింది న్యూజిలాండ్. పొట్టి కప్‌లో గతంలో ఐదుకు ఐదుసార్లు ఓడిన కివీస్.. సంచలన ఆటతో ప్రొటీస్ జట్టుకు నాకౌట్ పంచ్ ఇచ్చింది. ఈడెన్ గార్డెన్స్‌లో సంజూ శాంసన్ అజేయ అర్ధశతకం(97 నాటౌట్)తో భారత్‌ను గెలిపించిన

➢ మిగతా 2వ పేజిలో..

# యంగ్ ఇండియా స్కూల్స్ టెండర్లలో అవినీతి



- త్వరలోనే వివరాలు బయటపెడతాం
- జర్నలిస్టుల హెల్త్ స్కీమ్‌ను పక్కన పెట్టారు
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,మార్చి4 (అక్షరం న్యూస్)యంగ్ ఇండియా స్కూల్స్‌లో జరిగిన అవినీతి అంతా ఇంతా కాదు.. అన్ని ఆధారాలు ఉన్నాయి. త్వరలో అన్ని బయట పెడుతానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ప్రభుత్వ పనితీరుపై హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. యంగ్ ఇండియా స్కూల్స్‌లో ఎవరికి ఎక్కువ టెండర్లు ఇచ్చారో అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు.

పరిపాలనలో ముఖ్యమంత్రికి పట్టు రావడం లేదని.. మేము ప్రతిపక్షంగా సక్సెస్ అయ్యామని పేర్కొన్నారు. ఖమ్మంకు కేటీఆర్ వెళ్లారు.. ఇప్పుడు స్థలాలు ఇస్తాం.. ఇండ్లు కట్టిస్తాం అన్నారు. నేను శారదా పీఠం వెళ్లాను.. అది ఆపుతున్నాం అన్నారు. దేవాదుల

➢ మిగతా 2వ పేజిలో..

# మోడీ పర్యటనలకు దాడులకు లింకేంటి

- యుద్ధం అన్నది మా ప్రణాళికలో భాగం
- విమర్శలకు దీటుగా స్పందించిన ఇజ్రాయిల్

న్యూఢిల్లీ,మార్చి4(అక్షరం న్యూస్) ఇరాన్ - ఇజ్రాయెల్ దేశాల మధ్య గత ఐదు రోజుల నుంచి యుద్ధం నడుస్తోంది. ఫిబ్రవరి 28వ తేదీన ఇజ్రాయెల్, అమెరికా దళాలు సంయుక్తంగా ఇరాన్‌పై బాంబు దాడులు చేశాయి. ఇరాన్ నాయకులే లక్ష్యంగా టెహ్రాన్‌లోని 30 చోట్ల బాంబు దాడులు జరిగాయి. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ, ఆయన భార్య, కూతురు, అల్లుడు, మనవడు ప్రాణాలు కోల్పోయారు. శనివారం జరిగిన దాడుల్లో ఖమేనీ చనిపోగా.. మరుసటి రోజు ఈ విషయాన్ని ఇరాన్ అధికారికంగా ప్రకటించింది. ఇజ్రాయెల్, అమెరికాలపై ప్రతి దాడులకు దిగింది. ఖమేనీ మృతి చెందినా ప్రధాని మోడీ స్పందించడం లేదని, ఖండించడం లేదని విపక్ష పార్టీలు నిలదీస్తున్నాయి. మోడీ తీరువల్ల భారత్ పరువు పోయిందని గగ్గోలు పెడుతున్నాయి. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేయడానికి రెండు రోజుల ముందు భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్‌లో పర్యటించారు. ఫిబ్రవరి 25, 26 తేదీల్లో రెండు రోజుల పాటు మోదీ పర్యటన సాగింది. మోదీ పర్యటన ముగిసిన సరిగ్గా రెండు రోజులకు.. ఫిబ్రవరి 28వ తేదీన ఇజ్రాయెల్.. ఇరాన్‌పై దాడి చేసింది. ఈ విషయం ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సోషల్ మీడియాలో పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌లో ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజర్ ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న చర్చ, సోషల్ మీడియా ప్రచారాలపై స్పందించారు. రూవెన్ అజర్ మాట్లాడుతూ.. 'అదొక ఆపరేషనల్ అవకాశం మాత్రమే. ప్రధాని మోదీ వెళ్లిపోయిన తర్వాత ఆ అవకాశం వచ్చింది. మోదీ పర్యటన సందర్భంగా ఆయనతో దేశాభివృద్ధి గురించి మాత్రమే మాట్లాడాము. ఈ విషయం గురించి ఆయనతో చర్చించలేదు. దాడులు చేస్తామని ఆ సమయానికి మాకు కూడా తెలీదు. మోదీ వెళ్లిపోయిన తర్వాత ఇరాన్‌పై దాడి చేయాలా? వద్దా? అన్నదానిపై నిర్ణయం తీసుకోవడానికి రెండు రోజుల సమయం పట్టింది. ఇరాన్‌పై దాడులకు ఫిబ్రవరి 28వ తేదీ ఉదయం సెక్యూరిటీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆ తర్వాతే దాడులు జరిపాము. దాడులకు చాలా కాలం ముందునుంచే మేము అమెరికాతో సంప్రదింపులు జరుపుతూ ఉన్నాము. సరైన సమయం కోసం ఎదురు చూస్తూ ఉన్నామని చెప్పుకొచ్చారు.మోడీ పర్యటనలో యుద్ధం గురించి ఎందుకు మాట్లాడుతామని అన్నారు.

## ఐపీఎస్‌ల సంఖ్యను పెంచండి

➢ మొదటి పేజి తరువాయి

విధానాలను కేంద్ర మంత్రి దృష్టికి సీఎం రేవంత్ తీసుకెళ్లారు. ముఖ్యంగా ఈగల్ ఫోర్స్ కార్యకలాపాలు, సైబర్ నేరాలు, సైబర్ సవాళ్లను ఎదుర్కోవడంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోషిస్తున్న క్రియాశీలక పాత్రను వివరించారు. ఇక వెనుకబడిన జిల్లాల్లో అభివృద్ధి పనులకు కేంద్రం నుంచి అందాల్సిన సాయంపైనా చర్చ జరిగింది. ఈ మేరకు నిధులు ఇవ్వాలని అమిత్ షాను సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

### మావోయిస్టుల అంశంపై సుదీర్ఘ చర్చ

రాష్ట్రంలో మావోయిస్టుల అంశం, ప్రభుత్వం అనుసరించిన వ్యూహాలు, దక్కిన ఫలితాలు, మావోయిస్టుల లొంగుబాటు, పునరావాసం తదితర అంశాలపైనా అమిత్ షాకు రేవంత్‌రెడ్డి నివేదికను అందజేశారు. రాష్ట్రంలో గత రెండేళ్లలో గణనీయమైన మార్పులు వచ్చాయని, 591 మంది మావోయిస్టులు లొంగిపోయారని.. ఇది మంచి పరిణామమని అమిత్ షాకు సీఎం, పోలీసు ఉన్నతాధికారులు వివరించారు. తెలంగాణ నుంచి మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్నది కేవలం 11 మందేనని రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు కేంద్ర మంత్రికి వివరించారు. లొంగిపోయిన మావోయిస్టులు వెల్లడించిన భవిష్యత్ కార్యాచరణ వివరాలను అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ పోలీసులను కేంద్ర మంత్రి అమిత్‌షా అభినందించారు. ఆపరేషన్ కగార్‌కు మంచి సహకారం అందించారని, ఆపరేషన్ పూర్తయ్యే వరకు ఇలాగే కొనసాగాలని, మిగతా మావోయిస్టులు కూడా లొంగిపోయేలా చూడాలని చెప్పారు. తెలంగాణలో ఈగిల్ టీమ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఇక తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, బెంగాల్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్ తదితర మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల పోలీసులు, నాయకులు కూడా కేంద్ర హోంమంత్రితో భేటీ అయ్యారు.

# భారత్ చేరుకున్న ఫిన్‌లాండ్ అధ్యక్షుడు

➢ మొదటి పేజి తరువాయి

సమావేశమవుతారు. స్టబ్స్ ఇండియాలో పర్యటిస్తున్న సందర్భంగా ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. స్టబ్స్‌కు స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు. స్టబ్స్ పర్యటన ఇరు దేశాల మధ్య సంబంధాల బలోపేతానికి ఉపయోగపడుతుందని, గురువారం ఆయనను కలుసుకునేందుకు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు. భారత పర్యటనపై స్టబ్ కూడా ప్రత్యేకంగా స్పందించారు. భారత పర్యటనపై హర్షం వ్యక్తం చేశారు. ఇక్కడ ప్రధాని మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ములను కలుసుకోబోతున్నట్లు వెల్లడించారు. గురువారం సాయంత్రం మీడియాతో మోదీ, స్టబ్ మాట్లాడుతారు. ఫిన్‌లాండ్ ప్రధాని పె÷-టటెరి ఒర్పో ఇటీవలే ఇండియాలో పర్యటించారు. న్యూఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఇక.. ఇండియా, ఫిన్‌లాండ్ మధ్య చాలాకాలంగా స్నేహపూర్వక సంబంధాలున్నాయని భారత విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ అన్నారు.

## కేంద్ర జాబితాలో లేని 40 బిసి కులాలు

- జనగణనలో వారిని కూడా చేర్చేలా చూడాలి
- సిఎస్‌ను కోరిన తెలంగాణ బిసి కమిషన్

హైదరాబాద్,మార్చి4(అక్షరం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో జనగణన కార్యక్రమంలో భాగంగా మే 11 నుంచి జూన్ 9 వరకు గృహాల నమోదు జరగనుంది. ఆ తర్వాత జనాభా గణన 2027 ఫిబ్రవరి 9 నుండి ఫిబ్రవరి 28, వరకు జరగనుంది. జనగణనలో కేంద్ర ప్రభుత్వ ఓబీసీ లిస్టులో ఉన్న తెలంగాణలోని 90 కులాల ప్రజలను మాత్రమే ఓబీసీలుగా గణనలోకి తీసుకోవడం జరుగుతోంది. తద్వారా తెలంగాణలో ఉన్న బీసీ కులాల సంఖ్యను తక్కువగా చూపెట్టే ప్రమాదం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో 130 కులాలను వెనుకబడిన తరగతుల కులాలుగా గుర్తించడం జరిగింది. కాని కేంద్ర ప్రభుత్వం ఓబీసీ లిస్ట్‌లో కేవలం 90 కులాలను మాత్రమే చేర్చి 40 కులాలను చేర్చడం జరగలేదు. తద్వారా తెలంగాణలో బీసీల సంఖ్య తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉంది. బీసీ లిస్ట్‌లో లేని 40 కులాలను కూడా ఓబీసీ లిస్ట్‌లో చేర్చాలని గతంలో రాష్ట్ర ప్రభుత్వం, బీసీ కమిషన్ తరపున కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. కాని ఇప్పటివరకు దానిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. కేంద్ర ప్రభుత్వం ఈ 40 కులాలను ఓబీసీ లిస్ట్‌లో చేర్చిన తర్వాతనే తెలంగాణ రాష్ట్రంలో జనగణనను ప్రారంభించాలి. విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దష్టికి తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రానికి చెందిన 40 బీసీ కులాలను కేంద్ర ఓబీసీ లిస్ట్‌లో చేర్చేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకి ఒక లేఖ ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగిందని బిసి కమిషన్ తెలిపింది.

# సింగూర్ డ్యామ్ భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు

➢ మొదటి పేజి తరువాయి

నిర్వహిం చారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడు తూ జంటనగరాలకు తాగు నీటిని సరఫరా చేస్తూ, పరిసర ప్రాంతాలకు సాగునీరూ అందిస్తున్న సింగూర్ ప్రాజెక్టును పరిరక్షించడంతో పాటు పునరుద్ధరణ విషయంలో ఎటువంటి రాజీ ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. జాతీయ ఆనకట్ట భద్రతా సంస్థతో పాటు, రాష్ట్ర అధికారుల నుంచి భద్రతా పరిస్థితిపై హెచ్చరికలు వచ్చినట్టు ఆయన పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించేందుకు తక్షణ సాంకేతిక జోక్యాలు, నీటిమట్టం దిగువన అండర్‌వాటర్ పరిశీలనలు, మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. సంగారెడ్డి జిల్లాలో ఉన్న సింగూర్ డ్యామ్ పై 2025 మధ్యకాలం నుండే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన తెలిపారు. ఆ సమయంలో నిర్వహించిన అంచనాల్లో ఎంబాంక్మెంట్‌లో చీలికలు, స్లోప్ ఎరోషన్, రివెట్‌మెంట్ నష్టం, ప్లంజ్ పూల్ సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు. ఇవి దిగువ ప్రాంతాల్లో వరద ముప్పుకు దారితీసే అవకాశాలపై ఆందోళనలు రేకెత్తించాయన్నారు. 29.91 టీఎంసీల స్థూల సామర్థ్యం గల ఈ రిజర్వాయర్ ప్రతీ సంవత్సరం హైదరాబాద్‌కు 6,7 టీఎంసీల నీటిని సరఫరా చేస్తోందని ఆయన తెలిపారు. డ్యామ్ భద్రత విషయంలో పూర్తి బలోపేతం జరిగే వరకు అధిక ప్రమాదం కలిగించే ఆపరేషన్లు నిలిపివేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బండ్ దిగువన నీటిని పూర్తిగా వదలకుండా దాగి ఉన్న నష్టాలను గుర్తించేందుకు సోనార్ పరీక్షలు మరియు అండర్‌వాటర్ సర్వేలు చేపట్టి 2,3 రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు. త్వరలోనే స్వయంగా ఆనకట్టను సందర్శిస్తానని ప్రకటించిన ఆయన, ఒకే సీజన్‌లో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు, పంటల విరామం రాకుండా చూడాలన్నారు. ఇదే సమయంలో సింగూర్ కాలువ లైనింగ్ పనుల పురోగతిని కూడా మంత్రి సమీక్షించారు. మొత్తం 13 కి.మీ.లో 9 కి.మీ. పూర్తయ్యాయి; మిగిలిన 4 కి.మీ.ను అత్యవసరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గత ఆగస్టులో నిల్వలను భద్ర పరిమితులకు కట్టడి చేసి, నియంత్రిత నీటి విడుదలలు ప్రారంభించినప్పుడు ఆనకట్టపై ముప్పు స్థాయి పెరిగిందని, డిసెంబర్ నాటికి దశలవారీగా

ములుగు జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ పక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా పాలెం వాగు గేట్లు,రెగ్యులేటర్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పాలెంవాగు పరిస్థితిని క్షేత్రస్థాయిలో పర్యటించి పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి నివేదికను సమర్పించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలకు గాను అవసరమైన భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం 5,000 కోట్ల నిధులు విడుదల చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. జూన్ 2 వ తేదీ వరకు భూసేకరణ పూర్తి చేయాలని నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన సింగూరు ప్రాజెక్టు డ్యాం సేఫ్టీ పై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ, మెదక్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, ఇరిగేషన్ శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఈ. శ్రీధర్, ఇరిగేషన్ శాఖ ముఖ్య అధికారులు, , ఇంజనీరింగ్ శాఖ ముఖ్య అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. సమావేశంలో రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన సింగూరు డ్యాం సేఫ్టీ పై రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ ఉత్తమ్ కుమార్ రెడ్డి వివేక్ వెంకటస్వామిలు చర్చించారు. డ్యామ్ సేఫ్టీ ప్రభుత్వానికి ఎంతో ప్రాధాన్యత అంశం అన్నారు. నేషనల్ డ్యామ్ సెక్యూరిటీ సంస్థ రూపొందించిన నిబంధనల మేరకు సింగూర్ డ్యాం ను పరిరక్షించాలని మంత్రులు ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశించారు. సింగూరు డ్యామ్ సేఫ్టీ నిర్మాణ పనులపై టెక్నికల్ కమిటీని నియమించాలని మంత్రులు ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఆందోల్ నియోజకవర్గం లో 40 వేల ఎకరాలకు సాగునీరు అందించే పెద్దారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పనులను శరవేగంగా రూపొందించి ప్రభుత్వానికి అందజేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులను మంత్రులు ఆదేశించారు. పెద్దారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను పనులకు ఉగాదిలోగా శంకుస్థాపన పనులకు శ్రీకారం చుట్టాలని మంత్రులు ఆదేశించారు. సింగూరు ప్రాజెక్టు కాలువల లైనింగ్ పనులను జూన్ 26 లోగా పూర్తి చేయాలని మంత్రులు ఆదేశించారు. సింగూర్ ప్రాజెక్టు సుందరీకరణ , పరిరక్షణ పనులను వెంటనే ప్రారంభించాలని మంత్రులు ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఆందోల్ నియోజకవర్గం లో చిన్న నీటి ప్రాజెక్టులైనా చెరువుల పునరుద్ధరణ పనుల టెండర్లను పూర్తి చేసి ఈ సీజన్లో రైతులకు సాగునీరు అందించాలని ఆదేశించారు.

# అంతర్జాతీయ మహిళ దినోత్సవం కానుక

➢ మొదటి పేజి తరువాయి

సూచించారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్యశాఖ నిర్వహించాల్సిన కార్యక్రమాలపై సెక్రటేరియట్‌లో మంత్రి దామోదర్ రాజనర్సింహ బుధవారం సమీక్ష చేశారు. ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యనారాయణ, ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్ కుమార్, డ్రగ్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం, డీఎంఈ నరేంద్ర కుమార్, టీవీవీపీ కమిషనర్ అజయ్‌కుమార్, డీహెచ్ రవిందర్ నాయక్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకూ 99 రోజులపాటు చేపట్టనున్న కార్యక్రమాలపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు మంత్రి దిశానిర్దేశర చేశారు. హాస్పిటళ్లలో రోజువారీ వైద్య సేవలకు ఆటంకం కలగకుండా 99 డేస్ యాక్షన్ ఎ÷-లాన్ ఉండాలని సూచించారు. అధికారులు రూపొందించిన ప్రణాళికను స్వల్ప మార్పులతో మంత్రి ఆమోదించారు. మొత్తం 4 దశల్లో కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. తొలి దశలో మార్చి 6 నుంచి 31వ తేదీ వరకు 26 రోజుల పాటు మాతా శిశు సంరక్షణ, కౌమార దశ బాలికలు, వృద్ధుల ఆరోగ్య సేవలపై దృష్టి కేంద్రీకరించనున్నారు. హాస్పిటళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ, పెండింగ్ ÷ల్లె పరిష్కారం, ఆస్తుల వెరిఫికేషన్ వంటి పరిపాలనా పరమైన అంశాలను చక్కదిద్దడంతో పాటు.. క్షేత్రస్థాయిలో రక్తహీనత నివారణ, పాఠశాలలు, అంగన్‌వాడీల్లో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సెల్ఫ్ హెల్ఫ్ గ్రూపు మహిళల హెల్త్ ప్రొ÷ల్ తయారీ ప్రోగ్రామ్‌ను ప్రారంభిస్తారు. తెలంగాణ డయాగ్నస్టిక్స్ సహకారంతో ఒక్కో మహిళకు మొత్తం 30 రకాల పరీక్షలు చేయనున్నారు. మార్చి 8 నుంచి మూడు దశల్లో సుమారు 46 లక్షల మంది మహిళలకు పరీక్షలు చేయనున్నారు. తొలి దశలో ప్రతి జిల్లా నుంచి 5 మండలాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, రెండో దశలో మరో 10 మండలాల్లో, చివరి దశలో మిగిలిన అన్ని మండలాల్లో స్క్రీనింగ్ చేపట్టనున్నారు. మొత్తం స్క్రీనింగ్‌ను 6 నెలల్లో పూర్తి చేయాలని మంత్రి సూచించారు.ప్రజాపాలన రెండో దశను ఏప్రిల్ 1 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తారు. ఈ 15 రోజుల్లో అసంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్, కేన్సర్ వంటి వాటిని గుర్తించేందుకు సబ్ సెంటర్ల పరిధిలో విస్తృతమైన స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేస్తారు. జిల్లా డే కేర్ కేన్సర్ సెంటర్లలో కీమోథెరపీ సేవలను మ్యాపింగ్ చేయడంతో పాటు, డయాలసిస్ రోగులకు వైరల్ ఇన్ఫెక్షన్ పరీక్షలు తప్పనిసరి చేయాలని మంత్రి ఆదేశించారు. ఇక ఏప్రిల్ 16 నుంచి మే 15 వరకు సాగే మూడో దశలో అంటువ్యాధుల నియంత్రణ, ప్రజారోగ్య సన్నద్ధతపై యంత్రాంగం దృష్టి సారించనుంది. టీబీ ముక్త్ భారత్ లక్ష్యంగా టీబీ కేసులను గుర్తించడంతో పాటు.. ఎండలు ముదురుతున్న నేపథ్యంలో వడదెబ్బ, డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించి, అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలని మంత్రి ఆదేశించారు. ÷ళి 16 నుంచి జూన్ 12 వరకు నాలుగో దశలో పట్టణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను విస్తరించనున్నారు. ముఖ్యంగా జీహెచ్‌ఎంసీ, సైబరాబాద్, మేడ్చల్ పరిధిలోని 145 అర్బన్ పీహెచ్‌సీలను పాలిక్లినిక్స్‌గా అప్‌గ్రేడ్ చేసి, స్పెషాలిటీ వైద్య సేవలను అందించాలని మంత్రి సూచించారు. బస్తీల్లో మొబైల్ వెహికిల్స్ ద్వారా వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు వైద్యం చేరువ చేయనున్నారు. ఫుడ్ సేఫ్టీ మేళాలు నిర్వహించి ప్రజల్లో కల్తీ ఆహారంపై చైతన్యం తీసుకురావాలని మంత్రి సూచించారు.

# యంగ్ ఇండియా స్కూల్స్ టెండర్లలో అవినీతి

➢ మొదటి పేజి తరువాయి

ప్రాజెక్టు వెళ్లాం. వెంటనే ముఖ్యమంత్రి కూడా వెళ్లారు. హెల్త్ సిటీకి వెళ్లాం ప్రతి దానికి మేము వెళ్లాక స్పందిస్తున్నారని హరీష్ రావు మండిపడ్డారు. జర్నలిస్టుల హెల్త్ స్కీంను గాలికి వదిలేశారని.. మేము ఉన్నప్పుడు ప్రత్యేక జీవో ఇచ్చాం. ఉద్యోగులకు ఎలా ఉండేదో అలానే జర్నలిస్టులకు ఉండేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి మేనల్లుడి మనుషులు నియో పోలీస్‌లో అక్రమ మైనింగ్ చేస్తున్నారు. మొబైల్ క్రషింగ్ ప్లాం ట్‌కు మాత్రమే నిబంధనలుండగా ఫిక్స్డ్ క్రషింగ్ ప్లాంట్ నియోపోలీస్‌లో పెట్టారు. ల్యాండ్ లీజుకు ఇస్తే 6 నుంచి 7 శాతం ఫీజు కట్టాలి. లెటర్‌లో పది ఎకరాలు ఇస్తే 15 ఎకరాల్లో మైనింగ్ జరుగుతోందని.. 15 లక్షల క్యూబిక్ మీటర్ల బండకు ఫీజు ఎగ్గొట్టారని హరీష్ రావు ఆరోపించారు. అక్కడ రెడీమిక్స్‌కు పర్మిషన్ లేదన్నారు.

# చరిత్రాత్మక విజయంతో ఫైనల్లో న్యూజిలాండ్..

➢ మొదటి పేజి తరువాయి

చోట.. ఫిన్ అలెన్(100 నాటౌట్) విధ్వంసక సెంచరీతో బ్లాక్ క్యాప్స్‌ను ఫైనల్‌కు తీసుకెళ్లాడు. సూపర్ 8లో ఇంగ్లండ్ చేతిలో ఓడిన కివీస్.. అనూహ్యంగా పుంజుకొని టైటిల్ పోరుకు దూసుకెళ్లడం విశేషం.




### పవర్ ప్లేలో కరిగిన లక్ష్యం

ఈడెన్ గార్డెన్స్‌లో భారీ ఛేదనలో న్యూజిలాండ్‌కు ఓపెనర్లు ఫిన్ అలెన్(100 నాటౌట్), టిమ్ సీఫర్ట్(41 నాటౌట్)లు బెరుకు లేకుండా ఆడారు. తొలి ఓవర్లోనే సీఫర్ట్ రెండు ఫోర్లతో తన ఉద్దేశాన్ని చాటాడు. కానీ.. రబడ బౌలింగ్‌లో బంతిని గాల్లోకి లేపిన అతడికి క్వింటన్ డికాక్ లైఫ్ ఇచ్చాడు. బ్రెవిస్‌ను కాదని క్యాచ్ అందుకునేందుకు పరుగెత్తిన డికాక్.. చివరకు అడుగు దూరంలో ఆగిపోయాడు. అంతే.. అక్కడి నుంచి ప్రత్యర్థి బౌలర్లకు.. ఫీల్డర్లకు ఏ మాత్రం అవకాశమివ్వలేదీ జోడీ. మూడో ఓవర్ నుంచి కివీస్ ఓపెనర్ల విధ్వంసం తారా స్థాయికి చేరింది.

యాన్సెన్‌కు గుబులు పుట్టిస్తూ ఇద్దరూ .. మూడో మూడో 18 రన్స్ పిండుకున్నారు. కార్బిన్ బాష్ వేసిన పవర్ ప్లే చివరి ఓవర్లో అలెన్ బౌండరీల మోతమోగించాడు. తొలి బంతినే సిక్సర్‌గా మలిచిన అలెన్.. ఆ తర్వాతి నాలుగు బంతుల్ని బౌండరీలకు తరలించి స్కోర్ 80 దాటించాడు. అంతే.. చూస్తుండగానే సగానికి పైగా లక్ష్యం కరిగిపోయింది. అర్ధ శతకాలతో తొలి వికెట్‌కు 117 పరుగులు రాబట్టిన ఈ ద్వయాన్ని విడదీసిన రబడ సఫారీలను ఊపిరి తీసుకోనిచ్చాడు. కానీ, రచిన్ రవీంద్ర() జతగా అలెన్ అదే దూకుడు కొనసాగించాడ. యాన్సెన్‌ను టార్గెట్ చేసిన అతడు.. 13వ ఓవర్లో 4, 4, 6, 6, 4తో జోరుతో మ్యాచ్‌ను ముగించాడు.

### యాన్సెన్ సిక్సర్ల హోరు..

అజేయంగా సెమీస్‌కు దూసుకొచ్చిన దక్షిణాఫ్రికా సెమీఫైనల్లో తడబడినా.. మార్కో యాన్సెన్(55 నాటౌట్) మెరుపులతో భారీ స్కోర్ చేసింది. కొలే మెక్‌కాన్చీ(2-9) విజృంభణతో టాపార్డర్.. మిడిలార్డర్ కుప్పకూలిన చోట.. ఈ బక్కపలచని ఆల్‌రౌండర్ దంచేశాడు. డెవాల్డ్ బ్రెవిస్(34) ఔటయ్యాక ట్రిస్టన్ స్టబ్స్(29) జతగా అటాకింగ్ గేమ్‌తో న్యూజిలాండ్ బౌలర్ల లయను దెబ్బతీసి హాఫ్ సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పాడు. సఫారీలను పోటీలోకి తీసుకొచ్చిన యాన్సెన్.. ఆఖరి ఓవర్లో మరింత చెలరేగాలనుకున్నా మ్యాట్ హెన్రీ(2-34) ఆ అవకాశమివ్వలేదు. అతడు వరుసగా రెండు వికెట్లు తీయడంతో ప్రొటీస్ జట్టు 169 పరుగులకే పరిమితమైంది.

## ఇరాన్ రహస్య భూగర్భ అణు ప్రాజెక్ట్ ధ్వంసం

**• దాడిలో ధ్వంసం చేసినట్లు ఇజ్రాయిల్ రక్షణ దళం ప్రకటన**

టెహ్రాన్,మార్చి4 (అక్షరం న్యూస్) ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు మరింత తీవ్రతరం చేసింది. ఈ క్రమంలోనే ఇరాన్ రహస్య భూగర్భ అణుప్రాజెక్టును తమ దళాలు ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళం ప్రకటించింది. టెహ్రాన్ సరిహద్దుల్లోని మింజాదెహైలో రహస్యంగా ఏర్పాటుచేసిన న్యూక్లియర్ కేంద్రం కాంపౌండ్‌పై దాడి చేసినట్లు ఐడీఎఫ్ అధికార ప్రతినిధి డెఫ్రిన్ తెలిపారు. ఈ కేంద్రంలో శాస్త్రవేత్తలు రహస్యంగా పనిచేస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. 2025లో అమెరికా దాడుల తర్వాత ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని ఇక్కడికి మళ్లించినట్లు పేర్కొన్నారు. గతేడాది జూన్‌లో తాము ఇరాన్‌పై 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో 12 రోజుల పాటు దాడులు చేసిన విషయాన్ని డెఫ్రిన్ ప్రస్తావించారు. ఆ సమయంలో వాడిన మందుగుండు సామగ్రి కంటే ఎక్కువ పేలుడు పదార్థాలను ఈ నాలుగు రోజుల్లో ఇరాన్‌పై ప్రయోగించినట్లు తెలిపారు. గతంలో తాము ఇరాన్ అణుస్థావరాలను ధ్వంసం చేసినప్పటికీ ఆ దేశం అణు కార్యకలాపాలను ఆపకుండా.. అణ్వాయుధాలను అభివృద్ధి చేస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. వాటిని టెహ్రాన్ శివార్లలోని రహస్య భూగర్భ స్థావరంలో భద్రపరిచిందని తమకు కచ్చితమైన సమాచారం రావడంతో ఆ ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకున్నామన్నారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో ఇరాన్‌కు చెందిన 300 క్షిపణి లాంచర్‌లను తాకాయని ఐడీఎఫ్ అధికార ప్రతినిధి వెల్లడించారు. ఆ దేశంలోని బాలిస్టిక్ క్షిపణి శ్రేణులు, వైమానిక రక్షణ వ్యవస్థలపై తమ వైమానిక దళాలు దాడులు కొనసాగిస్తున్నాయన్నారు. ఇజ్రాయెల్ చేపట్టిన తాజా దాడులకు సంబంధించిన దృశ్యాలను ఐడీఎఫ్ సోషల్ మీడియాలో షేర్ చేసింది.

## విరోష్ జోడీ పెల్లి రిసెప్షన్

**• హాజరైన సినీ, రాజకీయ ప్రముఖులు**

హైదరాబాద్,మార్చి4 (అక్షరం న్యూస్) విజయ్ దేవరకొండ- రష్మిక వెడ్డింగ్ రిసెప్షన్ బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ దుస్తుల్లో విరోష్ జోడీ మెరిసింది. చేతిలో చెయ్యి వేసుకుని హాజరైన ఇచ్చిన ఈ జంట.. తొలుత అతిథులను పలకరించి, తర్వాత సెలబ్రేషన్స్‌లో పాల్గొంది. ఓ హోటల్‌లో ఏర్పాటైన ఈ వేడుకకు సినీ, రాజకీయ తదితర రంగాల ప్రముఖులు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సతీమణి గీత, మాజీ మంత్రులు హరీశ్‌రావు, మల్లారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, టాలీవుడ్ నుంచి చిరంజీవి, వెంకటేశ్, అక్కినేని నాగార్జున దంపతులు, నాగచైతన్య, రామ్‌చరణ్ దంపతులు, నాని కుటుంబం, నవీన్ పొలిశెట్టి, దర్శకుడు సుకుమార్ ఫ్యామిలీ, నిర్మాత దిల్‌రాజు ఫ్యామిలీ, నమ్రతా శిరోద్కర్, ఆమె కుమార్తె సితార, రాధిక- శరత్‌కుమార్ దంపతులు, హాజరయ్యారు. విజయ్- రష్మిక వివాహం ఫిబ్రవరి 26న ఉదయ్‌పూర్‌లో జరిగిన సంగతి తెలిసిందే.తరవాత వారి సొంతూరులో సత్యానారయాణ వ్రతం నిర్వహించారు. తరవాత అభిమానులకు పార్టీ కూడా ఇచ్చారు.

## మియాపూర్‌లో డ్రగ్స్ కలకలం

**• ముగ్గురు టెక్కీలను అరెస్ట్ చేసిన పోలీసులు**

హైదరాబాద్,మార్చి4 (అక్షరం న్యూస్) మియాపూర్‌లో మరోసారి డ్రగ్స్ కలకలం రేపింది. డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు సాఫ్ట్‌వేర్ యువకులను మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పక్కా సమాచారంతో దాడులు నిర్వహించగా.. ముగ్గురు సాఫ్ట్‌వేర్ యువకులను పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో డ్రగ్ పెడ్లర్ హనుమంతుతో పాటు డ్రగ్స్ వినియోగిస్తున్న మహేష్, ఆదర్శ్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి సుమారు 12.6 గ్రాముల ఎమ్‌డీఎమ్‌ఏ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ డ్రగ్ మార్కెట్ విలువ దాదాపు 1.5 లక్షల రూపాయలుగా అంచనా. దర్యాప్తులో ఈ ముఠా నైజీరియన్‌ల నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసి.. బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు తరలించి సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు విక్రయిస్తున్నట్లు తేలింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## డిఎంకెతో కుదిరిన సీట్ల పంపకం

**• కాంగ్రెస్‌కు 28 అసెంబ్లీ..ఒక రాజ్యసభ సీటు**

చెన్నై,మార్చి4 (అక్షరం న్యూస్): తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో చిరకాల భాగస్వామ్య పక్షమైన డీఎంకేతో కాంగ్రెస్ మరోసారి కలిసి పోటీ చేయడం ఖాయమైంది. సీట్ల పంపకాల్లో భాగంగా కాంగ్రెస్‌కు 28 అసెంబ్లీ సీట్లతో పాటు ఒక రాజ్యసభ సీటును డీఎంకే ఆఫర్ చేసింది. ఇందుకు కాంగ్రెస్ సుముఖత వ్యక్తం చేసినట్టు పార్టీ వర్గాల సమాచారం. సీట్ల పంపకాల అంశంపై డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్‌తో కూడా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఫోనులో మాట్లాడినట్టు చెబుతున్నారు. తమిళనాడులో 234 అసెంబ్లీ స్థానాలు ఉండగా, డీఎంకేతో కూటమిలో భాగంగా 30 సీట్లకు తగ్గేది లేదని కాంగ్రెస్ పట్టుబడుతూ వచ్చింది. దీంతో సీట్ల పంపకాలపై పరిష్కారానికి డీఎంకేతో సంప్రదింపులు జరిపే బాధ్యతను కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరానికి పార్టీ అధిష్ఠానం అప్పగించింది. కాగా, తమిళనాడు ఎన్నికల్లో అరవింద్ కేజీవ్రాల్ సారథ్యంలోని ఆమ్ ఆద్మీ పార్టీ తొలిసారి ఎన్నికల బరిలోకి దిగనుంది. డీఎంకేతో కలిసి పోటీ చేసేందుకు ఆప్ నిర్ణయం తీసుకుంది. సీట్ల పంపకాలపై ఆ పార్టీతో చర్చలు జరుపుతోంది. దీనిపై తమిళనాడు ఆప్ కన్వీనర్ ఎస్ఏఎన్ వశీగరణ్ మీడియాతో మాట్లాడుతూ, డీఎంకే సమన్వయ కమిటీని కలిసామని, కొన్ని సీట్లు అడిగామని చెప్పారు. బీజేపీని అడ్డుకోవడానికి బలమైన కూటమి అవసరమన్నారు. గత పర్యాయం పార్లమెంటు ఎన్నికల్లో బలమైన విపక్ష కూటమి ఏర్పడిందని, అందులో ఆప్ కూడా ఉందని గుర్తుచేశారు. తమిళనాడులో డీఎంకేతో పొత్తుతో ముందుకు వెళ్లాలనుంటున్నామనీ, కేజీవ్రాల్ సైతం ఎంకే స్టాలిన్‌తో మాట్లాడతారని, కచ్చితంగా తమ పార్టీకి గణనీయమైన సీట్లు దక్కుతాయని ఆశిస్తున్నామని చెప్పారు. దక్షిణాదిన ఆప్ భారీ ఓపినింగ్స్ రాబట్టుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## రాజ్యసభకు నితీశ్ కుమార్?

**• బీహార్ రాజకీయాల్లోకి తనయుడి రాక**

పాట్నా,మార్చి4 (అక్షరం న్యూస్): బిహార్ రాజకీయాలు కీలక మలుపు తిరగబోతున్నాయని తెలుస్తోంది. తాజా ప్రచారం చూస్తుంటే ఔననే అనిపిస్తోంది. బిహార్ సీఎంగా ఉన్న నితీష్ కుమార్ సీఎం పదవికి రాజీనామా చేసి, రాజ్యసభకు వెళ్లబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే నిజమైతే బిహార్ రాజకీయాల్లో సంచలనం రేగడం ఖాయం. ప్రస్తుతం ఎన్డీయే ఆధ్వర్యంలోని ఉమ్మడి ప్రభుత్వం కొలువుదీరి ఉంది. బిహార్‌లో నితీష్ కుమార్ (జేడీయూ) సీఎంగా కొనసాగుతున్నారు. ఒప్పందంలో భాగంగా ఆయనకు సీఎం పదవి దక్కింది. కానీ, కూటమిలోని బీజేపీకి ఎక్కువ అసెంబ్లీ స్థానాలున్నాయి. 243 అసెంబ్లీ స్థానాలకుగాను ఎన్డీయేకు 202 సీట్లున్నాయి. అందులో అత్యధికంగా బీజేపీకి 89, ఆ తర్వాత జేడీయూకు 85, కూటమిలోని మిగతా పార్టీలకు 28 సీట్లు దక్కాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పదవి నుంచి నితీష్ తప్పుకొంటారనే ప్రచారం జరుగుతోంది. ఆయనను రాజ్యసభకు పంపాలని జేడీయూ, బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం దీనికి కావాల్సిన పక్రియను ఇప్పటికే పూర్తి చేశారు. జేడీయూ కూడా దీనిపై అంగీకారం తెలిపింది. రాజ్యసభకు నితీష్ నామినేషన్ వేసేందుకు తగిన పత్రాలు కూడా సిద్ధమయ్యాయి. ఆయన సంతకం పెడితే చాలు.. నామినేషన్ వేసేందుకు రంగం సిద్ధమైంది. బిహార్ నుంచి జేడీయూ తరఫున రెండు రాజ్యసభ స్థానాలకు అవకాశం ఉంది. అందులో రామనాథ్ ఠాకూర్‌ను ఒక అభ్యర్థిగా ఖరారు చేశారు.

# ఈ యుద్ధంతో ఆర్థిక సంక్షోభం తప్పదా ?



హైదరాబాద్, మార్చి4(అక్షరం న్యూస్) వరుస యుద్ధాలు ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్తను అతలాకుతలం చేస్తున్నాయి. భారత్ లాంటి పేదదేశం మరింత కుంగిపోయేలా చేస్తోంది. కరోనాతో మొదలైన దాడి ఇప్పుడు గల్ఫ్ యుద్ధంతో తారాస్థాయికి చేరుకుంది. ఇరాన్పై ఇజ్రాయిల్, అమెరికాల దాడితో చమురుత సంక్షోభంతో దారుణ పరిస్థితి మొదలు కానుంది. ఇది తరవాత క్రమంగా నిత్యాసవరాలు, కూరగాయలు, మందులపై పడనుంది. అన్నింటికీ మూలం చమురు కనుక ఈ యుద్ధంతో చమురు సంక్షోభం తప్పేలా లేదు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడి భారత ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా ప్రభావితం చేయనుంది. ఈ యుద్ధంతో చమురు ధరలు కొండెక్కి.. వాణిజ్య లోటు, ద్రవ్యోల్బణం భారీగా పెరిగే ప్రమాదం ఉందన్న ఆందోళన కలుగుతోంది. భారత ఆర్థిక వ్యవస్థపై ఈ యుద్ధ ప్రభావం తోణమే ప్రారంభమవుతుందని పలువురు నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ఈ సెగ సామాన్యులకు కూడా త్వరగానే తగలబోతోంది. హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో ఎగుమతులు, దిగుమతులు నిలిచిపోయాయి. హోర్ముజ్ జలసంధిని మూసివేయడం ద్వారా సరుకు రవాణా ఆగిపోవడం ఖాయం అయ్యింది. ఏతావాతా అది మన జేబులు చల్లుపెట్టడం, ధరలపై ప్రభావం చూపడం తద్వారా మన వంటింటికి కూడా తీవ్ర ఇబ్బందులను కలిగిస్తుందనడంలో సందేహం లేదు. మనకు అవసరమైన సోయా, సన్ ఫ్లవర్ వంటి వంట నూనెలు, పప్పు దినుసులను ఇతర దేశాల నుంచి భారీగా దిగుమతి చేసుకుంటున్నాం. అర్జెంటీనా, బ్రెజిల్, అమెరికా నుంచి సోయా ఆయిల్, ఉక్రెయిన్, రష్యాల నుంచి సన్ ఫ్లవర్ ఆయిల్ దిగుమతవుతున్నాయి .వంట నూనెలను తీసుకొచ్చే నౌకలు సూయజ్ కెనాల్, హోర్ముజ్ జలసంధి మీదగా రావాలి. ఇరాన్ ఇప్పటికే హోర్ముజ్ జలసంధిని మూసి వేసింది. దీంతో వీటిని తీసుకొచ్చే నౌకలు మరింత దూరం ప్రయాణించి మన రేవులకు చేరాలి. దీంతో రవాణా ఖర్చులు భారీగా పెరిగి ధరల పెరుగుదల మీద తీవ్ర ప్రభావం పడనుంది. అలాగే ముడిచమురు దిగుమతుల ప్రభావం వల్ల వంట గ్యాస్ ధరలు కూడా భారీగా పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. మనదేశం ప్రతి ఏటా 5-6 మిలియన్ టన్నుల మేర కందిపప్పు, పెసరపప్పు వంటి పప్పు ధాన్యాలను మయన్మార్, కెనడా, ఆఫ్రికా నుంచి దిగుమతి చేసుకుంటోంది. నిజానికి మనదేశంలో పప్పు దినుసులు విపరీతంగా పండుతున్నా ఎందుకనో దిగుమతులు చేస్తున్నాం. వీటిని దేశీయంగా పండిస్తున్నా ధరలు రావడం లేదు. రైతులను ప్రోత్సహించడం లేదు. కందులు, సోయా అమ్ముకోలేక ఏటా రైతులు నానా యాతన పడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ఈ సందర్భంగా అయినా దేశీయ పంటలను ప్రోత్సహిస్తే మంచిది. పప్పులు, నూనె ధాన్యాలకు మన నేలలు అనుకూలం. ఇకపోతే ఇరాన్ ఆంక్షలతో హోర్ముజ్ జలసంధి స్థంభించిన కారణంగా వీటిని తీసుకొచ్చే నౌకలు కూడా మరో మార్గంలో ఎక్కువ దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. ఫలితంగా రవాణా ఖర్చులు, బీమా ఖర్చులు భారీగా పెరిగి వాటి ప్రభావం రిటైల్ కొనుగోలుదారులపై పడుతుంది. అలాగే మనం వాడే జీడిపప్పు, పిస్తా, ఎండు ద్రాక్ష, ఆప్రికాట్ వంటి డ్రైఫ్రూట్స్, నట్స్ ధరలు కూడా భారీగా పెరిగే ప్రమాదముంది. వీటిని ఎక్కువగా ఇరాన్, అఫ్గానిస్థాన్ నుంచే దిగుమతి చేసుకుంటున్నాం. ఇరాన్ యుద్ధంలో తలమునకలై ఉంది. మరోవైపు అఫ్గనిస్థాన్ కూడా పాకిస్థాన్‌తో తలపడుతోంది. ఈ నేపథ్యంలో వీటి దిగుమతులు కూడా ప్రభావితమవుతాయి. హోర్ముజ్ జలసంధిపై ఆంక్షలు తొలగితే కొంత ఊపిరిపీల్చుకోగలుగుతారు. నిజానికి దేశంలో పంటలు పండుతున్నా దిగుమతులు విపరీతంగా చేసుకుంటున్నాం. దిగుమతులపై ఆంక్షలు విధిస్తే దేశీయంగా మన ఉప్పులు, పప్పులు కొనుగోలు చేసుకోవచ్చు. రైతులను ఈ దిశగా ప్రోత్సహించే చర్యలు కరువయ్యాయి. దిగుమతుల దాడుల కారణంగానే ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలతో పాటు భారత్‌నూ పేదరికం పట్టి పీడిస్తోంది. 147కోట్ల దేశ జనాభాలో నేటికీ 28 శాతం మంది పేదరికంలోనే మగ్గుతున్నారని ఇటీవలి అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత్ పేద దేశం కాదని, భారతీయులే పేదవారనే అభిప్రాయం ఉంది. పాలకుల దృష్టి లోప కారణంగా మనదేశంలో పేదలు ఎదగడం లేదు. నిత్యావసరాలు వారికి అందడం లేదు. ఔషధాల ధరలు విపరీతంగా పెరిగాయి. విద్య, వైద్యం అందకుండా పోతోంది. వీటి గురించి పాలకులు ఆలోచన చేయడం లేదు. ఇప్పుడు యుద్ధం పుణ్యమా అని అన్న రకాల వస్తువుల ధరలు పెరగడం ఖాయంగా కనిపిస్తోంది. డబ్బున్న పాలకులు ఉండడం వల్ల వారికి పేదరికం అర్థం కావడం లేదు. పేదరికం సామాజిక రుగ్మతగా గుర్తించడం లేదు. ఆకలి, జీవన ఒత్తిళ్లు ఒక కుటుంబాన్ని ఎలా నిస్తేజంగా మార్చుతాయో, నిశ్శబ్దంగా వారి ప్రాణాలనే ఎలా మింగేస్తున్నాయో ఆయా సందర్భాల్లో జరుగుతున్న అనేకానేక ఆత్మహత్యలు ధృవీకరిస్తున్నాయి. బ్రిటిష్ పాలన నాటికంటే ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగాయని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. దేశ సంపదలో సగానికి పైగా సంపద కేవలం 10శాతం మంది కుబేరుల దగ్గర పోగయ్యింది. మోడీ పాలనలో రూపాయి విలువ చరిత్రలో కనివిని ఎరుగనంత పతనావస్థకు దిగజారింది. పేదలు మరింత పేదలుగా కావడానికి, మధ్య తరగతి వర్గం పేదరికంలోకి జారిపోవడానికి ప్రధానకారణం వ్యవసాయ క్షీణత, నిరుద్యోగం, విద్య, వైద్యం అత్యంత ఖరీదైనవిగా మారడం అని నిపుణులు చెబుతున్నారు. ఈ దశలో మనం సంస్కరణలకు దిగాలి. ఆహారా ధాన్యాల దిగుమతులను తగ్గించుకోవాలి. దేశీయంగా ప్రోత్సాహకాలు ఇవ్వాలి. దేశీయ వస్తువులను వాడాలనడం కాదు..దేశీయ ఆహారాలనే వాడలనే నినాదం రావాలి. ఈ యుద్ధంతో అయినా పాలకుల ఆలోచనా తీరు మారాలి. లేకుంటే సంక్షోభంలో కూరుకుపోవడం ఖాయం.

అభివృద్ధి చెందుతున్న భారత్ వంటి దేశాల్లో ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, సామాజిక సమస్యలు పేదరికానికి కారణమౌతున్నాయి. ఇవి ఒకదానితో ఒకటి ముడిపడి వుంటాయి. గత కొన్ని దశాబ్దాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనకు అనేక ప్రణాళికలు రూపొందిస్తున్నా వాటి ఫలాలు, ఫలితాలు పేదలకు చేరడంలేదు. కారణం అవి సరిగా లేకపోవడం లేదా, అమలులో లోపాలు ఉండడమే కారణంగా చూడాలి. ప్రపంచ యుద్ధాలతో మనం మారాలి. స్వయం సమృద్ధి దిశగా నడవాలి. సంక్షోభాలను ఎదుర్కొనేలా నిలబడగాలి. అప్పుడే దేశం ఆర్థికంగా నిలబడుతుంది.

# ఇరాన్ నేతగా ఖమేనీ కుమారుడు ముజ్తబా?

**• అధికార మార్పిడి జరిగిందని ప్రచారం**

**• అధికారికంగా వెల్లడించడమే తరువాయి**

టెహ్రాన్,మార్చి4 (అక్షరం న్యూస్) :అమెరికా -ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీఖమేనీ మరణించడంతో ఇరాన్ తదుపరి నాయకత్వంపై సందిగ్ధం నెలకొంది. ఎవరు పగ్గాలు అందుకుంటారన్న చర్చలో ఖమేనీ కుమారుడే ముందువరసలో ఉన్నట్లు సమాచరం. ఇప్పుడా పాలనా పగ్గాలను ఖమేనీ కుమారుడు ముజ్తబా హొళస్సేనీ ఖమేనీకి అప్పగించినట్లు వార్తలు వెలువడుతున్నాయి. గతంలో ప్రభుత్వ పదవిని నిర్వహించిన అనుభవమేదీ లేని ముజ్తబా.. త్వరలోనే సుప్రీంలీడర్ గా బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం. ఆయతుల్లా అలీ ఖమేనీ రెండో కుమారుడే ముజ్తబా. 1969లో ఇరాన్‌లోని మషాద్‌లో జన్మించారు. ముజ్తబా పదేళ్ల వయసులోనే ఇరాన్ రాజు మహమ్మద్ రెజా పహ్లవీకి వ్యతిరేకంగా 1979లో ఇస్లామిక్ విప్లవం జరిగింది. ఆ సమయంలో ఖమేనీ కుటుంబం రాజకీయంగా ఎదిగింది. ఆ తర్వాత వీరి కుటుంబం టెహ్రాన్‌లో స్థిరపడింది. కోమ్‌లోని సెమినరీస్‌లో మత విద్యను అభ్యసించిన ముజ్తబా ÷-లకెరికల్ ర్యాంక్‌కు చేరుకున్నారు. కానీ, అత్యున్నత ర్యాంక్ అయిన ఆయతుల్లాను అందుకోలేకపోయారు. అయినా సుప్రీంలీడర్ కార్యాలయంలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తిగా మారారు.1980ల్లో జరిగిన ఇరాన్-ఇరాక్ యుద్ధంలో ముజ్తబా పాల్గొన్నాడు. ఆ అనుభవమే ఇరాన్ సైన్యానికి ఆయనను దగ్గర చేసింది. ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ)తో ఆయనకు బలమైన సంబంధాలు ఉన్నాయి. ముజ్తబాకు సుప్రీం పదవి దక్కడానికి ఇదీ ఓ కారణమై ఉండొచ్చని రాజకీయ విశ్లేషకులు చెబుతుంటారు. సాధారణంగా సుప్రీంలీడర్ నియామకాన్ని చేపట్టేందుకు 88 మంది షియా మత పెద్దలతో కూడిన కమిటీ (అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్) ఉంటుంది. ఇందులో సభ్యులను ప్రత్యక్ష ప్రజా ఓటింగ్ ద్వారా ఎన్నుకుంటారు. వారసత్వ రాజకీయాలను ప్రోత్సహించడం మత సిద్ధాంతాలకు విరుద్ధమని ఈ కమిటీ భావిస్తుంది. ఈ క్రమంలోనే ప్రస్తుతం ముజ్తబా నియామకానికి ఈ కమిటీలోని కొందరు సుముఖంగా లేరని, కానీ ఐఆర్‌జీసీ ఒత్తిడితోనే ఆయనకు పగ్గాలు అప్పగించేందుకు నిర్ణయం తీసుకున్నారని సమాచారం. ముజ్తబా ఇప్పటివరకు ఇరాన్‌లో అధికారిక పదవులేవీ చేపట్టలేదు. బహిరంగ ప్రసంగాల్లోనూ అరుదుగా కన్పించేవారు. అయినా రాజకీయ నియామకాలు, పాలనాపరమైన నిర్ణయాల్లో తెర వెనుక కీలక పాత్ర పోషించినట్లు సమాచారం. ముజ్తబా ఖమేనీపై 2019లో అమెరికా ఆంక్షలు విధించింది. అయినా ఆయన ప్రపంచవ్యాప్తంగా సంపన్న సామ్రాజ్యాన్ని ఏర్పాటుచేయడమే గాక.. పశ్చిమ మార్కెట్లలో బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టినట్లు గతంలో పలు కథనాలు వెలువడ్డాయి. ముజ్తబా నికర సంపద ఎంతనే దానిపై స్పష్టత లేదు. కానీ, ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఆయనకు పెట్టుబడులు ఉన్నాయట. స్విస్ బ్యాంకు ఖాతాల్లో పెద్దఎత్తున డిపాజిట్లతో పాటు.. బ్రిటన్‌లో 138 మిలియన్ డాలర్ల విలువైన లగ్జరీ ప్రాపర్టీ ఆయన పేరు మీద ఉన్నట్లు సమాచారం. ఇరాన్ సంప్రదాయ వాద రాజకీయ నాయకుడు ఘోలమ్ అలీ కుమార్తె జహ్రాను ముజ్తబా 2004లో వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు పిల్లలు. వీరి కుటుంబం గురించి బయటి ప్రపంచానికి పెద్దగా తెలియదు. అయితే, ఇటీవల ఇజ్రాయెల్-అమెరికా జరిపిన సంయుక్త దాడుల్లో ముజ్తబా భార్య మృతి చెందినట్లు తెలుస్తోంది. దీనిపై అధికారిక సమాచారం లేదు. ఈ దాడుల్లో ఆయతుల్లా అలీ ఖమేనీతో పాటు ఆయన భార్య, కుమార్తె, అల్లుడు, మనవడు కూడా మరణించినట్లు సమాచారం.

# 99 రోజుల పాటు 'ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక'

**కార్యక్రమం విజయవంతంపై సి.ఎస్ టెలీ కాన్ఫరెన్స్**

హైదరాబాద్,మార్చి4 (అక్షరం న్యూస్)మార్చి 6 నుంచి ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుజిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో బుధవారం సాయంత్రం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ సి.ఎస్. సంజయ్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి టి .కె. శ్రీదేవి, ప్రణాళిక శాఖ ప్రత్యేక కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ తదితరులు ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీ.ఎస్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మార్చి 6 నుంచి జూన్ 12 వరకు



99 రోజుల పాటు ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక అయిదు దశల్లో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఈ కార్యక్రమ నిర్వహణపై ఉమ్మడి జిల్లా కేంద్రంలో జిల్లా ఇన్చార్జి మంత్రితో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి, ఈ సమావేశానికి జిల్లాలోని ప్రముఖ ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. ఈనెల 12 వ తేదీన ఆయా జిల్లాల్లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, వార్డు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు , సర్పంచులకు అవగాహనా సదస్సులు నిర్వహించాలని అన్నారు. ఇందుకుగాను పంచాయితీ రాజ్, మున్సిపల్ శాఖలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తాయని అన్నారు.

# పెద్ది రైరై రారా పాటకు భారీగా లైక్స్






పాన్ ఇండియా స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సన దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'పెద్ది'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. విలేజ్ బ్యాక్‌డ్రాప్, ఎమోషన్, మాస్ ఎలిమెంట్స్ కలయికతో రూపొందుతున్న ఈ సినిమా నుంచి వచ్చిన ప్రతి అప్‌డేట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. తాజాగా విడుదలైన సెకండ్ సింగిల్ 'రై రై రా రా' లిరికల్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారి రికార్డులు సృష్టిస్తోంది. ఈ పాటకు ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూర్చి స్వయంగా ఆలపించడం విశేషం. అనంత శ్రీరామ్ అందించిన సాహిత్యం మాస్, మోటివేషనల్ టచ్‌తో ఆకట్టుకుంటోంది. జానీ మాస్టర్ రూపొందించిన కొరియోగ్రఫీ ఈ సాంగ్‌కు హైలైట్‌గా




నిలిచింది. ముఖ్యంగా రామ్ చరణ్ వేసిన గ్రేస్‌ఫుల్ స్టెప్పులు, ఫాస్ట్ మూమెంట్స్ అభిమానులను ఫిదా చేస్తున్నాయి. కొందరు అభిమానులు ఆయన డ్యాన్స్‌ను 'చిరుత' రోజుల్ని గుర్తు చేసేలా ఉందని సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. ఈ పాటపై మెగాస్టార్ చిరంజీవి కూడా ప్రశంసలు కురిపించారు. 'రై రై రా రా' సాంగ్ ఎనర్జీ, ఎమోషన్, సినిమాటిక్ బ్రిలియన్స్‌తో అద్భుతంగా ఉందని పేర్కొన్నారు. రామ్ చరణ్ డ్యాన్స్ తనను ఎంతో గర్వపడేలా చేసిందని, స్క్రీన్‌పై ఆయన గ్రేస్ ప్రత్యేకంగా మెరిసిందని వ్యాఖ్యానించారు. దర్శకుడు బుచ్చిబాబు సానా, ఏఆర్ రెహమాన్ సంగీతం, జానీ మాస్టర్ కొరియోగ్రఫీ, సినిమాటోగ్రాఫర్ రత్నవేలు, లిరిసిస్ట్ అనంత శ్రీరామ్ అందరి కృషి వల్లే ఈ సాంగ్ మరోస్థాయికి వెళ్లిందని అభినందించారు. ఈ ప్రశంసలకు బుచ్చిబాబు సానా భావోద్వేగంగా స్పందిస్తూ, మెగాస్టార్ నుంచి వచ్చిన మాటలు జీవితాంతం గుర్తుండిపోతాయని తెలిపారు. రికార్డుల విషయానికి వస్తే, విడుదలైన 24 గంటల్లోనే 'రై రై రా రా' లిరికల్ వీడియో 46.1 మిలియన్ వ్యూస్ సాధించి టాలీవుడ్‌లో అత్యధిక వ్యూస్ అందుకున్న లిరికల్ సాంగ్‌గా నిలిచింది. మాస్ బీట్, ఎనర్జిటిక్ ట్యూన్, రామ్ చరణ్ డ్యాన్స్ అన్నీ కలిసి ఈ రికార్డు సాధించడంలో కీలక పాత్ర పోషించాయి. అయితే టాప్ లిరికల్ వ్యూస్ జాబితాలో రెండో స్థానంలో కూడా 'పెద్ది' చిత్రానికే చెందిన 'చికిరి చికిరి' పాట 29.19 మిలియన్ వ్యూస్‌తో నిలవడం విశేషం.

# కమల్, రజనీల మూవీపై సర్వత్రా ఆసక్తి

## వచ్చే యేడు షూటింగ్ మొదలవుతుందని టాక్



46 ఏళ్ల లాంగ్ గ్యాప్ తర్వాత లెజెండరీ యాక్టర్లు కమల్ హాసన్, రజనీకాంత్ కాంబోలో సినిమా వస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి 'జైలర్'ఫేం నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ప్రతీ రోజు ఏదో ఒక అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై హైప్ పెంచేస్తోంది. తాజా న్యూస్ ఒకటి మూవీ లవర్స్‌తోపాటు అభిమానుల్లో క్యూరియాసిటీ రేకెత్తిస్తుంది. సినిమా షూటింగ్ ఎప్పుడెప్పుడు మొదలవుతుందా..? అని ఎదురు చూస్తున్నఅభిమానుల కోసం అదిరిపోయే వార్త షేర్ చేశాడు మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్. ఈ టాలెంటెడ్ కంపోజర్ ప్రకారం ఈ మూవీ షూట్ వచ్చే ఏడాది మొదలు కానుందని చెప్పాడు. ప్రస్తుతం రజినీకాంత్, కమల్ హాసన్ తమ కమిట్‌మెంట్స్ పూర్తి చేసుకున్న తర్వాత ఈ ప్రాజెక్ట్ షూటింగ్‌లో చేరనున్నారని ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని రెడ్ జెయింట్ మూవీస్ నిర్మిస్తోంది. కాగా ఈ సినిమాని 80స్, 90స్‌లో ఉపయోగించిన ఫిల్మ్ కెమెరాలతో షూట్ చేయనున్నారంటూ ఓ క్రేజీ అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతోంది. నెల్సన్, రాజీవ్ మీనన్ ఇప్పటికే ప్రోమోను ఇదే పద్దతిలో షూట్ చేయాలనుకున్నా.. టైం తక్కువగా ఉండటం వల్ల డిజిటల్ మెథడ్‌లో ప్రోమోను తెరకెక్కించారని ఇన్‌సైడ్ టాక్. మల్టీస్టారర్ స్పెషల్ గ్లింప్స్ కూడా విడుదల చేయగా.. గ్లింప్స్‌లో కమల్-రజనీ ఇద్దరూ ఎవరు స్టైల్‌లో వారు కనిపిస్తూ.. కాస్ట్యూమ్స్, బూట్లు, బెల్ట్, వాచ్, కళ్లద్దాలతో ఒకరినొకరు డామినేట్ చేసుకునేలా కనిపిస్తూ సందడి చేస్తున్నారు.

# మణిపురి బూంగ్‌కు బ్రిటిష్ అకాడమీ అవార్డు

మణిపురి భాషలో తెరకెక్కిన 'బూంగ్' చిత్రం ప్రతిష్టాత్మకమైన బ్రిటీష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్ 2026 అవార్డుల్లో సత్తా చాటిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం 'బెస్ట్ చిల్డ్రన్ అండ్ ఫ్యామిలీ ఫిల్మ్' కేటగిరీలో విజేతగా నిలవడమే కాకుండా బాఎ÷-టా గెలుచుకున్న తొలి భారతీయ సినిమాగా చరిత్ర సృష్టించింది. ఈ అద్భుత విజయం తర్వాత మేకర్స్ ఈ చిత్రాన్ని దేశవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీతో పాటు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ప్రపంచ వేదికపై భారతీయ ప్రాంతీయ సినిమా సత్తాను చాటిన ఈ చిత్రం మార్చి 6న థియేటర్లలోకి రాబోతుంది. ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై ప్రముఖ నిర్మాతలు ఫర్హాన్ అక్తర్, రితేష్ సిధ్వానీ ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించగా, లక్ష్మీప్రియ దేవి దర్శకత్వం వహించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే, మణిపూర్‌లోని ఒక మారుమూల గ్రామానికి చెందిన 'బూంగ్' అనే చిన్నారి చుట్టూ కథ తిరుగుతుంది. తన తల్లి ముఖంలో చిరునవ్వు చూడాలని తపించే ఆ బాలుడు, ఆమెకు ఇచ్చే అత్యంత విలువైన బహుమతి తన తండ్రిని తిరిగి ఇంటికి తీసుకురావడమేనని బలంగా నమ్ముతాడు. ఈ క్రమంలో తన స్నేహితుడితో కలిసి తండ్రి కోసం అతడు చేసే అన్వేషణ, ఆ ప్రయాణంలో ఎదురయ్యే అనుభవాలు ప్రేక్షకులను కంటతడి పెట్టిస్తాయి. దర్శకురాలు లక్ష్మీప్రియ దేవి చిన్నపిల్లల అమాయకత్వాన్ని, వారిలోని స్వచ్ఛమైన ప్రేమను అత్యంత సహజంగా వెండితెరపై ఆవిష్కరించారు.




# సాంప్రదాయిని సుప్పిని సుద్దిపూసని ఓ మంచి చిత్రం

**నటుడు శివాజీ వెల్లడి**



శివాజీ, లయ మరోసారి నవ్వులు పంచేందుకు సిద్ధమయ్యారు. వారిద్దరూ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' సుధీర్ శ్రీరామ్ దర్శకుడు. 'ఈటీవీ విన్' ఒరిజినల్ మూవీగా రూపొందిన ఈ సినిమా థియేటర్లలో ఈనెల 6న విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అందులో శివాజీ మాట్లాడుతూ మన దేశంలో వినోదం అనగానే సినిమానే గుర్తుకొస్తుందన్నారు. ఈటీవీ విన్ నుంచి సినిమా వస్తుందంటే ఆడియన్స్‌లో ఆసక్తి రెట్టింపు అవుతుంది. వారికి మరింత వినోదం ఇవ్వడం కోసం ఈటీవీ విన్ ప్రత్యేక ఆఫర్‌ను కూడా ప్రకటించింది. సింగిల్ స్క్రీన్స్‌లో రూ.499కే నాలుగు టికెట్స్‌తోపాటు లార్జ్ పాప్‌కార్న్, ఎంపిక చేసిన మల్టీప్లెక్స్‌ల్లో రూ.799కే నాలుగు టికెట్స్‌తోపాటు లార్జ్ పాప్‌కార్న్ అందించాలని నిర్ణయించుకుంది. సినిమా అందరికీ చేరువకావాలనే ఈ ఆఫర్‌ను 'ఈటీవీ విన్' బిజినెస్ హెడ్ సాయికృష్ణ ప్రకటించారు. సినిమా థియేటర్‌లలో పాప్‌కార్న్ అనేది చాలా పెద్ద ఇష్యూ.. దాన్ని ఈటీవీ విన్ సెట్ చేసేసింది. ఈ సినిమా కచ్చితంగా మీ అందరికీ నచ్చుతుంది. కుటుంబసమేతంగా చూసి ఎంజాయ్ చేసే చిత్రమిది. నేను ఈ సినిమాకు ఖర్చు పెట్టాల్సింది అంతా కూడా స్క్రీన్ మీదే పెట్టాను. ఒక్కోసారి టీచర్‌లా ప్రవర్తించాను. అలా ఉండడానికి కారణం.. ఒక గొప్ప సంస్థ నన్ను నమ్మి నాకు ఓ బాధ్యత ఇచ్చినప్పుడు వాళ్లకు మంచి అవుట్‌పుట్ ఇవ్వాలి. అందుకే ఈ సినిమాకు మరింత కష్టపడి వర్క్ చేశాను. వాళ్లకు మాట ఇచ్చినట్లు మంచి చిత్రం తీశాను. ఈ ఆఫర్‌ను మాత్రం అందరూ గుర్తుపెట్టుకోండి అని అన్నారు.

# యశ్ టాక్సిస్ జూన్‌కి వాయిదా




యశ్ హీరోగా రానున్న తాజా సినిమా 'టాక్సిక్' గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో ఇది రూపొందుతోంది. 'ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్' అనేది ఉప శీర్షిక. భారీ స్థాయిలో రూపొందుతోన్న ఈ చిత్రం వాయిదా పడింది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ ఓ పోస్ట్ పెట్టింది. మొదట ఈ మూవీని మార్చి 19న విడుదల చేయాలని భావించారు. కానీ, ప్రస్తుతం పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా దీన్ని జూన్ 4కు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. 'మేం ఈ 'టాక్సిక్'ను అన్ని భాషల్లో విడుదల చేయాలని నిర్ణయించుకున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఇంగ్లిష్‌లోనూ రిలీజ్ చేయాలి. ప్రస్తుతం పశ్చిమాసియాలో పరిస్థితులు అందరికీ తెలిసినవే. ఇలాంటి సమయంలో సినిమాను విడుదల చేయడం సరైన నిర్ణయం కాదు. అందుకే వాయిదా వేస్తున్నాం' అని నిర్మాణ సంస్థ పేర్కొంది. ఇక ఇందులో యశ్‌తో పాటు అయిదుగురు హీరోయిన్లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నదియా పాత్రలో కియారా కనిపించ నుండగా హ్యూమా ఖురేషీ ఎలిజబెత్‌గా, నయనతార గంగ పాత్రలో, రెబెకాగా తారా సుతారియా అలరించనున్నారు. మెలిసా అనే పాత్రలో రుక్మిణి వసంత్ ఆకట్టుకోనున్నారు. ఇటీవల విడుదలైన టీజర్ చర్చనీయాంశమైన విషయం తెలిసిందే.



# గ్రేటర్ హైదరాబాద్‌లో 100 శాతం ఈ-వేస్ట్, బయోమెడికల్ వ్యర్థాల సేకరణ చేపట్టేలా చర్యలు చేపట్టాలి

- **బయోమెడికల్ వ్యర్థాల ను ఎట్టిపరిస్థితుల్లోనూ మున్సిపల్ వ్యర్థాలతో కలుపొద్దు.**
- **ఈ -- వేస్ట్, బయో మెడికల్ వ్యర్థాల సేకరణ, నిర్వహణ పై నిర్వహించిన సమావేశంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్**



హైదరాబాద్, 4మార్చి 2026
గ్రేటర్ హైదరాబాద్ లో 100 శాతంఈ-వేస్ట్, బయోమెడికల్ వ్యర్థాల సేకరణ చేపట్టేలా చర్యలు చేపట్టాలనీజీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. బయోమెడికల్ వ్యర్థాల ను ఎట్టిపరిస్థితుల్లోనూ మున్సిపల్ వ్యర్థాలతో కలుపొద్దనీ ఆదేశించారు.నిబంధనలను ఉల్లంఘిస్తే బాధ్యులపై చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.

క్యూర్ పరిధిలోని జీహెచ్ఎంసీ, ఎంఎంసీ, ఎఎెఎ కార్పొరేషన్ లలోశాస్త్రీయ వ్యర్థాల నిర్వహణను బలోపేతం చేసే దిశగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈ-వేస్ట్ రీసైక్లర్లు, బయోమెడికల్ వ్యర్థాల శుద్ధి సంస్థలు, సిఎస్ఆర్ భాగస్వాములతో జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో సమావేశం నిర్వహించింది. సమావేశంలో జీహెచ్ఎంసీ కమిషనర్ =.ఎ. ఖుతీఅఖుఅ మాట్లాడుతూ....బయోమెడికల్ వ్యర్థాల సేకరణలో ఎటువంటి నిర్లక్ష్యాన్నీ సహించబోమన్నారు. నిబంధనల ప్రకారం వ్యర్థాలను సేకరించని సంస్థలపై నోటీసులు జారీ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రులు, ఆరోగ్య సంస్థలు నిర్దేశిత నియమాలు, యూజర్ ఛార్జీలు పాటించేలా ఏఎంఒహెచ్‌లతో సమన్వయం చేస్తామని తెలిపారు. నగరాన్ని పరిశుభ్రంగా, పర్యావరణ హితంగా మార్చేందుకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఎంఎంసీ కమిషనర్ ు. ఎఱఖుఎ ఖతీఅంష్ట్రఖు =వఎఎఎ ఈ-వేస్ట్ సేకరణ కార్యాచరణపై వివరించారు. ప్రతి సర్కిల్‌లో ప్రత్యేక సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలు స్వచ్ఛందంగా ఈ-వేస్ట్ ఇచ్చేలా ప్రోత్సహిస్తామని చెప్పారు. అదనంగా ప్రతి శనివారం, ఆదివారం క్యూర్ పరిధిలోని 300 వార్డుల్లో వార్డు స్థాయి సేకరణ డ్రైవ్‌లు నిర్వహిస్తామని తెలిపారు.సంస్థలు ఆయా సర్కిళ్లు, వార్డులతో భాగస్వామ్యం చేసుకుని సేకరణ కేంద్రాల్లో ప్రతినిధులను నియమించాలని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు కూపన్లు, నగదు ప్రోత్సాహకాలు ఇవ్వాలని ప్రోత్సహించారు.జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ (శానిటేషన్) రవి కిరణ్ మాట్లాడుతూ సేకరణకు అవసరమైన మౌలిక వసతులు జీహెచ్ఎంసీ అందిస్తుందని, అయితే ధరలు, చెల్లింపులు, ప్రోత్సాహకాలు పూర్తిగా సంస్థల పరిధిలోనే ఉంటాయని స్పష్టం చేశారు.సమావేశంలో పలువురు సంస్థలు యూపీఐ లేదా నగదు రూపంలో ప్రత్యక్ష చెల్లింపులకు అంగీకరించగా, మరికొన్ని సంస్థలు సిఎస్ఆర్ కింద రిడీమబుల్ కూపన్లు అందించేందుకు ముందుకొచ్చాయి. ఈ-వేస్ట్ ఉన్న ఇళ్ల వివరాలను రిటైల్ వ్యాపారులతో పంచుకుంటే, డోర్ టు డోర్ సేకరణకు సమన్వయం చేస్తామని తెలిపారు.సమావేశం లో జీహెచ్ఎంసీ హెల్త్ అదనపు కమిషనర్ ప్రియాంక అల ,శానిటేషన్ అదనపు కమిషనర్ లు రవి కిరణ్, రఘు ప్రసాద్,పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ాజు సృజన శ్రీ,ఈ వేస్ట్ రీసైకిల్, హ్యాండ్లింగ్ సంస్థలు, బయో మెడికల్ హ్యాండ్లింగ్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# భారీ స్థాయిలో కల్తీ నెయ్యి తయారీ కేంద్రం బట్టబయలు

**హైదరాబాద్ సిటీ పోలీస్: టాస్క్ ఫోర్స్ మరియు మాసబ్ ట్యాంక్ పోలీసుల ఉమ్మడి దాడి**



హైదరాబాద్: కమిషనర్స్ టాస్క్ ఫోర్స్ (గోల్కొండ టీమ్) మరియు మాసబ్ ట్యాంక్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన దాడిలో బంజారాహిల్స్ పరిధిలోని రోడ్ నంబర్ 12, భోలానగర్‌లో అక్రమంగా నిర్వహిస్తున్న "ఫ్రైడ్ డెయిరీ" (గ్రతీఅఎవ ఖుఅతీఎ) కల్తీ నెయ్యి తయారీ కేంద్రాన్ని సీజ్ చేశారు. ఈ దాడిలో ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి, భారీ మొత్తంలో కల్తీ నెయ్యి మరియు తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.నిందితుడి వివరాలు: మొహమ్మద్ జునైద్ హుస్సేన్ (26): తండ్రి: మొహమ్మద్ మౌజం హుస్సేన్, వృత్తి: వ్యాపారం, నివాసం: భోలా నగర్, బంజారాహిల్స్ రోడ్ నెం. 12, హైదరాబాద్. (ఇతను సదరు డెయిరీ యూనిట్ యజమాని).

స్వాధీనం చేసుకున్న వస్తువుల వివరాలు: పోలీసులు జరిపిన ఈ దాడిలో సుమారు రూ. 18,26,679/- విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో ప్రధానంగా 460 కేజీల కల్తీ నెయ్యి, 70 కేజీల కల్తీ మిశ్రమ నెయ్యితో పాటు భారీ స్థాయిలో కల్తీకి ఉపయోగించే 2,090 కేజీల ఆవు మీగడ మరియు 1,170 కేజీల గేదె మీగడ ఉన్నాయి.

నెయ్యి కల్తీ కోసం ఉపయోగిస్తున్న 28 డబ్బాల (తలా 15 కేజీలు) రుచి గోల్డ్ డాల్డా, ఇతర ఖాళీ డబ్బాలు మరియు ఉపయోగించిన ఆయిల్ ప్యాకెట్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తయారీకి వినియోగిస్తున్న 2 బాయిలర్లు, ఒక పుషింగ్ మిషన్, ఒక ప్యాకింగ్ మిషన్, రెండు వెయిటింగ్ మిషన్లు, 4 గ్యాస్ సిలిండర్లు మరియు నెయ్యి నిల్వ ఉంచిన సుమారు 70 రకాల చిన్న, పెద్ద బేసన్లు, ఖాళీ డ్రమ్ములు మరియు ప్యాకింగ్ కవర్లను పోలీసులు సీజ్ చేశారు.

**కేసు సారాంశం మరియు మోడస్ ఆపరేండి:**

నిందితుడు మొహమ్మద్ జునైద్ హుస్సేన్ తన "ఫ్రైడ్ డెయిరీ" యూనిట్‌లో లైసెన్స్ కలిగి ఉన్నప్పటికీ, అక్రమ సంపాదన కోసం ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్నాడు. ఇతను తక్కువ నాణ్యత కలిగిన పామ్ ఆయిల్, వనస్పతి (డాల్డా) మరియు ఇతర హానికరమైన పదార్థాలను ఆవు మరియు గేదె మీగడలో కలిపి కల్తీ నెయ్యిని తయారు చేస్తున్నాడు. ఇలా తయారు చేసిన కల్తీ నెయ్యిని అసలైన నెయ్యిగా నమ్మిస్తూ ప్రజలకు, హోటళ్లకు మరియు శు భకార్యాల నిర్వాహకులకు విక్రయిస్తున్నాడు. ఇది ప్రజల ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పు కలిగిస్తోంది.

ఈ మేరకు మాసబ్ ట్యాంక్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం. 50/2026, సెక్షన్ 318(4) మరియు 274, 275 దీపా కింద కేసు నమోదు చేశారు.

హైదరాబాద్ సిటీ అడిషనల్ డిసిపి (టాస్క్ ఫోర్స్) శ్రీ అందె శ్రీనివాసరావు గారి పర్యవేక్షణలో, గోల్కొండ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఆర్. వెంకటేష్, మాసబ్ ట్యాంక్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. ప్రవీణ్ కుమార్, ఎస్.ఐ లు జి. విజయానంద్, జి. చందన మరియు వారి సిబ్బంది ఈ దాడిని విజయవంతంగా నిర్వహించారు.

# రాజ్యాంగ సంస్థలను జేబు సంస్థలుగా చేసి పరిపాలిస్తున్నారు..

**భువన గిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి...**



హైదరాబాద్, 4మార్చి 2026: రాహుల్ గాంధీ ప్రధాని అవడం అంటే దేశానికి గ్రహణం పట్టినట్లు అని బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు ఎంపీ చామల కౌంటర్. గతంలో గుజరాత్ లో నరేంద్ర మోడీ పారచూట్ నాయకుడిగా వచ్చి సీఎం అయ్యారు. అమిత్ షా, మోడీ ఇద్దరు బిల్లా రంగాలు.. దేశాన్ని భ్రష్టు పట్టించారు రాజ్యాంగ సంస్థలను జేబు సంస్థలుగా చేసి పరిపాలిస్తున్నారు ..ఎన్నికల్లో మీకు పాస్ మార్కులు మాత్రమే వచ్చాయి.. నితీష్, చంద్రబాబు లాంటి వారి వల్ల మీ ప్రభుత్వం కొనసాగుతుంది.2009 లో రాహుల్ ప్రధాని కావాలని మన్మోహన్ లాంటివారు కోరారు.మోడీ లాగా ఎన్నికల్లో గెలవకున్నా.. సీఎం అయినట్లు... రాహుల్ కు అవకాశం వచ్చినా పీఎం కాలేదు..బ్రిటిష్ పాలన తర్వాత దేశంలో కాంగ్రెస్ ఎన్నో సంస్కరణలు తెచ్చింది.కాంగ్రెస్ తీసుకొచ్చిన రాజ్యాంగం వల్లే ఈరోజు సామాన్యులకు పదవులు.బండి సంజయ్ కి కూడా పదవి రావడానికి రాజ్యాంగమే కారణం.మీరు కొంతమంది కోసమే పనిచేస్తున్నారు.గత బిఆర్ఎస్ పాలనలో పదేళ్లు ఎలా దోచుకున్నారో కిషన్ రెడ్డికి తెలియంది కాదు.రాష్ట్రాన్ని పదేళ్లు లూటీ జరగకుండా ఎందుకు ఆపలేదు ?.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఎందుకు ఒక్కసారి కూడా మీరు పట్టించుకోలేదు ?గుజరాత్ లో సబర్మతి నదిని అభివృద్ధి చేసినప్పుడు మేయర్ గా కాంగ్రెస్ ఉన్నా.. మంచి పనికి మేము మద్దతు ఇచ్చాము.మేము మూసిని డెవలప్ చేస్తమంటె ఎందుకు అడ్డుకుంటున్నారు

# మియాపూర్‌లో M D M A డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు నిందితుల అరెస్ట్


**12.6 గ్రాముల డ్రగ్ స్వాధీనం**



మియాపూర్ మార్చి 2026
మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత వీణహీూ డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నామని మియాపూర్ ఇన్ స్పెక్టర్ శివప్రసాద్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు నిన్న మధ్యాహ్నం (మార్చి 3వ) తేదీ విశ్వంభర కాలనీ పార్క్ సమీపంలో ఒక వోక్స్ వ్యాగన్ కారులో డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందిందన్నారు. దీనిపై వెంటనే స్పందించిన మియాపూర్ పోలీస్, మాదాపూర్ ఎస్ఓటి బృందం మధ్యాహ్నం 2.50 గంటల సమయంలో అక్కడికి చేరుకుని సదరు వాహనాన్ని తనిఖీ చేశారు.పోలీసులను గమనించి నిందితులు పారిపోయే ప్రయత్నం చేయగా, వారిని చేజ్ చేసి చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నామన్నారు. ?వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయగా, కార్ డ్యాష్ బోర్డ్‌లోని జిప్‌లాక్ కవర్‌లో తెల్లటి క్రిస్టలైన్ పదార్థం లభ్యమైందన్నారు. డ్రగ్ డిటెక్షన్ కిట్‌తో పరీక్షించగా అది 12.6 గ్రాముల వీణహీూగా నిర్ధారణ అయిందని తెలిపారు. నిందితులు బేరి హనుమంతు (27), భూమని మహేష్ (26), కాసం ఆదర్శ్ (28)లను అరెస్ట్ చేసి విచారించగా, వారు బెంగళూరు నుంచి ఈ డ్రగ్స్‌ను తక్కువ ధరకు కొనుగోలు చేసి, హైదరాబాద్‌లో అధిక లాభాలకు విక్రయిస్తున్నట్లు అంగీకరించారు. నిందితుల నుంచి డ్రగ్స్‌తో పాటు, ఒక వోక్స్ వ్యాగన్ కారు, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ?ప్రస్తుతం నిందితులపై చీణూూ చట్టం కింద కేసు నమోదు చేసి, ఈ డ్రగ్ నెట్‌వర్క్‌లో ఇంకా ఎవరెవరు ఉన్నారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ కుకట్‌పల్లి జోన్ అదనపు డీసీపీ ఎం. సుదర్శన్ పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించామన్నారు.డ్రగ్స్ మహమ్మారి యువత జీవితాలను నాశనం చేస్తోందన్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా లేదా వినియోగం గురించి మీకు ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

# 4 దశల్లో ఆరోగ్యశాఖ కార్యక్రమాలు

- **కూటమి వచ్చాకనే పెట్టుబడుల రాక**
- **ఉద్యోగాలు, మౌలిక సదుపాయాల కల్పన**
- **విద్యాశాఖలో ఐటితో పాటు ఎఐ వినియోగం**
- **మధ్య తరగతి, పేదవారికి యూనివర్సల్ హెల్త్ స్కీమ్**
- **పేదల వైద్యం కోసం ఒక్కొక్కరికి 20లక్షల వరకు ఖర్చు**
- **పిపిపి మోడల్‌లో కాలేజీల నిర్మాణం**
- **ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రులు**
- **చిన్న పరిశ్రమలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం**
- **20లక్షల ఉద్యోగాల కల్పన హామీ దిశగా ప్రణాళిక**
- **30,500కు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం**
- **ఇప్పటివరకూ 6,28,327మందికి ఉద్యోగాలు**
- **టూరిజం అభివృద్ధితో ఉద్యోగాల కల్పనకు కృషి**
- **రూ.9,03,562 కోట్ల పెట్టుబడులు వచ్చాయి**
- **ఇప్పటికే 72 ప్రాజెక్టులకు శంకుస్థాపన**



- **విశాఖలో ఐటి కంపెనీలు స్థాపన జరుగుతున్నాయి**
- **అసెంబ్లీలో పలు అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడిన చంద్రబాబు**

అమరావతి,మార్చి4 కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత రాష్ట్రంలో పెట్టుబడులు, ఉద్యోగాలు, మౌలిక సదుపాయాల కల్పన ఊపందుకుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఆయా అంశాలపై బుధవారం నాడు అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడు సుదీర్ఘంగా వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగిస్తూ.. 'విద్యాశాఖలో ఐటీని వినియోగించుకున్న అనంతరం ఏఐను సైతం వినియోగించుకుంటున్నారు. మధ్య తరగతి, పేదవారికి యూనివర్సల్ హెల్త్ కవరేజి తేవడంతోపాటు ప్రతి ఒక్కరికీ రూ.2.50లక్షల ఇన్సూరెన్స్ ఎన్డీయే ప్రభుత్వం చేసింది. పేద వారికి వైద్యం కోసం ప్రతి ఒక్కరికీ రూ.20లక్షల వరకూ ఖర్చు చేయడానికి సిద్ధం. పీపీపీ కింద కాలేజీల నిర్మాణం చేస్తున్నాం. ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రులు ఏర్పాటు చేస్తాం అని అన్నారు.

పీపీపీ అంటే ప్రైవేట్ కాదు.. పబ్లిక్ ప్రైవేటు పార్ట్‌నర్‌షిప్ మాత్రమే. మాతృభాషలోనే ప్రాథమిక విద్య ఉండాలి. అందుకే దానిని మనం ప్రోత్సహిస్తున్నాం గత పాలనలో చాలా పరిశ్రమలు రాష్ట్రాన్ని విడిచి వెళ్లిపోయాయి. బ్రాండ్ పోతే చాలా కష్టం. ఆర్బీఐ ఇటీవల ఒక పబ్లికేషన్ ఇచ్చారు. అయితే దీని ప్రకారం మన రాష్ట్రంలో చిన్న పరిశ్రమలు తగ్గిపోయాయి. గత ప్రభుత్వం గంజాయిని ప్రోత్సహించింది తప్ప ఒక్క డీఎస్సీ, ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగం కూడా ఇవ్వలేదు. 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని మాట ఇచ్చాం.. దాన్ని నిలబెట్టుకుంటాం. మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలోని ఉద్యోగాలు కల్పించే కమిటీ చాలా బాగా పనిచేస్తోంది. టూరిజానికి పరిశ్రమల స్థాయి కల్పించాం. నియోజకవర్గానికి ఒక పారిశ్రామిక పార్క్ పెడుతున్నాం. ఎంఎస్ఎంఈలలో సుమారు 2.40లక్షల వరకూ ఉద్యోగాలు వచ్చాయి. ప్రభుత్వ ఉద్యోగాలు 30,500కు పైగా ఇచ్చాం. రాష్ట్రంలో ఇప్పటివరకూ 6,28,327మందికి ఉద్యోగాలు ఇచ్చాం అన్నారు. 20నెలల్లో టీడీపీ, జనసేన, బీజేపీలు ఒకే మాటగా నిలబడ్డాయి. ఒక్క రూపాయికి విశాఖలో భూమి కేటాయించాలన్నప్పుడు నేను ఆలోచించా. అయితే మొదట టీసీఎస్‌కు ఇచ్చాం. ఈ నిర్ణయంతో అనేక మార్పులు వచ్చాయి. గత 20 నెలల్లో అనేక కంపెనీలు విశాఖకు క్యూ కట్టాయి. ఆర్సెలర్ మిట్టల్ 69 వేల కోట్ల ఫేజ్ వన్‌ను ప్రారంభిస్తారు. అందుకు మార్చి 26న భూమి పూజ చేస్తాం. ఏప్రిల్ నెలలో విశాఖలో గూగుల్‌కు భూమి పూజ చేస్తాం. ఇకపై ఎవ్వరూ ప్రభుత్వం వద్దకు వచ్చే అవసరం లేకుండా వారికి ఇవ్వాల్సిన మొత్తాన్ని ఆన్‌లైన్‌లోనే అందిస్తాం. అతిథి దేవోభవ మన విధానం.... టూరిజం మా ప్రయారిటీ' అని చెప్పారు. విశాఖ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌తో దూకుడు.. 15 రంగాల్లో 613 ఒప్పందాలు తద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 16.13 లక్షల మందికి ఉద్యోగాలు రానున్నాయి.

ఇప్పటి వరకు 20 నెలల్లో 15 సార్లు ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. అందులో మొత్తం 237 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపాం. రూ.9,03,562 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇప్పటికే 72 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశాం. ఎస్ఐపీబీ ఆమోదంతో 8,54,817 ఉద్యోగాలు వస్తున్నాయి. 77,469 మంది నిరుద్యోగ యువతకు స్కిల్ ట్రైనింగ్‌తోపాటు వర్క్ ఫ్రమ్ హోం ఫెసిలిటీ కల్పిస్తాం. విశాఖలో గూగుల్ డేటా సెంటర్, టీసీఎస్, కాకినాడలో గ్రీన్ హైడ్రోజన్. అలాగే రాష్ట్రానికి ఎల్జీ, ఐబీఎం, కాగ్నిజెంట్, సిఫీ, బీపీసీఎల్, టాటా పవర్, రెన్యూ పవర్, తాజ్, ఐటీసీ, రిలయన్స్, రేమాండ్ వంటి బడా సంస్థలు వస్తున్నాయి. 20 నెలల్లో 6.28 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాం. కూటమి ప్రభుత్వం వచ్చాక మొత్తం 6,28,347 ఉద్యోగాలు సాకారమయ్యాయి. ప్రభుత్వ ఉద్యోగాలు 30,607 ద్వారా డీఎస్సీ, కానిస్టేబుళ్ల నియామకాలు పూర్తి చేశాం అని చంద్రబాబు వివరించారు. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి 3 ఎకనామిక్ రీజియన్లుగా రాష్ట్రాభివృద్ధి చేస్తున్నాం. 2047 నాటికి విశాఖ రీజియన్‌లో 800 బిలియన్ డాలర్ల జీడీపీ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. ఒక్కో ప్రాంతంలో ఒక్కో రంగం అభివృద్ధికి మాస్టర్ ఎ÷-లాన్‌కు రూపకల్పన చేశాం.

# ఈ లోకం.. వింతలా మారనుందా?!



మనిషి గొప్పా? మనిషి సృష్టించిన యంత్రం గొప్పా? దినదినాభివృద్ధి చెందుతున్న సాంకేతికత.. ప్రపంచాన్ని ఎక్కడికో తీసుకెళ్తున్నది. సరికొత్త ఆవిష్కరణలతో ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. కలలో కూడా ఊహించనంత వేగంగా సాగుతున్న ఈ పరుగు.. మనిషి ఉనికినే సవాల్ చేస్తున్నది. భవిష్యత్తుపై భయాందోళనలు రేపుతున్నది. మరి రాబోయే దశాబ్దం ఎలా ఉండబోతున్నది? అడుగడుగునా రోబోలు, అంతరిక్షంలో సర్వర్లు, చంద్రునిపై నగరాలు, మార్స్‌పై మానవ స్థావరాలు.. ఇలా ఎన్నెన్నో ఊహించని అద్భుతాలు కళ్ల ముందు సాక్షాత్కరించబోతున్నాయి.

2035 నాటికి మానవులు నిర్ణయాలు తీసుకోవడం మానేసి ఏఐ వ్యవస్థలు నిర్ణయం తీసుకుంటాయి. డేటా, ఏఐ వ్యవస్థలు మనుషుల కంటే ఎక్కువ శక్తిమంతంగా తయారవుతాయి.– యువల్ నోవా హరారీ, ప్రఖ్యాత చరిత్రకారుడు, రచయిత నేడు మన జీవితంలో ఒక భాగంగా మారిన అనేక అంశాలు ఒకప్పుడు ఊహకు కూడా అందనివి అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. కంప్యూటర్, ఒక జీపీఎస్, ఒక ఫోన్ మన జేబుల్లో ఇమిడిపోతున్నాయి. చేతి వేళ్ల కొనన సమాచారం అందుబాటులోకి వచ్చింది. ఇంటర్నెట్ కారణంగా ఇంటర్నేషనల్ గ్లోబల్ కనెక్టివిటీ సాధ్యం అవుతున్నది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ మన సామాజిక సంబంధాలను పునర్నిర్వచించాయి. నెట్‌ఫ్లిక్స్, ప్రైమ్ లాంటివి మన వినోద ప్రపంచాన్ని మార్చేశాయి. దైనందిన జీవితంలో అవసరమైన వస్తువులే కాదు. కోరుకున్న రుచులూ గుమ్మం ముందుకు వచ్చేస్తున్నాయి. కరెన్సీతో పనిలేకుండా లావాదేవీలు సులువుగా ఆన్‌లైన్‌లో పూర్తయిపోతున్నాయి. రిటైల్, షాపింగ్ అలవాట్లను ఈ–కామర్స్ రంగం సమూలంగా మార్చివేసింది. అంతేనా? విమానయానం ద్వారా కొన్ని గంటల్లోనే ఖండాంతరాలను దాటడం సాధ్యం అవుతున్నది. కమ్యూనికేషన్ వ్యవస్థను వాట్సాప్, ఫేస్‌బుక్, జూమ్ సులభతరం చేశాయి. గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీల మార్పిడి తేలికైపోయింది. జెనెటిక్ ఎడిటింగ్ ద్వారా వ్యాధులకు చికిత్స చేస్తున్నారు. ఒకప్పుడు ప్రాణాంతక వ్యాధులుగా చెప్పుకొనే జబ్బులు ఇప్పుడు చికిత్సకు లొంగుతున్నాయి. ఇదంతా మానవ మేధస్సు సాధించిన ఘనత. సాంకేతికత ప్రసాదించిన వరం.

ఇంతింతై.. వటుడింతై అన్న చందంగా ఈ సాంకేతికత.. అదే కృత్రిమమేధ ఆకాశమంత ఎదుగుతున్నది. ఒకరకంగా అన్ని రంగాల్లోనూ విజృంభిస్తున్నది. వాషింగ్టన్ పోస్టు పత్రిక 1908 జనవరి 12న 'అమెరికా భవిష్యత్తు' పేరుతో ఒక పూర్తి పేజీ కథనాన్ని ప్రచురించింది. ఆలోచనాపరులుగా గుర్తింపు తెచ్చుకున్న కొందరు వ్యక్తుల అభిప్రాయాలు సేకరించింది. వాళ్లలో ప్రఖ్యాత శాస్త్రవేత్త థామస్ ఆల్వా ఎడిసన్ కూడా ఉన్నారు. 'కొత్త ఆవిష్కరణలకు కాలం చెల్లినట్టేనా?' అని సంపాదకులు ఎడిసన్‌ని అడిగారు. ఆ ప్రశ్నకు ఆయన విస్తుపోయాడు. "ముగిసిపోవటమా? ఇంకా అసలు ప్రారంభమే కాలేదు" అన్నాడు నవ్వుతూ! " ఈ సమాధానం సరిపోతుందా? ఇంకేమైనా కావాలనుకుంటే అడగండి". "వచ్చే 50 ఏళ్లలో... గత అర్ధ శతాబ్దంలో మాదిరిగా యాంత్రిక, శాస్త్రీయ అభివృద్ధి సాధ్యం అవుతుందని మీరు విశ్వసిస్తున్నారా? "అవును. కచ్చితంగా. గొప్పగా.. చాలా ఉన్నతంగా..." " ఏ లైన్‌లో..?" "అన్ని రంగాల్లో.. ఒకటని ఏముంది?" తాపీగా చెప్పాడు ఎడిసన్. గుడ్డిగా, కేవలం ఆత్మవిశ్వాసంతో చెప్పిన మాటలు కావవి. శాస్త్రీయ ఆవిష్కరణలు ఎలా చోటుచేసుకుంటాయనే అంశంపైన ఎడిసన్‌కి స్పష్టత ఉంది. 118 ఏళ్ల క్రితంతో పోలిస్తే ప్రపంచం ఊహించనంతగా మారిపోయింది. ఇది కల్పన కాదు. కళ్ల ఎదుట కనిపిస్తున్న వాస్తవం.

## శతాబ్ది ఆవిష్కరణలు

1900–1925 మధ్య అంటే మొదటి పాతికేళ్లలో వచ్చిన ముఖ్యమైన ఆవిష్కరణల గురించి చెప్పాలంటే.. రైట్ సోదరులు విమానాన్ని కనిపెట్టింది ఈ కాలంలోనే! మొట్టమొదటి వైర్‌లెస్ టెలిగ్రాఫ్, మార్కొని రేడియోను కనుగొన్నది, అందరికీ కార్లు అందుబాటులోకి తేవడానికి హెన్రీఫోర్డ్ అసెంబ్లీ లైన్ విధానాన్ని ప్రవేశపెట్టింది.. డయాబెటిస్‌కి ఇన్సులిన్ కనుగొన్నది ఈ కాలంలోనే. టెక్నాలజీ పరంగా రేడియో, కంప్యూటర్‌లకు సంబంధించిన వాక్యూమ్ ట్యూబ్‌లను కూడా ఈ సమయంలోనే అభివృద్ధి చేశారు. 1925–50 నడుమ కమర్షియల్ ఎయిర్ ట్రావెల్ అనేది విస్తరించింది. మొట్టమొదటి కంప్యూటర్ వ్యవస్థ ఇనియాక్‌ని వృద్ధి చేశారు. వైద్యరంగంలో పెన్సిలిన్‌ని కనుగొన్నారు. అలాగే 1940 తర్వాత టెలివిజన్ అనేది పాపులర్ మీడియాగా వృద్ధి చెందడం మొదలైంది. అణురియాక్టర్‌ని, ఆటంబాంబుని కనుగొన్నారు. 1950–75 మధ్యలో... 1969లో మొట్టమొదటిసారి మానవుడు చంద్రునిపైన అడుగుపెట్టాడు. మైక్రో ప్రాసెసర్లు, పర్సనల్ కంప్యూటర్లు ప్రారంభమయ్యాయి. ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్, ఎంఆర్ఐ మిషిన్లు అభివృద్ధి చేశారు. శాటిలైట్ కమ్యూనికేషన్, మొబైల్ ఫోన్లు పుట్టుకొచ్చాయి. 1975–2000లో ఇంటర్నెట్, వరల్డ్ వైడ్ వెబ్ వృద్ధి చెందటం కీలక పరిణామం. బయోటెక్నాలజీ పరంగా జెనెటిక్ ఇంజినీరింగ్, క్లోనింగ్ వృద్ధి చెందింది. ఇంధన రంగంలోకి సోలార్ ప్యానెళ్లు, విండ్ టర్బైన్లు వచ్చి పడ్డాయి. మొబైల్ ఫోన్లు, ఈమెయిళ్లు అవసరాలుగా మారటం మొదలైంది. వైద్యరంగంలో జీన్ థెరపీ, స్టెమ్ సెల్ రీసెర్చి క్రియాశీలంగా మారాయి. 2000–2025 మధ్య మునుపెన్నడూ లేనంతగా సాంకేతికత పరుగులు తీసింది. స్మార్ట్‌ఫోన్లు, సోషల్ మీడియా, క్లౌడ్ కంప్యూటింగ్‌లకు ప్రాధాన్యం పెరిగింది. బయోటెక్నాలజీలో జీన్ ఎడిటింగ్ ముందుకొచ్చింది. విద్యుత్ వాహనాలు, పునరుత్పాదక ఇంధనం మీద దృష్టి పెరిగింది. వైద్యరంగంలో క్యాన్సర్ నివారణ చికిత్సల్లో ఇమ్యునోథెరపీ లాంటి అధునాతన పద్ధతులు ప్రవేశించాయి. అంతరిక్ష శోధనలో స్పేస్ ఎక్స్ లాంటి ప్రైవేట్ కంపెనీలు ప్రవేశించాయి. నాసా, ఇస్రోలాంటి ప్రభుత్వ సంస్థలకు దీటుగా భవిష్యత్‌లో ప్రపంచానికి కొత్త ఆవిష్కరణలను పరిచయం చేస్తామని చెబుతున్నాయి. భవిష్యత్తులో తలెత్తే అన్ని పరిణామాలను అంచనా వేయటం ఎవరికైనా సాధ్యం కాని పని. ఒకప్పుడు తుఫాన్‌లు, భూకంపాలు, సునామీలను అంచనా వేయటం వీలయ్యేది కాదు. ఇప్పుడు శాస్త్రీయ పరిశోధనల పుణ్యమా అని చాలా విషయాలను మనం ముందుగానే తెలుసుకోగలుగుతున్నాం. తగిన సమయంలో హెచ్చరికలు జారీ చేస్తున్నాం. వాటి ఆధారంగా మనం స్పందిస్తున్నామా లేదా అనేది వేరే విషయం. కరోనా లాంటి విపత్తులు, స్టాక్ మార్కెట్ సంక్షోభాలు, దేశాల మధ్య యుద్ధాలు ఇవి ఊహించటానికి సాధ్యం కానివి. వాటిని అప్పటికప్పుడు ఎదుర్కొని తీరవలసిందే. కాకపోతే వాటికి సంబంధించిన ముందస్తు హెచ్చరికలు వస్తాయి. అవి ఉత్పాతంగా మారి మన ముందు ప్రత్యక్షమయ్యే వరకూ అంతగా పట్టించుకోం. ఇవి మనకు సంబంధించని వ్యవహారాలుగానే చూస్తాం. వైరస్‌లు వస్తూ ఉంటాయి.. పోతూ ఉంటాయి. అదేమంత పెద్ద విషయం కాదని అనుకుంటాం. ఇతర దేశాల్లో మరణాలు సంభవిస్తున్నాయని ప్రభుత్వాలు, ప్రజలు కూడా లెక్కచేయరు. మానవుల అంచనాలకు అందనంత వేగంగా వైరస్ విరుచుకుపడి తన ప్రతాపాన్ని చూపిస్తున్నప్పుడు నిస్సహాయంగా తలొంచుకోవలసిన పరిస్థితి ఎదురవుతుంది.

స్టాక్ మార్కెట్ హెచ్చుతగ్గులు, ద్రవ్యోల్బణం, రూపాయి విలువ పడిపోవటం లాంటి వాటితో వచ్చే నష్టం ఏముంది అనుకుంటాం? అదేదో దేశంలో యుద్ధాలు, దేశాల మధ్య కీచులాటలు.. ఇవన్నీ మనకేం సంబంధం అనుకుంటాం. స్టాక్ మార్కెట్లు దెబ్బతింటే బాస్‌లు తమ పొదుపు సొమ్మును కోల్పోతారు. దాంతో తమ దగ్గర పనిచేసే ఉద్యోగులను తొలగించి బయటికి పంపుతారు. ఆ ఉద్యోగులు రోడ్డున పడతారు. బ్యాంకులకు చెల్లించవలసిన అప్పులు బకాయి పడతారు. పొదుపు చేయటం తగ్గుతుంది. బ్యాంకుల్లో పొదుపు సొమ్ము తగ్గితే అవి రుణాలు ఇవ్వటం తగ్గిస్తాయి. ప్రజలు తగినంత డబ్బు లేకపోతే కొనుగోళ్లు తగ్గిస్తారు. దాని ప్రభావం వ్యాపారాలపైనా పడుతుంది. వ్యాపారాలు తగ్గటం వల్ల కూడా బ్యాంకులు దెబ్బతింటాయి. బ్యాంకులు నష్టపోవటం వల్ల ప్రజలు పొదుపు చేయలేకపోతారు. ఇది గొలుసుకట్టులా సాగుతూనే ఉంటుంది. ఓ వైపు ధరలు పెరుగుతూ, ద్రవ్యోల్బణానికి అనుగుణంగా వేతనాలు పెరగక, జీవిక భారంగా తయారవుతున్నప్పుడు 'బేర్'మంటాం. చాలా పరిణామాలు ప్రారంభంలో చాలా చిన్నవిగానే కనిపిస్తాయి. వాటిని సరిగ్గా అంచనా వేసి, స్పందిస్తే నష్టం తక్కువగా ఉంటుంది. విస్మరిస్తేనే పెద్ద విపత్తుగా మారుతుంది. కొవిడ్ 19 విషయాన్నే చూద్దాం. ఒక వైరస్ మానవ శరీరంలోకి ప్రవేశించింది. అది ఎప్పుడూ చోటు చేసుకునే అంశం. ఆ వ్యక్తులు మరికొందరిని కలిశారు. ఇది కూడా సాధారణ అంశమే. అలా కొన్ని రోజులు గడిచాయి. కానీ, అది ప్రమాదకరమని గ్రహించాక ఆంక్షలు విధించడం మొదలైంది. మొదట్లో తేలిగ్గా తీసుకున్నాం. ఇతర దేశాల్లో కూడా అదే పరిస్థితి ఉంటుందని భావించాం. ప్రామాణికమైన తిరస్కరణ ఇది. దానితో తగినంత వేగంగా చర్యలు తీసుకోవటానికి అధికార యంత్రాంగం సిద్ధపడలేదు. అతి ఆశావాదంతో వ్యవహరించాం. ఏం చేయాలనే భయాందోళనల మధ్య నిర్బంధంగా లాక్‌డౌన్ విధిస్తే గానీ పరిష్కారాలు కనుగొనటం సాధ్యం కాలేదు. ఇది ఏ ఒక్క దేశానికో పరిమితమైన అంశం కాదు. యావత్ ప్రపంచం నేర్చుకోవలసిన పాఠం అని గుర్తించారు. మానవుల ఆలోచనా సరళిలో, జీవన విధానంలో మార్పు తెచ్చిన అతిపెద్ద అంశం ఏదైనా ఉందీ అంటే అది కరోనా అని చెప్పుకోక, ఒప్పుకోక తప్పదు.

## గతంలోనే.. ఫ్యూచర్ షాక్

ఆల్విన్ టోఫ్లర్ 1970లో తన 'ఫ్యూచర్ షాక్' పుస్తకంలో భవిష్యత్తు గురించి, సమాజం గురించి అనేక ఆసక్తికరమైన అంచనాలను రూపొందించారు. అవి అప్పట్లో వింతగా అనిపించినా మన జీవితంలో భాగంగా మారాయి. సమాచార విస్ఫోటనం: సమాచార లభ్యత వల్ల మనిషి నిర్ణయాలు తీసుకోవటంలో తడబడతాడని, దీనివల్ల మానసిక ఒత్తిడి పెరుగుతుందని అంచనా వేశారు. నాలెడ్జ్ ఎకానమీ: భవిష్యత్తులో శారీరక శ్రమ కంటే జ్ఞానం, సమాచారం, డేటా ఆధారిత ఆర్థిక వ్యవస్థలే రాజ్యమేలతాయని ఆయన ఊహించారు. ప్రొజ్యూమర్స్: వినియోగదారులు కేవలం వస్తువులను కొనటమే కాకుండా తమకు కావలసిన వస్తువులను డిజైన్ చేయటంలో లేదా ఉత్పత్తి చేయటంలో భాగస్వాములు అవుతారని పేర్కొన్నారు. నేడు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో సాగుతున్న కంటెంట్ క్రియేషన్ దీనికి మంచి ఉదాహరణ.

## నోస్ట్రడామస్ జోస్యం

మైఖేల్ డి నోస్ట్రడామస్ 16వ శతాబ్దానికి చెందిన ప్రముఖ ఫ్రెంచి జ్యోతిషుడు. భవిష్యత్తును అంచనా వేయడంలో ఉద్దండుడిగా ప్రపంచ దేశాలు ఇతణ్ని కీర్తిస్తుంటాయి. ఆయన రాసిన పుస్తకం 'లెస్ ప్రొఫెటీస్' (ది ప్రొఫెసీస్). ఇందులో నోస్ట్రడామస్ పేర్కొన్న ఎన్నో విషయాలు నిజమయ్యాయని చెబుతుంటారు. ప్రధానంగా ఐరోపాలో అడాల్ఫ్ హిట్లర్ ఆధిపత్యం, ప్రపంచ యుద్ధం, సెప్టెంబరు 11న ఉగ్రదాడులు, కొవిడ్ 19 మహమ్మారి వంటి అంశాలను పేర్కొంటారు. హెన్రీ 2 మరణం, లండన్‌లో అగ్ని ప్రమాదం, ఫ్రెంచి విప్లవం గురించి కూడా ఆయన ముందుగానే చెప్పారని అంటారు. ఆయన రచనలు కావ్యరూపంలో ఉంటాయి. ఆ క్వాంట్రెయిన్స్ (పద్యాలు)ను అర్థం చేసుకోవటం కష్టం అన్న అభిప్రాయం కూడా ఉంది. కీలక పరిణామాలు చోటుచేసుకున్నప్పుడు నోస్ట్రడామస్ ఏం చెప్పాడా? అనేది పరిశీలించడం, వాటిపైన విశ్లేషణలు రావడం పరిపాటిగా మారింది. ప్రతి సంవత్సరం ఆరంభంలో మీడియా నోస్ట్రడామస్‌ను గుర్తు చేసుకుంటుంది. 2025లో ఓ పెద్ద గ్రహశకలం భూమిని ఢీ కొట్టవచ్చని, లేదా అత్యంత ప్రమాదకరంగా సమీపానికి రావచ్చని, దీర్ఘకాలిక యుద్ధానికి తెరపడుతుందని, బ్రెజిల్‌లో వరదలు, అగ్నిపర్వతాలు వంటివి బద్దలవుతాయని అంచనా వేసినట్టుగా చెప్పారు. ఇందులో ఏవి నిజమయ్యాయి? ఏవి కాలేదు అనేది ఎవరికి వారు విశ్లేషించుకోవల్సిందే!

## పదేళ్ల తర్వాత ...

2036లో ప్రపంచం ఏ విధంగా మార్పు చెందుతుందనేది ఆసక్తికరమైన అంశం. ఇది ఏఐ ప్రపంచం. ఆటోమేషన్ సమాజం. సాంకేతిక విప్లవం మునుపెన్నడూ లేనంత విధంగా పరిణామాలను మార్చి వేస్తున్నది. రాబోయే రోజుల్లో యాప్‌ల వాడకం తగ్గి మనం కోరిన పనులు చేసిపెట్టే ఏఐ ఏజెంట్లు ప్రాచుర్యంలోకి వస్తాయి. ఇవి సాఫ్ట్‌వేర్‌తో నేరుగా సంభాషించి పనులను పూర్తి చేస్తాయి. రవాణా, ఆరోగ్య సంరక్షణ రంగాల్లో రోబోల వాడకం విపరీతంగా పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. మరోవైపు చంద్రుడి మీద నగరాలు, అంగారకుడిపైన మానవ స్థావరాలను ఏర్పాటు చేయడానికి ప్రస్తుత అంతర్జాతీయ సంస్థలు, ప్రైవేట్ కంపెనీలు వేగంగా అడుగులు వేస్తున్నాయి. చంద్రుడి దక్షిణ ధ్రువం దగ్గర బేస్ క్యాంప్ ఏర్పాటు చేయాలని నాసా లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే రాబోయే పదేళ్లలో అక్కడ స్వయంగా అభివృద్ధి చెందే నగరాన్ని ఏర్పాటు చేయాలని స్పేస్ ఎక్స్ ప్రయత్నిస్తున్నది. 2047 నాటికి చంద్రుని మీద క్రూ స్టేషన్ నిర్మించాలని ఇస్రో సిద్ధం అవుతున్నది. అక్కడ ఖనిజాల వెలికితీత చేపట్టాలని భావిస్తున్నది. ఇప్పటి వరకు చాట్ జీపీటీ, చాట్ బాట్లు, క్లౌడ్ సర్వర్లు మాత్రమే చూశాం. రాబోయే రోజుల్లో భూమికి అల్లంత దూరాన సర్వర్లను ఏర్పాటు చేస్తారు. విద్యుత్తు ఖర్చు లేకుండా సోలార్ ఎనర్జీని వాడుకుంటారు. 2036 నాటికి మనుషుల కంటే తెలివిగా పనిచేసే స్థాయికి ఏఐ చేరుకుంటుందని అట్లాంటిక్ కౌన్సిల్ లాంటి సంస్థల ప్రకటనలు ప్రపంచంలో కలవరం రేపుతున్నాయి. ఇప్పటికే టెక్నాలజీ అంటే జనాల్లో భయం పెరిగిపోయింది. మన రోజువారీ పనులను, ఉత్పత్తిని ఏఐ సాయంతో యంత్రాలే చేసేస్తుంటే అవి తమ ఉపాధిని మింగేస్తున్నాయన్న భయాందోళనలు పెరిగిపోయాయి.

## మారాల్సిందేనా..

విద్య, వైద్యం, వ్యవసాయం, న్యాయశాఖ ఇలా ఏ రంగంలో చూసినా ఏఐ కారణంగా విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటాయనేది వాస్తవం. ఉద్యోగాల స్వరూప స్వభావాలను ఏఐ, ఆటోమేషన్ మార్చివేస్తాయి. కొత్త నైపుణ్యాలతో సిద్ధం అయ్యారా సరే, లేకపోతే ఇంటికే అన్న సందేశాన్ని బలవంతంగా అందిస్తాయి. నిజంగా ఇది ఉద్యోగులకు సవాలుగా నిలిచే అంశమే. కంప్యూటర్ వచ్చిన కొత్తలో దాని వల్ల ఉద్యోగాలు పోతాయనే కలవరం, భయం చాలామందిలో ఉండేది. ఇప్పుడు ఏఐ విషయంలోనూ అంతే. కంప్యూటర్లకు అలవాటు పడిన తర్వాత సమాజం ఎంత వేగంగా పరివర్తన చెందిందో, పనిలో వేగం, సౌకర్యం పెరిగాయో అంతకంటే వేగంగా ఈ కొత్త సాంకేతికత తోడ్పడుతుంది. దానిని ఓ స్నేహితునిలా స్వీకరించాలి. పెంపుడు జంతువులా మచ్చిక చేసుకోవాలి. ఓ ప్రియురాలి మాదిరిగా గాఢమైన ఆర్తిని ప్రదర్శించాలి. ఓ జీవిత భాగస్వామిగా సహజీవనం చేయాలి. అప్పుడే ఆశించిన ప్రయోజనం నెరవేరుతుంది.

## వైద్యరంగంలోనూ..

వైద్యరంగంలోనూ విప్లవాత్మక మార్పులు సంభవిస్తాయి. కేవలం మన శరీరాన్ని పరీక్షించి మాత్రమే కాదు. మన తాత తండ్రులు, తాతలు, తండ్రులు ఇలా జెనెటిక్ ఇన్ఫర్మేషన్‌ను ఉపయోగించి వ్యాధులను డయాగ్నైజ్ చేయటం మొదలవుతుంది. శాస్త్రీయంగా చెప్పాలంటే ఆరోగ్య సంరక్షణలో ప్రివెంటివ్ జెనోమిక్స్ ప్రాధాన్యం పెరుగుతుంది. అయితే పరీక్షలకు వెళ్లినప్పుడు డాక్టర్ తమను అంతగా పట్టించుకోలేదనే అభిప్రాయాన్ని చాలామంది రోగులు వ్యక్తం చేస్తూంటారు. ఓ ఐదు నిముషాలు అదనంగా సమయం వెచ్చించి, ఓపిగ్గా తాము చెప్పేది వినేవారిని మంచి వైద్యులుగా చూస్తారు. ఇప్పుడు వైద్యుడు ఓ యంత్రం. దానికి భావోద్వేగాలతో సంబంధం ఉండదు. మరి అప్పుడు రోగులకు సంతృప్తి కలుగుతుందా? అనేది ఆసక్తికరమైన ప్రశ్న. దీనికి రెండు సమాధానాలు చెప్పుకోవాలి. జనం ఏఐ వైద్యానికి పూర్తిగా విముఖంగా లేరు. 2025లో నిర్వహించిన 'ఇప్సాస్ సర్వే'లో 38 శాతం మంది ఏఐను ఉపయోగించి వైద్యసేవలను పొందటానికి అంగీకారం తెలిపారు. విశ్వాసం, వ్యక్తిగత ఇంటరాక్షన్‌కి వైద్యుడు ఉంటే మంచిదని 52 శాతం మంది అభిప్రాయపడ్డారు. అందుకే వైద్యుడు.. ఏఐ సాధనాలను ఉపయోగించుకుని వైద్యం చేయడం మొదలుపెడితే ప్రజల మెప్పు పొందడం తథ్యం. ఎంటర్‌టైన్మెంట్ రంగంలో కూడా ఏఐ ఎన్నో మార్పులను తెస్తున్నది. వీక్షకుల ప్రాధాన్యాలను అర్థం చేసుకుని సినిమాలు రూపుదిద్దుకుంటాయి. వారికి అనుగుణంగా కథనాలు సృష్టిస్తున్నారు. ఇది ఇప్పటికే ప్రారంభమైనా మరికొన్ని మార్పులు తప్పవు. రాబోయే రోజుల్లో ఏఐ వ్యవస్థలు వ్యక్తిగత ప్రాధాన్యాలను అర్థం చేసుకుని వాటికి అనుగుణంగా మరింతగా సేవలను అందిస్తాయి. 'హైపర్.. హైపర్.. పర్సనలైజేషన్' అన్న మాట. దానితో మానవులు వాటిపైన ఆధారపడక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. ఏఐ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అన్న పేరులోనే ఉంది. ఈ తెలివితేటలు కృత్రిమమైనవి. మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయమైనవి కావు. త్వరితగతిన మానవుని అవసరాలు తీర్చడానికి ఉపకరించే సాధనాలుగా మాత్రమే చూడాలి. అలాగని దాని శక్తిని తక్కువగా అంచనా వేసినా, కాదనుకుని దూరంగా జరిగినా మీరు అభివృద్ధి నిరోధకుల కిందే లెక్క. అది 2026లో అయినా.. 2036లో అయినా!!

## అంచనాలు ధమాల్

మేధావులు, శాస్త్రవేత్తలు కూడా కొన్నిసార్లు పప్పులో కాలేస్తారు. భవిష్యత్తును సరిగా అంచనా వేయలేరు. అందుకు కొన్ని ఉదాహరణలను చూద్దాం. ఈథర్నెట్ ఆవిష్కర్త రాబర్ట్ మెట్ కఫే ఓ సందర్భంలో మాట్లాడుతూ, 1996 వచ్చేనాటికి ఇంటర్‌నెట్ కుప్పకూలుతుందని పేర్కొన్నాడు. ఈ వ్యాఖ్యలు చేసినందుకు తర్వాత రోజుల్లో నాలుక కరుచుకున్నాడు.




డిజిటల్ ఎక్విప్‌మెంట్ కార్పొరేషన్ వ్యవస్థాపకుడు కెన్ ఓల్సన్, అసలు ఇళ్లలో కంప్యూటర్ అవసరం ఏం ఉంటుంది? అని పర్సనల్ కంప్యూటర్స్ ఆవశ్యకతను గట్టిగా ప్రశ్నించాడు. ఇది 1977నాటి మాట. ఈ 50 ఏళ్లలో ఈ రంగంలో వచ్చిన మార్పులను చూసినప్పుడు ఆయన వ్యాఖ్యల్లో డొల్లతనం మనకు అర్థం అవుతుంది. స్టీవ్ బాలిమర్ తెలుసుగా.. మైక్రోసాఫ్ట్ సీఈఓ.. 2007లో ఐఫోన్ గురించి చాలా వ్యంగ్యంగా మాట్లాడాడు. దానికి ఏ మాత్రం మార్కెట్ ఉండదని చెప్పాడు. ఐఫోన్‌తో యాపిల్ ఎంతటి సంచలనం సృష్టించిందో మనం చూస్తూనే ఉన్నాం. మైక్రోసాఫ్ట్‌కి కూడా ఐఫోన్ మార్కెట్‌లో ప్రాతినిధ్యం ఉంది. హార్ట్‌వేర్ కాంపిటేటర్‌గా కాదు. సాఫ్ట్‌వేర్, ప్రొడక్టివిటీ ప్రొవైడర్‌గా. ఈ లోకం.. డెరిల్ జనక్ అనే భౌతిక శాస్త్రవేత్త టెలివిజన్ ఆరు నెలల్లో మాయమవుతుందని ప్రకటించాడు. ఇది 1946లో చెప్పిన మాట అని తెలిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. 1929లో ఒకాయన స్టాక్ ధరలు అత్యున్నత స్థాయికి చేరాయని ఇంకా భవిష్యత్తులో ఈ స్థాయిని అందుకోవటం సాధ్యం కాదని ప్రకటించాడు.

## మీరు గమనించారా?

గత 50 ఏళ్లలో మన కండ్లముందు నుంచి కొన్ని వస్తువులు మాయమయ్యాయి. ఫౌంటెన్ పెన్ అంటే పడి చచ్చేవాళ్లు జనం. ఇప్పుడు ఇంక్ పెన్ ఆచూకీనే లేదు. వీహెచ్ఎస్ టేపుల స్థానంలో డీవీడీలు, బ్లూరేస్, స్ట్రీమింగ్ సర్వీసెస్ వచ్చేశాయి. టెలిఫోన్ బుక్‌లు మాయమయ్యాయి. ఏది కావాలన్నా ఆన్‌లైన్‌లో వెతుక్కునే సౌలభ్యం వచ్చింది. కార్బన్ పేపర్లు, టైప్ రైటర్లు, యాష్ ట్రేలు, చిన్నారులు పాలు తాగే గ్లాస్ బేబీ బాటిల్స్, రికార్డు ప్లేయర్ కంసోల్స్ ఇప్పుడు కనిపించడం లేదు. కొత్త రూపాన్ని సంతరించుకున్నాయి.

## 2036 నాటికి ప్రపంచం ఇలా..

డాక్టర్ ఏఐ


ఉదయాన్నే పరిగెత్తుకు వెళ్లి డాక్టర్ అప్పాయింట్‌మెంట్ కోసం పడిగాపులు కాయాల్సిన పనిలేదు. రిసెప్షనిస్టు దగ్గరికి వెళ్లి మన జబ్బుల వివరాలను అందించి ఫైల్ తీసుకోవలసిన పనిలేదు. ఇప్పుడు ఏఐ డాక్టర్ మీకు అందుబాటులో ఉంది. పేషెంట్ మెడికల్ హిస్టరీని చూసి సమాచారాన్ని క్రాస్ చెక్ చేయటమే కాదు. ప్రీ డయాగ్నసిస్‌కి మిమ్మల్ని సిద్ధం చేస్తుంది. ఆ తర్వాత ఏం చేయాలో చూడటానికి వైద్యుడు సిద్ధంగా ఉంటాడు. ముఖాముఖీగా మీ నేపథ్యాన్ని ఏఐ పూర్తిగా వింటుంది. వేలాది వైద్య అధ్యయనాలు, పరిశోధనల ఆధారంగా పరిస్థితిని బేరీజు వేయగలుగుతుంది. దానికి తగిన విధంగా వైద్య సలహాలను అందించగలుగుతుంది. ఇంత విస్తృతంగా పరిశీలించటం అనేది మామూలు డాక్టర్లకు సాధ్యం కాని పని. మెడికల్ స్క్రీనింగ్ అనేది మరింత అధునాతనంగా మారుతుంది. మీరు ధరించే ఉపకరణాలు (వేరబుల్ డివైజెస్) ద్వారా మీరు తినే ఆహారం, వైటల్ స్టాటిస్టిక్స్ అందిస్తుంది. స్మార్ట్ టాయ్‌లెట్స్ మీ కడుపులో కదలికలను సైతం గుర్తించి సలహాలు ఇవ్వగలుగుతాయి. మీ శరీరం, దాని అవసరాలకు తగ్గట్టుగా మందులు రూపుదిద్దుకుంటాయి.

## ఆఫీసుల్లో ఇలా..

ఏఐ అసిస్టెంట్లు.. సాధారణ మనుషుల మాదిరిగానే అన్నింటినీ అర్థం చేసుకోగల సాఫ్ట్‌వేర్ ఏజీఐ (ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్) వ్యవస్థలుగా రూపుదిద్దుకుంటాయి. ఆఫీసుల్లో పని విధానంలో గణనీయమైన మార్పు వస్తుంది. సమావేశానికి మీరు వచ్చేసరికి మీ ఏఐ సహాయకుడు మీకు అవసరమైన డాక్యుమెంట్లను, స్ప్రెడ్‌షీట్లను మీ ముందు ఉంచుతుంది. సమావేశం అనంతరం తీసుకోవలసిన చర్యలకు సంబంధించిన సలహాలు, సూచనలు అందిస్తుంది. వ్యక్తులు ఎవరైనా ఒత్తిడికి గురైతే ఆ సమాచారం కూడా అందిస్తుంది. విశ్రాంతి సమయం పెరుగుతుంది. ఎక్కువ పనిగంటలతో శ్రమపడటం అలవాటైన వ్యక్తుల్లో కొందరు ఈ కొత్త పని విధానాన్ని అంత త్వరగా జీర్ణించుకోలేకపోవచ్చు. ఇది మానసిక ఆరోగ్య సమస్యలకు కారణం అవుతుందని హెచ్చరికలు చేస్తున్నారు. స్పోర్ట్స్ క్లబ్‌లు, లైవ్ ఎంటర్‌టైన్మెంట్ ప్రదేశాలలో ట్రావెల్ ఏజెంట్ల స్థానంలో ఏఐ వ్యవస్థలు దర్శనమిస్తాయి.

## రైతులకూ మేలు...

పశుసంపద ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, పంటల తీరుతెన్నులను పరిశీలించడం కోసం రేయింబవళ్లు శ్రమపడే రైతుకు ఏఐ సహాయకారిగా నిలుస్తుంది. ఏఐ ఆధారిత టెక్నాలజీ అంటే.. కెమెరాలను, సెన్సర్లను చెట్లకు, ఫెన్స్ పోస్టులను అమర్చటం, అలాగే ఇటినరీ రొబోట్స్ వంటి మొబైల్ మెషినరీ అమర్చడం వల్ల పశువుల సంక్షేమానికి అవసరమైన సమాచారం అందుతుంది. 2025లోనే ఇందుకు సంబంధించిన ప్రయోగాత్మక చర్యలు ప్రారంభమయ్యాయి.



# గోదావరిఖని చౌరస్తాలో మేయర్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో గోదావరి ఖని చౌరస్తాలో బుధవారం ఉదయం నిర్వహించిన హోలీ సంబరాలు అంబరాన్నశీటాయి. ఈ సందర్భశీగా



రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చిన్నా పెద్దా తేడా లేకుండా కొత్తగా ఎన్నికైన పాలకవర్గం ప్రజలతో మమేకమై పని చేస్తుందని అన్నారు. రామగుండం నగరం 2029 నాటికి సకల సౌకర్యాలతో సంపూర్ణశీగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో శాసన సభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పని చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే రూ 800 కోట్లతో నగరంలో అనేక అభివృద్ధి పనులు



చురుగ్గా కొనసాగుతున్నా యని అన్నారు.ప్రజలందరూ



సహకరించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సంబరాలలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, పలువురు కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగు నీటి సరఫరా ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలి



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఆర్జీ వన్ జి.ఎం.తో కలిసి గోదావరి నది వద్ద ఉన్న ఫిల్టర్ బెడ్ ను ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ ఇతర అధికారులు పరిశీలించారు.గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న కార్మిక కుటుంబాల కు రాబోయే వేసవి కాలం దృష్ట్యా త్రాగు నీటి సరఫరా లో ఆటంకం లేకుండా సక్రమంగా జరగడానికి ఏ విధం

## ప్రతి వార్డు అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి... మేయర్ మహంకాళి స్వామి



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

వార్డు అధికారులు భాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ఆదేశించారు. బుధవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో వార్డు అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు , నగర పాలక సంస్థకు మధ్య వార్డు అధికారులు వారధి గా పని చేయాలని అన్నారు. శానిటేషన్ నిర్వహణ, ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. స్వచ్ఛ రామగుండశీ గా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని అన్నారు. ఈ నెల తో ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో ఆస్తి పన్ను వసూళ్లు ఆశించినంతగా లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. మార్చి లోపు వంద శాతం వసూలు చేయాలని ఆదేశించారు. వార్డు అధికారులతో రోజు వారీగా పన్ను వసూళ్ల పురోగతి ని సమీక్షించాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే నీటి బిల్లులు, ట్రేడ్ లైసెన్స్ రుసుము లు కూడా లక్ష్యానికి అనుగుణంగా వసూలు చేయాలని ఆదేశించారు.నగర పాలక సంస్థ ఆదాయాన్ని పెంపొందించే దిశగా ప్రయత్నం చేయాలని అన్నారు.అలాగే కొత్త ఆదాయ మార్గాలు అన్వేషించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.వి.రామన్, అసిస్టెంట్ మునిసిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , జూనియర్ ఆసిస్టెంట్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా రుక్మిణి సమేత శ్రీకృష్ణ కళ్యాణం



కాల్వ శ్రీరాంపూర్ / మార్చి 4 / అక్షరం న్యూస్:

మండల కేంద్రంలోని శ్రీకృష్ణ ఆలయ ఆవరణలో బుధవారం యాదవ కుల బాంధవుల ఆధ్వర్యంలో రుక్మిణి సమేత శ్రీకృష్ణ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు భక్తులు పెద్దసంఖ్యలో హాజరై కళ్యాణాన్ని తిలకించారు ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు మర్రి కుమార్, ప్రధాన అర్చకులు సముద్రాల అనంత శ్రీరాములు,మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, సర్పంచ్ లు బంగారి రమేష్, ఉపసర్పంచ్, గోలి సుధాకర్, తులా మనోహర్ రావు, జిన్న రామచంద్ర రెడ్డి మాజీ సర్పంచులు మాదాసి సతీష్, ఓరుగంటి కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం మండల అధ్యక్షులు సొన్నాయి టెంకం శివరామకృష్ణ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గీస రాజు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎనగంటి రవి, ధ్యాగేటి రామచంద్రం, మరియు మాజీ ఎంపిటిసిలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఎన్టిపిసి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో హోలీ వేడుకలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి, మేడిపల్లి సెంటర్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన హోలీ వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. సంఘ అధ్యక్షులు రావికంటి వరప్రసాద్ నేతృత్వంలో సభ్యులు భారీగా తరలివచ్చి హోలీ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.డీజే సౌండ్స్‌తో నృత్యాలు చేస్తూ, ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. రంగురంగుల నవ్వుల కేరింతలతో మేడిపల్లి సెంటర్ ప్రాంతం మొత్తం పండగ వాతావరణంతో కళకళలాడింది.ఆర్యవైశ్య సంఘం సభ్యుల ఐక్యత, ఆనందోత్సాహాలు వేడుకలకు మరింత శోభ తీసుకొచ్చాయి. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ పాల్గొనడంతో హోలీ సంబరాలు జ్ఞాపకాలుగా నిలిచిపోయేలా ఘనంగా నిర్వహించారు. వేడుకలను విజయవంతం చేసిన సభ్యులకు రావికంటి వరప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అనారోగ్యంతో వ్యక్తి మృతి



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ మార్చి 4(అక్షరం న్యూస్ )

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని మర్రిగూడెం గ్రామానికి చెందిన సువర్ణపాక బుచ్చిరాములు తండ్రి నాగయ్య రాత్రి గుండె నెప్పి రావడంతో నర్సంపేట హాస్పిటల్ లో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం 3:30 గంటల సమయం లో మృతి చెందడని దీంతో వారి కుటుంబ లో విషాద చేయాలు అలుముకున్నాయి (గామస్తులు తెలిపారు

## ఎన్టిపిసి కొత్త సీఎండి ఎంపిక ప్రక్రియ ప్రారంభించిన కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

దేశంలో అతిపెద్ద విద్యుత్ ఉత్పత్తి సంస్థ అయిన ఎన్టిపిసి లిమిటెడ్. కొత్త సీఎండి నియామకానికి కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ చర్యలు ప్రారంభించింది. ఈ పదవికి అర్హుడైన వ్యక్తిని గుర్తించేందుకు ప్రత్యేక శోధన-ఎంపిక సమితిని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే ప్రభుత్వ రంగ సంస్థల అగ్ర నియామకాలకు బాధ్యత వహించే (ప్రభుత్వ రంగ సంస్థల ఎంపిక మండలి) ఈ పదవికి తగిన అభ్యర్థిని ఎంపిక చేయడంలో విజయవంతం కాలేకపోయిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ప్రస్తుత సీఎం ఎండి గురుదీప్ సింగ్ పదవీకాలం ఇప్పటికే ఒక సంవత్సరం పొడిగించారు. ఆయన జూలై 31 వరకు సీఎండీగా కొనసాగుతారు.. కొత్త నియామకం పూర్తయ్యే వరకు సంస్థ కార్యకలాపాలు నిరాటంకంగా సాగేందుకు ఈ చర్య తీసుకున్నారు.ఈ పదవికి అర్హత కలిగిన అభ్యర్థులు మార్చి 28, 2026లోపు దరఖాస్తు చేసుకోవాలని విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆహ్వానించింది. శోధన-ఎంపిక సమితి అభ్యర్థుల అనుభవం, పరిపాలనా సామర్థ్యం, నాయకత్వ లక్షణాలను సమగ్రంగా పరిశీలించి తుది నిర్ణయం తీసుకోనుంది.తాప విద్యుత్, జల విద్యుత్ మరియు పునరుత్పాదక ఇంధన రంగాలలో విస్తృత ప్రాజెక్టులు అమలు చేస్తున్న ఈ సంస్థ దేశ విద్యుత్ రంగంలో కీలక పాత్ర పోషిస్తోంది. పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చడంతో పాటు పరిశుభ్రమైన మరియు స్థిరమైన ఇంధన వనరుల వైపు దేశాన్ని నడిపించడంలో కొత్త నాయకత్వం అత్యంత కీలకంగా భావిస్తున్నారు.సంస్థ విస్తరణ ప్రణాళికలు, పునరుత్పాదక ఇంధన పెట్టుబడులు మరియు భవిష్యత్ ఇంధన భద్రత దృష్ట్యా ఈ నియామకం దేశానికి ముఖ్యమైనదిగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## గ్రామీణ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- 99 రోజుల ప్రభుత్వ కార్యాచరణ అమలుపై ఎంపీడీవోలతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, మార్చి-04 అక్షరం న్యూస్;

గ్రామీణ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో 99 రోజుల ప్రభుత్వ కార్యాచరణ అమలుపై ఎంపీడీవో లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,లి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యచరణను గ్రామ స్థాయిలో కట్టుదిట్టంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ మార్చి 6 నుంచి 16 వరకు పెండింగ్ ఉన్న ఫైల్స్ క్లియర్ చేయాలని అన్నారు. 99 రోజుల కార్యక్రమం సంబంధించి గ్రామస్థాయిలో ఏప్రిల్ 2న సమావేశం నిర్వహించాల్సి ఉంటుందని అంతకంటే ముందే వివిధ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం నుంచి వచ్చే షెడ్యూల్ తూచా తప్పకుండా అమలు చేయాలని, గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం పెంపుదల వంటి వివిధ అంశాలను అనే అధికారులు ఫాలో కావాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఈఓ నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, ఈఈ హౌసింగ్ రాజేశ్వర్, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



పెద్దపల్లి టౌన్ మార్చి 04: అక్షరం న్యూస్

జిల్లా కేంద్రంలోని అమర్‌చంద్ కళ్యాణ మండపంలో నిర్వహించిన పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో 2026-28 రెండేళ్ల కాల పరిమితికి గాను నూతన కార్యవర్గాన్ని బుదవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అసోసియేషన్ అధ్యక్షులుగా మెతుకు తిరుపతి, ఉపాధ్యక్షులుగా నీలం నరేందర్, తాళ్ళ నరేందర్, ప్రధాన కార్యదర్శిగా సట్టు కనకయ్య, ఆర్థిక కార్యదర్శిగా కర్రె ప్రవీణ్, ప్రచార కార్యదర్శిగా అలుగం కనకయ్య, అధ్యక్షులుగా వాలుక హనుమంతు, సలహాదారుగా చాట్ల ఆగయ్య, కార్యవర్గ సభ్యులుగా ఒల్లే శ్రీనివాస్ యాదవ్,రామగిరి స్వామి, వడ్డేపల్లి రాజేషం, కర్నె రాజు, సుంకే నర్సింగంలు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మెతుకు తిరుపతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. పెద్దపల్లిలో నివాసం ఉంటున్న ఉపాధ్యాయులందరినీ ఒక్క తాటిపైకి తెచ్చి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన ప్రకటించారు. ఈ ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించిన ఎన్నికల అధికారి హనుమంత్ కు, సహకరించిన పెద్దలకు, కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి పలువురు ఉపాధ్యాయులు పూలమాలలు వెసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జామియా మస్జిద్ నందు నిరంతర సేవలందిస్తున్న జామియా మస్జిద్ యువత


- జామియా మస్జిద్ యూత్ సేవలను కొనియాడుతున్న ప్రముఖులు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మార్చ్ 04 ;

రంజాన్ మాసం ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి ముస్లింలు అందరికీ అత్యంత పవిత్రమైనది.ఈ రంజాన్ మాసం చంద్రుడి దశలపై ఆధారపడి రంజాన్ తేదీలు మారుతూ వస్తుంటాయి. ఇస్లామిక్ క్యాలెండర్ లో 9వ నెల అత్యంత పవిత్రమైన రంజాన్ మాసంగా జరుపుకుంటారు.ఈ మాసంలో ఉపవాసాలు,ప్రార్ధనలు, దానధర్మాలతో నెల రోజులపాటు నియమనిష్ఠలతో గడిపిన ముస్లింలు ఇక రంజాన్ పర్వదినాన్ని వేడుకగా జరుపుకుంటారు. ఇందులో భాగంగానే కొత్తగూడెం పట్టణ రైల్వే స్టేషన్ సమీపంలోని జామియా మస్జిద్ నందు వందల మంది ముస్లిం లు పవిత్ర రంజాన్ మాస ఉపవాసాలను పవిత్రంగా ఆచరిస్తారు. ఇక్కడి జామియా మస్జిద్ కొత్తగూడెం నియోజకవర్గం నలుమూలల నుంచి ముస్లిం లు ఉపవాస దీక్ష విరమణ (ఇఫ్తార్) ను పాటించేందుకు వస్తుంటారు. ఇక్కడికి వచ్చే రోజే దార్లను ఇఫ్తార్ ను అందించేందుకు జామియా మస్జిద్ యువత అన్ని ఏర్పాట్లు దగ్గరుండి చూసుకుంటారు. ఇఫ్తార్ సమయంలో కావలసిన అన్ని సదుపాయాలను వారు దగ్గరుండి చూసుకుంటారు. వీరు రోజా ను పాటిస్తూ, ఇతర రోజే దార్లకు వీరు అందించే సేవలను పలువురు ప్రముఖులు కొనియాడు తున్నారు. ముఖ్యంగా రంజాన్ మాసంలో మాత్రమే జామియా మస్జిద్ నందు తయారయ్యే" గంజి " నీ ఆస్వాదించేందుకు వందల్లో ఇక్కడికి వచ్చి గంజి నీ సేవిస్తుంటారు. "ఏ వ్యక్తి సంపూర్ణ విశ్వాసం మరియు పరలోక ప్రతిఫలాపేక్షతో రమజాను ఉపవాసాలు పాటిస్తాడో అతని పూర్వపు పాపాలు మన్నించబడతాయి. (బుఖారి 38, ముస్లిం 760)"ఆదము కుమారుడు చేసే ప్రతీ సత్కార్యానికి రెట్టింపు పుణ్యం ఉంటుంది. అల్లాహ్ చెప్పాడు: "కాని ఉపవాసం, అది నా కొరకు కాబట్టి నేనే స్వయంగా దాని ఫలితమిస్తాను". (ముస్లిం 1151)"

## దొంగతుర్తి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



పెద్దపల్లి ప్రతినిధి మార్చి- 4 అక్షరం న్యూస్;

ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు జాతర ఉత్సవాలకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకుడు తమ్మడబోయిన ఓదెలు యాదవ్ పాల్గొన్నారు. అలాగే ధర్మారం మండలం కాంగ్రెస్ నాయకులు, దొంగతుర్తి గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా గ్రామంలో జాతర ఉత్సవాలు భక్తుల రద్దీ మధ్య ఘనంగా కొనసాగుతున్నాయి.

## యువత ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రత్యేక చర్యలు

- ..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- మార్చి 31 నాటికి రాఘవపూర్ లో నిర్మించిన స్త్రీ భవనాన్ని ప్రారంభించాలి
- మంథని లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్



మంథని, ప్రతినిధి మార్చి- 04 అక్షరం న్యూస్;

యువత ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.

బుధవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మంథని పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. మంథనిలోని గంగపురి ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని, గౌతమి నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను, టాస్క్ భవనాన్ని కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,లి ప్రభుత్వ 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ లో భాగంగా టీజిఐఐసి సంస్థ ఆధ్వర్యంలో గార్మెట్ యూనిట్ల ఏర్పాటు చేసేందుకు వీలుగా 2 ఎకరాలు కేటాయించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. టాస్క్ సెంటర్ ద్వారా యువత మంచి శిక్షణ అందించేందుకు వీలుగా మంథని లో సెంటర్ ఏర్పాటు చేశామని, అవసరమైన పక్షంలో మరో భవనానికి కూడా విస్తరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.అనంతరం పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామంలో నిర్మిస్తున్న స్త్రీ భవనంలి పనులను కలెక్టర్ పరిశీలించి పెండింగ్ ఉన్న చిన్న చిన్న పనులు పూర్తిచేసి మార్చి 31 నాటికి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆర్డీవో సురేష్, తహసిల్దార్ ఆరిఫోద్దీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హత గల ప్రతి విద్యార్థి ఉన్నత విద్య కొనసాగించాలి

- .... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రవేశాల పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి మార్చి- 04 అక్షరం న్యూస్;

ఇంటర్ ఉత్తీర్ణత సాధించి అర్హత గల ప్రతి విద్యార్థి ఉన్నత విద్య కొనసాగించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.బుధవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల పెద్దకాల్వలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాల పోస్టర్ ను ఆవిష్కరించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,లి ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు సమీప ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు పొందాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల పెద్దపల్లిలో నాణ్యమైన విద్య అందించే అనుభవజ్ఞులైన అధ్యాపకులు, విద్యార్థులకు స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి పథకాలు, నైపుణ్యాల ఆధారిత కోర్సులు వంటి సౌకర్యాలు విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రతి అర్హత గల విద్యార్థి ఉన్నత విద్యలో కొనసాగాలని విద్యార్థులకు సూచించారు.జిల్లావ్యాప్తంగా డిగ్రీ కళాశాల ప్రవేశాల ప్రచార కార్యక్రమాలు కౌన్సిలింగ్ సమావేశాలు, ప్రచార పత్రాల పంపిణీ కొనసాగించాలని కలెక్టర్ ప్రిన్సిపల్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. లక్ష్మి నర్సయ్య అధ్యాపకులు డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ పురుషోత్తం, డాక్టర్ మారుతి, మురళి, డాక్టర్ షకుర్, డాక్టర్ నారాయణ , తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ కాలనీలో బజరంగ్ యూత్ హోలీ వేడుకలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 4 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

అన్నపూర్ణ కాలనీ శాఖ ఆధ్వర్యంలో బ ం ద ్ వా ర ం భజరంగ్ యూత్ -- హిందూవాహిని సంస్థ నిర్వహించిన హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. రంగుల పండుగ సందర్భంగా కాలనీ యువత, మహిళలు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొని పరస్పరం రంగులు చల్లుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ -- ఎన్టీపీసీ మండల అధ్యక్షుడు మిట్టపెల్లి సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, యువతతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హోలీ పండుగ ఐక్యతకు, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో సఖ్యత, సామరస్యాలు పెంపొందేలా ఇలాంటి వేడుకలు దోహదపడతాయని తెలిపారువేడుకల సందర్భంగా "జై శ్రీరామ్ -- జై జై శ్రీరామ్ -- భారత్ మాత కీ జై" నినాదాలతో కాలనీ ప్రాంగణం మార్మోగింది. కార్యక్రమం శాంతియుతంగా, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్



పెద్దపల్లి టౌన్ మార్చి 04 అక్షరం న్యూస్

ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామంలోని శ్రీ లక్ష్మి గోదా సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి రథోత్సవంలో భాగంగా ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన చైర్మన్ మల్లన్న కు ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం దొంగతుర్తి గ్రామ సర్పంచ్ కొడారి మంగ హనుమాన్ ఆధ్వర్యంలో చైర్మన్ మల్లన్న మల్లేశ్వరి దంపతుకు స్వామివారి మెమొంటో ప్రధానం చేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు

## పోచమ్మ గుడి వద్ద సెల్ టవర్ నిర్మాణం వద్దు

- గ్రామ సభలో గ్రామస్థుల తీర్మానం.



పెద్దపల్లి రూరల్ మార్చి శీ4: అక్షరం న్యూస్

పోచమ్మ గుడి వద్ద గ్రామ పంచాయితీకి సమాచారం లేకుండా పోచమ్మ గుడి వద్ద నిర్మాణం చేపట్టిన సెల్ టవర్ పనులు నిలిపివేయాలని పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామస్థులు ఏకగ్రీవంగా తీర్మానించారు. గ్రామ పంచాయితీ ఆవరణలో బుధవారం సర్పంచ్ మేకల రోజారాణి విజయ్ కుమార్ అధ్యక్షతన ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. పోచమ్మ గుడి ముందు సెల్ టవర్ నిర్మాణ పనులు చేస్తుండగా గ్రామస్థులు పంచాయితీ పాలకవర్గం ఆద్వర్యంలో పనులు నిలిపివేయించారు. గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా సెల్ టవర్ నిర్మాణం చేయవద్దని, అవసరమైతే ప్రజలకు ఇబ్బందులు లేకుండా వేరే ప్రాంతంలో సెల్ టవర్ నిర్మాణం చేపట్టుకుంటే అభ్యంతరం లేదని గ్రామసభలో ప్రజలు, పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించారు. గ్రామసభ తీర్మానాన్ని జిల్లా కలెక్టర్ కు సమర్పించాలని ప్రజలు పంచాయితీ కార్యదర్శికి సూచించారు. ఒకవేళ సెల్ టవర్ నిర్మాణ పనులు అక్రమ మార్గంలో కొనసాగిస్తే పెద్దపల్లి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని పలువురు గ్రామస్థులు తెలిపారు. సమావేశంలో ఉప సర్పంచ్ జంగిలి శేఖర్, పంచాయితీ కార్యదర్శి ఝాన్సీ, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి

- ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి ప్రతినిధి , మార్చి- 4 అక్షరం న్యూస్;

జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు జాతీయ కుటుంబ ప్రయో జనం పథకం (N F BS ) నో అర్హులైన వారు పంచాయతీ కార్యదర్శి, ఎంపిడిఓ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం లేదా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. బి.పి.ఎల్ కుటుంబాలలో కుటుంబాన్ని పోషించే ప్రధాన వ్యక్తి 18 నుంచి 60 సంవత్సరాల వయసు గలవారు మరణిస్తే వారు కుటుంబానికి ఈ పథకం కింద 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. ఈ పథకానికి సంబంధించి మరణించిన వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఎటువంటి ఇతర ఆర్థిక సహాయాలు అందకుండా ఉండాలని , అప్పుడే ఈ పథకం అమలు అవుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యార్థులకు పుస్తక సామాగ్రి పంపిణీ చేసిన లయన్ తాటిపాముల రమేష్....




జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పాలకుర్తి మండలం కన్నాల గ్రామంలోని జిల్లా పరిషత్. హైస్కూల్ లో 9.10 వ తరగతి విద్యార్థులకు లయన్స్ క్లబ్ మెంబర్ తాటిపాముల రమేష్ పరీక్ష ప్యాడ్లు.. వాటర్ బాటిళ్లు. పెన్నులు. పెన్సిల్లు పంపిణీ చేశారు. కన్నాల గ్రామానికి చెందిన లయన్ తాటిపాముల రమేష్ 54 వ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు పరీక్షలకు అవసరమయ్యే సామాగ్రిని అందించి ప్రోత్సహించారు. సామాజిక స్వచ్ఛంద సేవకులు డాక్టర్ దేవి లక్ష్మీ నరసయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు దశ నిర్దేశం చేసి పరీక్షలు రాసేటప్పుడు తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు వేసవి కాలంలో డీ హైడ్రేషన్ కాకుండా మీరు ఎక్కువ తీసుకోవాలని తెలియజేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో హెచ్ఎం కమలాకర్.. రఘునందన్ రావు.. ఉపాధ్యాయుళులు. వార్డ్ మెంబర్ సిరిపురం శ్రీధర్. సదాశివ ఫౌండేషన్ పాలకుర్తి మండల అధ్యక్షులు భీమనపల్లి పృథ్వీరాజ్. తాటిపాముల తిరుపతి.. తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్పంచ్‌ల సమావేశం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చ్ -04(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు చిగురు నరేష్ ఆధ్వర్యంలో మండలం లోని అన్ని గ్రామాలలో నీ సర్పంచ్ లు సమావేశం ఏర్పటు చేసుకున్నారు. జరిగిన సమావేశంలో గ్రామాల అభివృద్ధి, గ్రామ సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలుపై చర్చించారు. సర్పంచుల మధ్య ఐక్యత, మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సర్పంచుల సమస్యలను పరిష్కరించడంపై ప్రధానంగా దృష్టి సారించిన్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమం లో మండలం లోని అన్ని గ్రామ ల సర్పంచ్ లు పాల్గొన్నారు

## రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలనీ బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతిపత్రం

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చ్ -04(అక్షరం న్యూస్ )





పెండింగ్‌లో ఉన్న రైతు భరోసా నిధులను ఎకరానికి రూ.15,000 వేల చొప్పున రెండు పంటలకు తక్షణమే విడుదల చేయాలని, రుణమాఫీని పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ముస్తాబాద్ మండల బీజేపీ మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు తహసీల్దార్ కార్యాలయం కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సకాలంలో సాయం అందకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా రైతు భరోసా పథకం ప్రవేశపెట్టినప్పటికీ, అమలులో చిత్తశుద్ధి కనపరచడం లేదని అన్నారు అంతేకాకుండా ముస్తాబాద్ మండలనికి మల్లన్న సాగర్ 12ప్యాకేజీ కెనాల్ ద్వారా సాగు నీటి నీ అందిస్తూ పెండింగ్ లో ఉన్న కెనాల్ మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేసారు.రైతు భరోసా ఎన్నికలప్పుడు వేయడం ఎన్నికలు అయిపోయాక భరోసా ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. యాసంగి సీజన్ మొదలై రెండు నెలలు గడుస్తున్నా.. రైతు భరోసాపై సర్కారు రేపు, మాపు అంటూ కాల యాపన చేస్తోందని మండిపడ్డారురైతుభరోసా నిధుల కోసం రాష్ట్రంలోని లక్షల మంది రైతులు ఎదురు చూస్తున్నారు’ అని పేర్కొన్నారు. తక్షణం రెండు విడతల రైతుభరోసా నిధులు చెల్లించాలని డిమాండ్ చేశారులేని పక్షంలో రానున్న రోజుల్లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి , జిల్లా కౌన్సిల్ నెంబర్ మెరుగు అంజాగౌడ్, మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ,ఆవునూర్ సర్పంచ్ నక్కదాసరి రవిందర్ ,ఉపసర్పంచ్ దగ్గు భవిత-నవీన్,శక్తి కేంద్ర ఇంచార్జులు మెంగని మహేందర్,వరి వెంకటేష్, కటకం మహేష్,మండల ఉపాధ్యక్షులు చికోటి మహేష్, కాసోడి రమేష్,చిట్టినేని శ్రీనివాస్ రావు, బాధ నరేష్,చిగురు వెంకన్న,రవి,సర్దాని, పొన్నాల సత్యం రెడ్డి,నందం,కనకయ్య,తిరుపతి,పేద్దూరి శ్రావణ్,నర్ర ప్రశాంత్,గుడికందుల మహేందర్ రెడ్డి , గూడ బాల్ రెడ్డి,ఆకాష్, గూడ మహేందర్, వెంకటేష్,సోషల్ మీడియా కో కన్వీనర్ దాన్యవ్ కుమార్లు పాల్గొన్నారు.

## రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో సైబర్ జాగృతి కార్యక్రమాలు

- **“సైబర్ మోసాలకు చెక్... అప్రమత్తతే రక్షణ”**

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌ల పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాల నివారణ కోసం సైబర్ జాగృతి దివస్ సందర్భంగా మార్చి నెల మొదటి బుధవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.డిజిటల్ యుగంలో వేగంగా పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో ప్రజల్లో అప్రమత్తత పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పోలీసు అధికారులు తెలిపారు.సైబర్ మోసాలు,ఫిషింగ్ కాల్స్,ఓటీపీ పంచుకోవడం వల్ల కలిగే ప్రమాదాలు, నకిలీ లింకులు, సోషల్ మీడియా మోసాల గురించి పాల్గొన్న వారికి సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ, తెలియని నంబర్ల నుండి వచ్చే కాల్స్, అనుమానాస్పద లింకులు, ఆకర్షణీయమైన ఆన్‌లైన్ ఆఫర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు,ఓటీపీలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ తెలియజేయరాదని స్పష్టం చేశారు.సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సైబర్ భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అని,ప్రజల సహకారంతోనే సైబర్ నేరాలను సమర్థవంతంగా అరికట్టగలమని అధికారులు పేర్కొన్నారు. గా కృషి చేయాలనే ఆలోచన తో సింగరేణి ఆర్జీ వన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ తో కలిసి బుధవారం గోదావరి నది వద్ద ఉన్న ఫిల్టర్ బెడ్ ను మరియు నది లో నీటి ప్రవాహాన్ని ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మడ్డి ఎల్లా గౌడ్ అధికారులు పర్యవేక్షించారు.





# ఘనంగా లైన్మెన్ దినోత్సవం

కరీంనగర్/చిగురుమామిడి/మార్చ్ 04(అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి సెక్షన్ కార్యాలయంలో లైన్ మెన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జూనియర్ లైన్మెన్, అసిస్టెంట్ లైన్మెన్, లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్ లకీ శుభాకాంక్షలు తెలియజేసి, లైన్మెన్ దివాస్ సందర్భంగా, సిబ్బందికి ఏ డి నరేందర్ ప్రశంస పత్రాలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏడి నరేందర్ మాట్లాడుతూ లైన్మెన్ లు విధిని అత్యంత ప్రతిభావంతంగా నిర్వర్తిస్తున్నారని తెలిపారు. అలాగే, విధి నిర్వహణలో సేఫ్టీ జాగ్రత్తలను పాటించవలసిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ అన్వేష్, సబ్ ఇంజనీర్ హరీష్, సౌమ్య,లైన్ ఇన్స్పెక్టర్ రాములు, ఎల్లయ్య, లైన్మెన్ దుర్గా రాంప్రసాద్, బండి రాజయ్య, చంద్రమౌళి, మల్లేశం, శ్రీకాంత్, అసిస్టెంట్ లైన్మెన్ మహేష్, విజయేందర్, శివ, రవి నాయక్, జూనియర్ లైన్మెన్ రమేష్, వి డబ్ల్యా బాబు, చరణ్, అశోక్ రెడ్డి, సుధాకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





## ఎన్టిపిసి టౌన్షిప్ స్పందన అధికారుల క్లబ్లో ఘనంగా హోలీ సంబరాలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి టౌన్షిప్ లోని స్పందన రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో బుధవారం హోలీ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు అధికారుల కుటుంబాలు పెద్ద ఎత్తున పాల్గొని జిల్లా పాపలతో రంగుల జల్లుకుని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమానికి రామగుండం ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చంద్రకుమార్ సమంత ఏజీఎం హెచ్ఆర్ విజయ్ కుమార్ సిగ్దర్ అధికారుల సంఘం అధ్యక్షులు మహేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఏకధాటిగా ఈ హోలీ రంగేళి కొనసాగింది డీజే పాటలతో డాన్సులతో దద్దరిల్లింది. మహిళలు కూడా రంగులు చూసుకొని ఆనందంగా ఒకరినొకరు అభినందించుకున్న ఈ శుభాకాంక్షలు తెలిపారు








## పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సభ


కరీంనగర్ చిగురుమామిడి మార్చ్ 4 (అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వార్షిక పరీక్షలు రాయబోయే విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ 5సంవత్సరాలు ఉపాధ్యాయులతో,తోటి విద్యార్థులతో అనుబంధం,తమ అనుభవాలను విద్యార్థులు పంచుకున్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యార్థులు నెల రోజులు మొబైల్ ,సోషల్ మీడియా వాడవద్దని ఇచ్చిన సమయంలో పరీక్షలు పూర్తిగా రాయడం ప్రాక్టీస్ చేసుకోవాలని పరీక్ష కేంద్రానికి గంట ముందు చేరుకోవాలని చెప్పారు.ఆరోగ్యంగా ఉండి పరీక్షలు మంచిగా రాసి మంచి మార్కులు తెచ్చుకొని తల్లిదండ్రులకు,గురువులకు,ఊరికి మంచి పేరు తేవాలని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.పదో తరగతి విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందిస్తూ,వారు భవిష్యత్తులో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ సన్మానం చేస్తారు.విద్యార్థులు తమ అనుభవాలను, ఉపాధ్యాయుల కృషిని,స్నేహితులతో గడిపిన క్షణాలను గుర్తుచేసుకుంటూ



భావోద్వేగానికి లోనయ్యారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,గ్రామస్తులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎక్కువ వాల్యూమ్‌తో సంగీతం వింటున్నారా..? అయితే జాగ్రత్త..!



అధిక శాతం మంది ఎక్కువ శబ్దంతో సంగీతాన్ని వింటూ ఉంటారు. అలాగే శుభ కార్యాల్లో ఎక్కువ శబ్దంతో పాటలు వింటూ డ్యాన్స్ చేస్తూ ఉంటారు. అయితే ఇలా భారీ శబ్దాలతో సంగీతం వినడం హానికరమని నిపుణులు చెబుతున్నారు. అధిక శబ్దాలతో సంగీతం వినడం వల్ల చిన్న వయస్సులోనే తిరిగి సరిచేయలేని వినికిడి నష్టం కలుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎక్కువ శబ్దంతో సంగీతం వినడం వల్ల వినికిడి శక్తి తగ్గడం నెమ్మదిగా ప్రారంభమవుతుంది. దీనిని ప్రారంభ దశలో చాలా మంది గుర్తించలేరు. అయితే ఈ నష్టం తిరిగి సరిచేయలేనిదని కనుక ముందు జాగ్రత్త అవసరమని నిపుణులు తెలియజేస్తున్నారు. వినికిడి నష్టం కలగకుండా ఉండాలంటే హెడ్ ఫోన్ వంటి వ్యక్తిగత ఆడియో పరికరాలను 60 శాతం కంటే తక్కువ వాల్యూమ్ తో ఉపయోగించాలి.

### విరామం తీసుకోవడం ముఖ్యం..

అలాగే ఒక గంట ఉపయోగించిన తరువాత విరామం తీసుకోవడం కూడా చాలా ముఖ్యం. ఎంత ఎక్కువ శబ్దంతో సంగీతాన్ని వింటే తీసుకునే విరామ సమయం కూడా అంతే ఎక్కువగా ఉండాలని అప్పుడే వినికిడి నష్టం తగ్గుతుందని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా యువత అధిక శబ్దంతో సంగీతాన్ని వింటూ ఉంటారని దీని వల్ల వినికిడి నష్టం ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుందని వినికిడి నష్టం పట్ల జాగ్రత్తగా ఉండాలని నిపుణులు తెలియజేస్తున్నారు. ముఖ్యంగా పిల్లల్లో వినికిడికి సంబంధించిన పరీక్షలు చేయిస్తూ ఉండాలని ముందస్తుగా గుర్తించడం వల్ల చికిత్స అందించడం సులభం అవుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. అలాగే నవజాత శిశువుల్లో వినికిడి లోపాలను గుర్తించడం కూడా చాలా ముఖ్యమని తీవ్రమైన వినికిడి లోపం ఉన్న శిశువులకు కోక్లియర్ ఇంప్లాట్ ద్వారా తిరిగి వినగలిగేలా చేయవచ్చని అలాగే ఆడిటరీ బ్రెయిన్ స్టెమ్ ఇంప్లాట్ వంటి ఆధునిక సాంకేతికతను ఉపయోగించి వినికిడిని పునరుద్దరించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

### చిన్నారుల్లో అయితే..

అలాగే చిన్నారుల్లో వినికిడి లోపాలను ముందుగానే గుర్తించి సమయానికి తగిన చికిత్స అందించడం వల్ల వారిలో మాట, భాష, అభ్యాస సామర్థ్యాలు సంపూర్ణంగా అభివృద్ధి చెందుతాయని నిపుణులు పేర్కొంటున్నారు. ఒకవేళ వారిలో వినికిడి లోపాన్ని గుర్తించకపోతే వారిలో సంభాషణ నైపుణ్యాలు, విద్యాపురోగతి, మానసిక, సామాజిక అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తక్కువ శబ్దంతో సంగీతాన్ని విని ఆనందించాలని, భారీ శబ్దంతో సంగీతాన్ని వినడం హానికరమని, అలాగే ప్రతి ఒక్కరు వినికిడి లోపంపై అవగాహన కలిగి ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

# కొలెస్ట్రాల్ స్థాయిలు అధికంగా ఉన్నవారు తీసుకోవాల్సిన ఆహారాలు ఇవే..


శరీరంలో కాలేయం సహజంగానే కొలెస్ట్రాల్ ను తయారు చేస్తుంది. కానీ శాచురేటెడ్ ఫ్యాట్స్ ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగడం ప్రారంభమైనప్పుడు వైద్యులు మొదటిగా మందులను సూచిస్తారు. దీని వల్ల రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. అయితే మందులు తీసుకోవడం మాత్రమే సరైన పరిష్కారం కాదని ఆహారంలో మార్పులు చేసుకోవడం వల్ల కూడా రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను సహజంగానే తగ్గించుకోవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. చెడు కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడే వారు ఆహారంలో ఎటువంటి మార్పులు చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.

### ఫైబర్ ఉన్న ఆహారాలు..

చెడు కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడే వారు ఫైబర్ ఎక్కువగా ఉన్న ఆహారాలను తీసుకోవాలి. ముఖ్యంగా కరిగే ఫైబర్ ను తీసుకోవాలి. ఇది పేగుల్లో జెల్‌లాంటి పదార్థాన్ని తయారు చేసి బైల్ ఆమ్లాలను కట్టిపడేస్తుంది. బైల్ ఆమ్లాలు కొలెస్ట్రాల్ తో తయారవుతాయి. దీంతో శరీరం మరిన్ని బైల్ ఆమ్లాలను తయారు చేయడానికి రక్తంలో ఉన్న చెడు కొలెస్ట్రాల్ ను ఉపయోగిస్తుంది. ఓట్స్, బార్లీ, బీన్స్, పెసర్లు వంటి ఆహారాలను తీసుకోవడం ద్వారా చెడు కొలెస్ట్రాల్ 5 నుండి 10 శాతం వరకు తగ్గుతుంది. మొక్కల్లో సహజంగా ఉండే కొలెస్ట్రాల్ లాంటి పదార్థాలు స్టెరాల్స్, స్టానాల్స్ ఉండే ఆహారాలను తీసుకోవాలి. కూరగాయలు, పండ్లల్లో ఇవి ఎక్కువగా ఉంటాయి. ఇవి ఆహారంలో కొలెస్ట్రాల్ శోషణను తగ్గిస్తాయి. రోజుకు 3 గ్రాముల వరకు వీటిని తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ 6 నుండి 12 శాతం వరకు తగ్గుతుంది.

### ఆలివ్ ఆయిల్, నట్స్, గింజలు..

శాచురేటెడ్ ఫ్యాట్ ఎక్కువగా ఉన్న మాంసాహార ప్రోటీన్లకు బదులు తక్కువ కొవ్వు ప్రోటీన్లు ఉండే సోయా వంటి ఆహారాలను తీసుకోవాలి. రోజుకు 25 గ్రాముల సోయా ప్రోటీన్ ను తీసుకోవడం వల్ల రాణూ 3-4 శాతం



వరకు తగ్గే అవకాశాలు ఉన్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆహారంలో ఎక్కువగా అన్‌శాచురేటెడ్ ఫ్యాట్స్ ఉండే ఆహారాలను తీసుకోవాలి. ఆలివ్ ఆయిల్, నట్స్, గింజలు, అవకాడో వంటి ఆహారాలను తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. ఇటువంటి ఆహారాలను తీసుకోవడం వల్ల సహజంగానే రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించుకోవచ్చని వీటిని తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు మొత్తం శరీర ఆరోగ్యం మెరుగుపడుతుందని వైద్యులు తెలియజేస్తున్నారు.

# చమురు సంక్షోభం ముంగిట భారత్.. 40-50 రోజులకు సరిపడానే నిల్వలు!


న్యూఢిల్లీ, మార్చి 4: అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం.. భారత్‌ను చమురు సంక్షోభంలోకి నెడుతున్నది. దేశీయ ఇంధన అవసరాలు దాదాపు 88 శాతం దిగుమతుల ద్వారానే తీరుతుండగా.. ఇందులో మెజారిటీ భాగం గల్ఫ్ దేశాల నుంచే వస్తున్నది. అయితే అమెరికాకు అండగా ఉంటున్నాయన్న కారణంతో యూఏఈ, ఖతార్, కువైట్, బహ్రెయిన్, ఇరాక్, జోర్డాన్, సౌదీ అరేబియా దేశాలనూ లక్ష్యంగా చేసుకుని ఇరాన్ దాడులకు దిగుతున్నది. ఇప్పటికే తమ అధీనంలోని హోర్ముజ్ జలసంధిని మూసేసింది. దీంతో భారత్ సహా చాలా దేశాలకు ముడి చమురు, ఎల్ఎన్‌జీ సరఫరాకు పెద్ద అంతరాయం ఏర్పడింది. ప్రస్తుతం 700 ట్యాంకర్లు జలసంధికి ఇరువైపులా ఆగిపోయాయంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.

6-8 వారాలకే..

దేశంలోని ముడి చమురు, శుద్ధి చేసిన పెట్రో ఉత్పత్తుల నిల్వలన్నింటిని కలిపినా 6-8 వారాల అవసరాలకే సరిపోతాయని కేంద్ర ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తున్నది. స్టోరేజీ ట్యాంకుల్లో, పైప్‌లైన్లలో, నౌకల్లోగల ముడి చమురు 25 రోజుల దేశీయ అవసరాలకు సరిపోతుందని కేంద్ర చమురు మంత్రిత్వ శాఖకు చెందిన ఉన్నతాధికారి ఒకరు చెప్తున్నారు. ఇక రిఫైనరీలు, డిపాజిట్లు, పైప్‌లైన్లు, ఇతర స్టోరేజీ సదుపాయాల్లో ఉన్న శుద్ధిచేసిన పెట్రోల్, డీజిల్, ఏటీఎఫ్ ఇంధనాలు మరో 25 రోజుల దేశీయ అవసరాలకు సరిపోతాయన్నారు. దీంతో యుద్ధం కొనసాగితే పరిస్థితి ఏంటన్న ఆందోళనలు కలుగుతున్నాయి. భారత్‌లో మంగళూరు, పాడూరు, విశాఖపట్నం తదితర ప్రాంతాల్లో వ్యూహాత్మక పెట్రో రిజర్వులున్నాయి. వీటిలో దాదాపు 100 మిలియన్ బ్యారెళ్ల చమురు నిల్వలు చేసుకోవచ్చు. కాగా, గంటగంటకూ పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపై ఆరా తీస్తున్నట్టు మోదీ సర్కార్ చెప్తున్నది. అయితే చమురు నిల్వలు అడుగంటితే దేశ ఆర్థిక వ్యవస్థకు సంక్షోభమేనన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయిప్పుడు. మరోవైపు అమెరికా, రష్యా, పశ్చిమాఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల నుంచి చమురు దిగుమతులపై కేంద్రం దృష్టి పెడుతున్నది.

మళ్లీ రష్యా ఆయిల్ కొనుగోళ్లు?

యుద్ధం నేపథ్యంలో హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేసింది. దీంతో గల్ఫ్ దేశాల నుంచి భారత్ సహా ఇతర దేశాలకు జరుగుతున్న సరుకు రవాణా ముఖ్యంగా ముడి చమురు సరఫరా ఆగిపోయినట్టైంది.




ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న చమురు సరఫరాలో 20 శాతం ఈ మార్గం గుండానే నడుస్తున్నది. భారత్‌కు దాదాపు 50 శాతం క్రూడ్, 54 శాతం గ్యాస్ కూడా హొర్ముజ్ ద్వారానే వస్తున్నది. కానీ ఈ జలసంధి అధిక భాగం.. ఇరాన్ అధీనంలోనే ఉండటంతో దాన్నిప్పుడు ఆ దేశం మూసేసింది. ఇది భారత్‌పై తీవ్ర ప్రభావాన్నే చూపుతున్నది. అయితే అమెరికా ట్రేడ్ డీల్ ఒత్తిళ్లతో రష్యా నుంచి క్రూడాయిల్ దిగుమతులను తగ్గించుకున్న భారత్.. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా మళ్లీ రష్యన్ క్రూడ్‌ను కొనేందుకు వెళ్లవచ్చన్న అంచనాలున్నాయి.

ఆగిన ఖతార్ ఎల్ఎన్‌జీ

భారతీయ సహజ వాయువు దిగుమతుల్లో ఖతార్‌దే అగ్రభాగం. అయితే ఇరాన్ డ్రోన్ దాడుల దృష్ట్యా గ్యాస్ ఉత్పత్తిని ఆపేసినట్టు ఖతార్ ప్రకటించింది. దీంతో భారత్‌కు వచ్చే గ్యాస్ సరఫరాలో 40 శాతం వరకు తగ్గిపోయినట్టేనని సంబంధిత వర్గాలు చెప్తున్నాయి. ఏటా భారత్‌కు విదేశాల నుంచి వస్తున్న ద్రవరూప సహజ వాయువు (ఎల్ఎన్‌జీ)లో దాదాపు 27 మిలియన్ టన్నులు ఖతార్ నుంచే వస్తున్నది. ఇది మొత్తం దేశానికయ్యే సరఫరాలో 40 శాతానికి సమానం. ఇక దేశీయంగా విద్యుదుత్పత్తి, ఎరువుల తయారీ, సీఎన్‌జీ పంపిణీ, వంటగ్యాస్ నెట్‌వర్క్‌లకు ఎల్ఎన్‌జీ కీలకం. దీంతో ఈ రంగాలకు ఇబ్బందులు తప్పేట్లు లేవు. ఖతార్ నిర్ణయం భారత్ సహా, ఇతర ఆసియా దేశాలనూ ప్రభావితం చేయనున్నది.

2024-25లో 137 బిలియన్ డాలర్ల విలువైన ముడి చమురును దిగుమతి చేసుకున్న భారత్.

గత ఏడాది ఏప్రిల్ మొదలు.. ఈ ఏడాది జనవరిదాకా 100.4 బిలియన్ డాలర్ల విలువైన 206.3 మిలియన్ టన్నుల క్రూడాయిల్ భారత్‌కు దిగుమతి.

చమురు శుద్ధి ఉత్పత్తుల ఎగుమతిలో అతిపెద్ద దేశాల్లో ఒకటిగా భారత్. 2024-25లో 23.7 మిలియన్ టన్నుల పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతి.

నిరుడు ఏప్రిల్ నుంచి ఈ జనవరి వరకు 53.3 మిలియన్ టన్నుల రిఫైన్డ్ పెట్రో ఉత్పత్తుల్ని ఎగుమతి చేసిన భారత్.

ముడి చమురు దిగుమతుల్లో ప్రపంచంలో భారత్‌ది మూడో స్థానం. రిఫైనరీలో నాల్గో స్థానం. పెట్రో ఉత్పత్తుల ఎగుమతిలో ఐదో స్థానంగా ఉన్నది.

వృద్ధికి వార్ దెబ్బ

09

భారత జీడీపీ వృద్ధికి.. పశ్చిమాసియా ఉద్రిక్తతలు అడ్డంకిగా మారుతున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం నేపథ్యంలో దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం గట్టిగానే ఉంటుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ఫిచ్ గ్రూప్‌నకు చెందిన బీఎంఐ.. మంగళవారం ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చింది. యుద్ధం నేపథ్యంలో పెరిగే చమురు ధర.. భారత్ జీడీపీని అంతకంతకూ తగ్గించే ప్రమాదం ఉన్నదని హెచ్చరించింది. గల్ఫ్ దేశాల్లో కమ్ముకున్న యుద్ధ మేఘాలు.. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల్ని ఎగదోస్తున్నాయి. ఇప్పటికే బ్యారెల్ క్రూడాయిల్ ధర 80 డాలర్లను దాటేసింది. ఈ నేపథ్యంలో ముడి చమురు ధరల్లో 10 శాతం పెరుగుదల.. భారత జీడీపీని 0.3 శాతం నుంచి 0.6 శాతం వరకు తగ్గించేలా చేయగలదని బీఎంఐ అంచనా వేసింది. మధ్యప్రాచ్యంలో ప్రస్తుత సంఘర్షణలు ఇంకా పెరిగితే ఈ ఆర్థిక సంవత్సరం (2025-26)తోపాటు, వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27) వృద్ధి అంచనాలూ ప్రభావితం కాగలవన్నది.

ఇప్పటికే అమెరికా సుంకాలతో దేశ ఆర్థిక వృద్ధి తగ్గుముఖం పట్టింది. దీన్ని పరుగులు పెట్టించడానికి అమెరికాతో ట్రేడ్ డీల్‌కు మోదీ సర్కార్.. విశ్వ ప్రయత్నాలనే చేస్తున్నది. అలాగే ఈయూతోనూ జట్టు కట్టింది. అయితే మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలు.. ఈ ట్రేడ్ డీల్స్ ప్రయోజనాలను దూరం చేస్తాయని బీఎంఐ అంటున్నది. భారత్‌లో పెట్టుబడులను నిరుత్సాహపర్చగలవని చెప్తున్నది. పెరిగే ముడి చమురు ధరలు.. దిగుమతుల్ని భారం చేస్తాయని, ఇంధన ధరలకు రెక్కలు తొడుగుతాయని, ద్రవ్యోల్బణం విజృంభించి, వడ్డీరేట్లు పెరిగి, కీలక రంగాలకు రుణ లభ్యత కరువై, ఉపాధి అవకాశాలు దూరమై.. ఇలా యావత్తు దేశ ఆర్థిక వ్యవస్థే ప్రభావితం అవుతుందని ఆర్థిక నిపుణులు సైతం ఇప్పుడు హెచ్చరిస్తున్నారు.

# భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపం.. భర్త ఆత్మహత్య



కమాన్ పూర్ : పెద్దపల్లి జిల్లా

కమాన్ పూర్ మండలం పేరపల్లి గ్రామానికి చెందిన చెప్పాల దేవేందర్ (38) అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య ( ాబఱఒఎఱఒవ ) చేసుకున్నాడు. పెద్దపల్లి మంథని ప్రధాన రహదారిలో గల గుండారం గ్రామ శివారులోని పత్తి చేసులో ఈ దారుణానికి పాల్పడ్డాడు. పోలీసులు, కుటుంబ, సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..

సింగరేణి సంస్థ ఆర్జీ- 3 పరిధిలోని సెంటినరిరాలనీ నర్సరీలో ఔట్ సోర్సింగ్ విభాగంలో పనిచేస్తు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మంగళవారం రాత్రి దేవేందర్ పేరపల్లిలోని తన ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలోనే గుండారం శివారులోని ఓ పత్తి చేసులో దేవేందర్ మృతదేహం కనిపించింది. దేవేందర్ గత 15 ఏళ్ల క్రితం పేరపల్లి గ్రామానికి చెందిన మల్లేశ్వరి అనే యువతిని ప్రేమించి వివాహం చేసుకున్నాడు. వీరికి కుమారుడు ఆశీష్, కుమార్తె కీర్తన ఉన్నారు. భార్య, భర్త మధ్య రెండేళ్లుగా విభేదాలు జరుగుతున్నాయి .ఏడాదిగా ఇద్దరి పిల్లలతో కలిసి తన తల్లిగారింటికి మల్లేశ్వరి వెళ్లిపోయింది. అప్పటి నుండి దేవేందర్ మానసికంగా కుంగిపోయి మద్యానికి బానిసై మంగళవారం ఈ అఘాత్యానికి పాల్పడ్డాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# 40 ఏళ్లు దాటిన వారు రోజూ ఈ పోషకాలు అందేలా చూసుకోవాలి.. ఎంతో మేలు జరుగుతుంది..




జీవితంలో 40 ఏళ్లు పూర్తి కావడం ఆరోగ్యపరంగా ఒక ముఖ్యమైన దశగా చెప్పవచ్చు. 40 ఏళ్ల తరువాత ఆరోగ్య సమస్యలు ఒక్కొక్కటిగా వస్తూ ఉంటాయి. శరీరంలో రోగనిరోధక శక్తి తగ్గడం, ఎముకలు బలహీనంగా మారడం, రక్తపోటు, డయాబెటిస్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కనుక ఈ దశలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా అవసరం. 40 ఏళ్లు దాటిన తరువాత జీవిత వేగాన్ని తగ్గించాల్సిన అవసరం ఏమాత్రం లేదు. సరైన జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటే సరిపోతుంది. ఈ వయసులో శరీరానికి అవసరమయ్యే ముఖ్యమైన పోషకాలు, సప్లిమెంట్స్ ను తీసుకుంటూ చక్కని జీవనశైలిని పాటిస్తే అనారోగ్య సమస్యలు దరి చేరకుండా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. 40 ఏళ్ల వయసులో ఎటువంటి సప్లిమెంట్స్ ను, పోషకాలను తీసుకోవాలో.. వైద్యులు వీటి గురించి ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

### విటమిన్ బి12, విటమిన్ డి3..

వయసు పెరిగే కొద్ది విటమిన్ బి12 శోషణ తగ్గుతుంది. విటమిన్ బి12 సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల నరాల ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఎర్రరక్తకణాల ఉత్పత్తి మెరుగుపడుతుంది. శక్తి స్థాయిలు నిల్వ ఉంటాయి. వయసు పైబడే కొద్ది శరీరంలో వాపు పెరుగుతుంది. కనుక ఒమెగా 3 ఫ్యాటీ ఆమ్లాలను తీసుకోవాలి. వీటిని తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం, మెదడు పనితీరు, కంటి ఆరోగ్యం మెరుగుపడతాయి. అలాగే 40 ఏళ్ల తరువాత ఎముకల ధృడత్వం తగ్గడం ప్రారంభమవుతుంది. కనుక తగినంత క్యాల్షియం ఉండే ఆహారాలను లేదా సప్లిమెంట్స్ ను తీసుకోవాలి. దీని వల్ల ఎముకలు బలంగా ఉంటాయి. ఎముకలు విరిగే ప్రమాదం తగ్గుతుంది. 40 ఏళ్ల తరువాత విటమిన్ డి3 లోపం సాధారణంగా కనిపిస్తుంది. కనుక విటమిన్ డి3 సప్లిమెంట్స్ ను తీసుకునే ప్రయత్నం చేయాలి. వీటిని తీసుకోవడం వల్ల శరీరం క్యాల్షియంను గ్రహించే సామర్థ్యం పెరుగుతుంది. ఎముకలు, కండరాలు బలంగా తయారవ్వడంతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

### పొటాషియం, జింక్..

గుండె, కండరాల పనితీరుకు పొటాషియం సప్లిమెంట్స్ ను తీసుకోవాలి. వీటిని తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. నరాల సంకేతాలు సరిగ్గా పని చేస్తాయి. అదే విధంగా వయసు పెరిగే కొద్ది శరీరంలో రోగనిరోధక శక్తి తగ్గడం, గాయాలు నయం అయ్యే సామర్థ్యం తగ్గడం జరుగుతుంది. కనుక జింక్ సప్లిమెంట్స్ ను తీసుకోవాలి. ఈ సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల వాపులు తగ్గడంతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుంది. కండరాలు, నరాల పనితీరుకు మెగ్నీషియం చాలా అవసరం. మెగ్నీషియం సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల ఎముకలు బలంగా తయారవుతాయి. రక్తపోటు అదుపులో ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. కణాలను రక్షించడానికి, థైరాయిడ్ గ్రంథి పనితీరుకు సెలీనియం చాలా అవసరం. దీనిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఈ విధంగా శరీర ఆరోగ్యాన్ని బట్టి తగిన సప్లిమెంట్స్ ను తీసుకుంటూ చక్కని జీవనశైలిని పాటించడం వల్ల 40 ఏళ్లు దాటిన తరువాత కూడా ఉత్సాహంగా పని చేసుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు.

## రెండో రోజు ఘనంగా హోలీ సంబరాలు..



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి -04(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలంలో ఈసారి హోలీ పండుగను రెండు రోజులు ప్రజలు జరుపుకున్నారు. మంగళవారం చంద్రగ్రహణంతో కొందరు సెంటిమెంటుతో కొన్ని గ్రామాల్లో హోలీ పండుగను జరుపుకోలేదు కొన్ని గ్రామాల్లో హోలీ పండుగను జరుపుకున్నారు.మండలకేంద్రం తోపాటు పలు గ్రామాల్లో రెండో రోజు హోలీ పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు.ఉదయం నుంచే యువత,చిన్నారులు రంగులతో ఒకరిపై ఒకరు చల్లి హర్షోల్లాసాలతో సందడి చేశారు.గ్రామ వీధులన్నీ రంగుల మయం కాగా, పండుగ సందడి నెలకొందిఒకరి పై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ సందడి గా గడిపారు. ఈ వేడుకలలో సర్పంచులు, గ్రామ పెద్దలు నాయకులు, ఉద్యోగులు, యువకులు, పిల్లలు, గ్రామస్తులు పాల్గొన్నారు

## మహిళా భవన నిర్మాణానికి భూమి పూజ...



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి -04(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలంలోని తూర్కపల్లి గ్రామం లో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ.10 లక్షల నిధులతో మహిళా భవన నిర్మాణానికి సర్పంచ్ రొడ్డ భాగ్యమ్మ, పంచాయతీ పాలక వర్గం, మహిళ సంఘము కలసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాలకవర్గం సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారుమహిళా సంఘాల సమావేశాలు, కార్యకలాపాలకు ఉపయోగపడుతుందనిఅన్నారు.నిర్ణీత కాలంలో నాణ్యతతో భవనాన్ని పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. గ్రామ అభివృద్ధి కి అందరం కలసి పనిచేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రొడ్డ భాగ్యమ్మ భాను, ఉప సర్పంచ్ గూడెపు వెంకటేష్, సి సి శ్రీనివాస్, సి ఏ నగునూరి జమున,కార్యదర్శి పరశురాములు, వార్డు సభ్యులు సాయి కుమార్, మచ్చ శిరీష్ సుమన్, కర్రోళ రోజా నవీన్, బోడేల్లి పద్మ మైసయ్య, నగునూరి సత్యచంద్రం, ఫీల్డ్ అస్టెంట్ కషోల్ల దుర్గప్రసాద్, గ్రామశాఖ జోగిల్లి నాగరాజు , అంబేద్కర్ సంఘం అధ్యక్షులు అంకాని అశోక్, హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ చింతకింది అంజయ్య,అంకని భాను, మురళి,మచ్చ లింగం, రంజిత్, ప్రవీణ్, ఎల్లయ్య మహిళా సంఘం నాయకులు అనూష, లావణ్య, శాంతవ్వ , వజ్రవ్వ, పద్మ, మంజుల, దేవవ్వ గ్రామస్థులు పాల్గొన్నారు

## నామకరణ మహోత్సవానికి హాజరైన నాయకులు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి -04(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన గొల్లపల్లి ప్రశాంత్ కూతురు నామకరణ మహోత్సవం కు మండల నాయకులు, జిల్లా నాయకులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమం లో రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య హైమావతి దంపతులు. ముస్తాబాద్ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, ముస్తాబాద్ మండల పార్టీ అధ్యక్షులు సురేందర్ రావు, పట్టణ పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి,శీలం స్వామి, భరత్, వెంకటేష్,గణేష్,కృష్ణ, మహేందర్, గుణశేఖర్,తదితరులు.హాజరయ్యారు

## ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్ఛేంజ్ కోయంబత్తూరు ప్రోగ్రామ్ కి ఎంపిక

- **చొప్పదండి యువకులు చల్లా అనూష్,జాగిరి రాజేందర్ లు ఎంపిక**



చొప్పదండి /కరీంనగర్ ,మార్చి 04 (అక్షరం న్యూస్ )

ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్చేంజ్ కోయంబత్తూరు ప్రోగ్రామ్ కి చొప్పదండి పట్టణం లోని నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చల్లా అనూష్, జాగిరి రాజేందర్ ఎంపికైె నట్లు జిల్లా యువజన అధికారి రాంబాబు తెలిపారు. జిల్లా నుంచి చల్లా అనూష్,జాగిరి రాజేందర్ ఎంపికయ్యారు. మై భారత్ మేరా యువభారత్ నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి ప్రభుత్వం ఈ అవకాశం కల్పించి నట్లు తెలిపారు. కోయంబత్తూరు లో ఈ నెల 9 నుంచి 13 వరకు జరిగే కార్యక్రమంలో పాల్గొని మన ప్రాంత ప్రతిభను చాటనున్నారు.

# యువ వికాసమేదీ?ఎటుపోయిందో రాజీవ్?

## యువ వికాసం! - ఎప్పుడొస్తుందో చేతికి రుణం?

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చ్ -04(అక్షరం న్యూస్ )

నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే లక్ష్యంగా ప్రభుత్వం రాయితీతో ఆర్థిక సాయం అందించేందుకు నిర్ణయించిన రాజీవ్ యువ వికాస పథకం అమలుకు నోచుకోలేదు రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అందని ద్రాక్షగానే మారింది. అగో ఇస్తం.. ఇగో ఇస్తం.. అని ప్రగల్భాలు పలికి ఇప్పుడు ఆ పథకం ఊసే ఎత్తడంలేదు

### నిరుద్యోగ యువతకు ఉపాధి లక్ష్యంగా

రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల యువతకు ప్రభుత్వపరంగా రాయితీలతో బ్యాంకు రుణాలు అందించి సేవ, ఉత్ప త్తి రంగాల్లో స్వయం ఉపాధి కల్పించే లక్ష్యంగా ఈ పథకానికి రూపకల్పన చేశారు. దీనికింద కనిష్ఠంగా రూ.50వేల నుంచి గరిష్ఠంగా రూ.4లక్షల వరకు ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించారు. బ్యాంకు రుణాలతో పాటు ప్రభుత్వ రాయితీలను కలిపి ఇచ్చేందుకు జిల్లాల వారీగా వివిధ శాఖలు బడ్జెట్‌ను సైతం ప్రతిపాదించాయి. రూ.50వేల ఆర్థిక సాయం అందించేందుకు నూటికి నూరు శాతం రాయితీ, రూ.1లక్ష వరకు 90శాతం రాయితీ, రూ.2లక్షల ఆర్థిక సాయం అవసరమయ్యే యూనిట్లకు 80శాతం రాయితీని ప్రకటించా రు. ఈ పథకాన్ని ఆర్భాటంగా 2025 జూన్ 2 రాష్ట్ర ఆవిర్భావం రోజున ప్రారంభిస్తామని ప్రకటించారు. ఈమేరకు నిరుద్యోగ యువత నుంచి దరఖాస్తులు కోరగా, యువత వారి ఆసక్తి, నైపుణ్యం ప్రకారం స్వయం ఉపాధి కోసం కిరాణ దుకాణాలు, జిరాక్స్ సెంటర్లు, ఫొటో స్టూడియోలు, ఆటో రిక్షాలు, మోటార్ వైండింగ్, మెకానిక్ షెడ్లు వంటి స్వయం ఉపాధి యూనిట్లకు దరఖాస్తులు చేసుకున్నారు



### ఎంపికతోనే సరిపుచ్చారు

నిరుద్యోగ యువతలో ఆశలు రేకెత్తించిన రాజీవ్ యువ వికాసం పథకానికి ఆఘమేఘాల మీద దరఖాస్తులను ఆహ్వానించి, ఎమ్మెల్యేల ద్వారా జిల్లా ఇన్‌చార్జి మంత్రులకు జాబితాలను నివేదించి ఎంపిక ప్రక్రియను పూర్తి చేశారు. అయితే 2025 జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున అట్టహాసంగా ఈ పథకాన్ని ప్రారంభించేందుకు ముమ్మర కసరత్తు చేశారు. ఈ మేరకు నిధుల సర్దుబాటు జరుగుతున్నట్టుగా ప్రచారం జరిగింది. అయితే అర్థాంతరంగా ఈ పథకం ప్రారంభానికి నోచుకోలేదు. ఆ తర్వాత ఎనిమిది మాసాలు గడుస్తున్నా, ప్రభుత్వం




నుంచి ఈ పథకంపై ఎలాంటి ప్రకటన లేదులబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ మాత్రం కేవలం కాగితాలకే పరిమితం కాగా, పథకానికి దరఖాస్తులు చేసుకున్న అర్హులైన యువతీ, యువకులు మాత్రం ఆయా శాఖల కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అయితే అధికారులు మాత్రం ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం తాము ఎంపిక ప్రక్రియను పూర్తి చేశామని, ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకుని నిధులు కేటాయిస్తేనే పథకం భవితవ్యం ఆధారపడి ఉంటుందని పేర్కొంటున్నారు.

### ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి..

దరఖాస్తు దారులు

ప్రభుత్వం యువతను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలి. ప్రభుత్వం యువతకు పెట్టుబడి సా యం కింద రుణాలు ఇస్తామనడంతో పెద్ద ఎత్తున నిరుద్యోగ యువతీ, యువకులు దరఖాస్తులు చేసు కున్నారు. ఏడాది గడుస్తున్నా ఈ పథకంపై ప్రభు త్వం నిర్లక్ష్యం వహిస్తోంది. ప్రభుత్వం యువతను ఆదుకునేందుకు రుణాలు మంజూరు చేయాలి. చా లా మంది ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు.

## ఎల్లారెడ్డి ఆర్ డి ఓ గా బాధ్యతలు స్వీకరించిన ఆర్ ప్రభాకర్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 4/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డిఆర్ డి ఓ గా ఆర్ ప్ర భాకర్ బుధవారంబాధ్యతలు స్వీకరించా రుకడెంతహసిల్దార్ గాబాధ్యతలు నిర్వ హించినఆయనడిప్యూటీ కలెక్టర్ పదోన్నతి పైఎల్లారెడ్డి ఆర్ డిఓగాఎల్లారెడ్డికి వచ్చారు ఎల్లారెడ్డిఆర్ డిఓగాపనిచేసిన పార్థసింహా రెడ్డి చేవెళ్లకు బదిలీపై వెళ్లిన విషయం పాఠ కులకు తెలిసిందే ఈ సందర్భంగా నూతన ఆర్డీవోఆర్ ప్రభాకర్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి డివిజన్ లోని రెవెన్యూ సమస్యల పరిష్కా రానికి తన వంతుకృషిచేస్తానని పేర్కొన్నా రు డివిజన్ లోని ప్రజలు ఎదుర్కొంటున్న రెవిన్యూ సమస్యలనుతనదృష్టికి తీసుకొని వస్తే వాటిని పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు అనంతరం ఎల్లా రెడ్డి తహసిల్దార్ ప్రేమ్ కుమార్ రెవిన్యూ సి బ్బందితో మర్యాదపూర్వకంగాకలిసి ఆయ నకు పుష్పగుచ్చాన్ని అందజేసి శు భాకాంక్ష లుతెలిపారుఈకార్యక్రమంలోడిఎఓ అనిల్ నాయబ్ తాసిల్దార్ శ్రీనివాస్ గిర్దావర్ శ్రీని వాస్ జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ సుమ న్ ఆర్డీవో కార్యాలయ సిబ్బంది ఇమ్రాన్ మ హేష్ బిక్షపతి మన్సూర్ గురుప్రతాప్ తది తరులుపాల్గొన్నారు

## విద్యార్థులు సైబర్ నేరాలపైఅవగాహన కలిగి ఉండాలి

- **ఎస్ ఐ : బి. మహేష్**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి4/అక్షరం న్యూస్: విద్యార్థులుసైబర్ నేరాలపట్ల అవ గాహనకలిగిఉండాలనిఎల్లారెడ్డిఎస్ ఐ బొ జ్జ మహేష్ సూచించారు బుధవారం ఎల్లా రెడ్డి పట్టణంకేంద్రంలోనిఆదర్శ పాఠశాలలో విద్యార్థులకుసైబర్ నేరాలపైఅవగాహన క ల్పించారుఈసందర్భంగాఆయన మాట్లా డుతూ ఇంటర్నెట్ సోషల్ మీడియా ఆన్లైన్ ట్రేడింగ్ బ్యాంకింగ్ సేవలను వినియోగించే సమయంలో జాగ్రత్తగాఉండాలని సూచిం చారుఅపరిచితవ్యక్తులుఫోన్ చేసిమీ స్వం తస్థలంలో సెల్ టవర్ ఏర్పాటు చేస్తామని ఆన్లైన్ లోడబ్బులుపెడితేఅధికలాభాలు వ స్తాయనినమ్మించిమోసాలకు పాల్పడతార నిఅలాంటి ఫోన్ కాల్స్ వచ్చినప్పుడు అప్ర మత్తంగాఉండాలనిసూచించారు అపరిచి తవ్యక్తులకుఎట్టిపరిస్థితుల్లోఓటీపీ వివరా లతో పాటుతమఆధార్ కార్డువ్యక్తిగత వివ రాలను ఇవ్వద్దని తెలిపారుఎవరైనా సైబర్ మోసాలకుగురైతే 24 గంటల్లోపు1930 హె ల్ప్ లైన్ నంబర్ కువెంటనేసమాచారం అం దించాలని సూచించారుఈకార్యక్రమంలో పాఠశాలప్రిన్సిపల్ గాంధీఅధ్యాపక బృందం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటివద్దకే భద్రాద్రిరాముల వారి కళ్యాణ తలంబ్రాలు

- **టీజిఎస్ ఆర్ టిసి ప్రత్యేక సేవా కార్య క్రమం**
- **పోస్టర్ ను ఆవిష్కరించిన మునిసిపల్ చైర్మన్ :పద్మ శ్రీకాంత్**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 4/అక్ష రంన్యూస్:భద్రాచలంలో జరగనున్న శ్రీరా ముల కళ్యాణానికివెళ్లలేనిభక్తులకుఇండ్ల వద్దకే రాములవారి తలంబ్రాలను అందజే సేందుకు ఏర్పాటు చేసినట్లు ఇన్చార్జ్ డిపో మేనేజర్ 2 ఈసాయికుమార్ తెలిపారు బు ధవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో మునిసి పల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ తో కలిసి పోస్టర్ నుఆవిష్కరించారుఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవానికిసంబంధించిన తలంబ్రాలు ముత్యాలు భక్తుల ఇంటివద్దకే అందించే ఏ ర్పాటుచేశామనితెలిపారుఈసేవలను పొం దడానికిభక్తులుకేవలం151రూపాయలు చె ల్లించిసమీపటీజీఎస్ ఆర్టీసీ కార్గో కౌంటర్ ( ఎల్లారెడ్డి బస్సు స్టాండ్) లోబుకింగ్ చేసుకో వచ్చని తెలిపారు మరిన్ని వివరాలకు934 7547652 నంబర్ కుసంప్రదించవచ్చని తె లిపారు అనంతరం మున్సపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూఈ అవ కాశాన్నిసద్వినియోగంచేసుకొనిభద్రాద్రి రాములవారిఆశీస్సులుపొందాలనికోరారుఈ కార్యక్రమంలో టిజిఎస్ కార్గో నిజామాబాద్ ఇంచార్జ్ ఈకిషోర్ విశ్వహిందూపరిషత్ త్రి ఖండసంఘటనమంత్రివినోద్ మునిసిపల్ కౌన్సిలర్లు సిద్ధి శ్రీధర్ గుప్తా గాదే తిరుపతి కాంగ్రెస్ పార్టీ నాయకుడుమంచిర్యాల వి ద్యాసాగర్ పాల్గొన్నారు

## రాష్ట్రంలో ఫసల్ బీమా పథకాన్ని అమలు చేసి రైతులను ఆదుకోవాలి


- **బిజెపిపట్టణప్రధానకార్యదర్శి:కుచులకంటి శంకర్**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 4/అక్ష రంన్యూస్:

రాష్ట్రంలోఫసల్ బీమా పథ కాన్ని అమలు చేసిరైతులను ఆదుకోవాలని బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కుచులకంటి శంకర్ బుధవారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్ర భుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రైతాంగం గతమూడునెలలుగా ఎదురుచూస్తున్న రైతుభరోసా నిధులను కూడా వెంటనే విడుద లచేయాలని అన్నారు యూరియా కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులను దృ ష్టిలోఉంచుకొని వెంటనే గోదాములలో యూ రియాబస్తాలు అందుబాటులో ఉండేలా చ ర్యలు తీసుకొనియాప్ తోసంబంధం లేకుం డా రైతులకు యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు

## బౌలింగలో వరుణ్ చక్రవర్తి టాప్ ర్యాంక్



టీ20 వరల్డ్ కప్ మధ్యలోనే పొట్టి ఫార్మాట్లో ఆటగాళ్ల ర్యాంకింగ్‌లను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ విడుదల చేసింది. వరల్డ్ కప్‌లో దారుణంగా విఫలమైన అభిషేక్ శర్మ.. టీ20 నెంబర్ వన్ ర్యాంక్‌ను మాత్రం నిలబెట్టుకున్నాడు. బౌలింగ్‌లో వరుణ్ చక్రవర్తి మొదటి స్థానంలో కొనసాగుతున్నాడు. ఈ వరల్డ్ కప్‌లో రెండు సెంచరీలు సాధించిన పాక్ ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ కెరీర్ బెస్ట్ ర్యాంక్‌ను సాధించాడు. ఏకంగా 848 రేటింగ్ పాయింట్లతో రెండోస్థానానికి చేరుకున్నాడు. అభిషేక్ శర్మ ఖాతాలో 874 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. ఇంగ్లాండ్ ఓపెనర్ ఫిల్ సాల్ట్ ఒకస్థానం దిగజారి మూడోస్థానంలో ఉన్నాడు. 783 రేటింగ్ పాయింట్లతో ఇషాన్ కిషన్ నాల్గో స్థానంలో, 749 రేటింగ్ పాయింట్లతో ఆరవ స్థానంలో తిలక్ వర్మ ఆరోస్థానంలో నిలిచారు. దక్షిణాఫ్రికాకు చెందిన డెవాల్డ్ బ్రెవిస్ ఒక స్థానం ఎగబాకి ఎనిమిదో స్థానానికి చేరాడు. ఈ ప్రపంచ కప్‌లో 292 పరుగులు చేసిన తర్వాత జింబాబ్వే బ్యాట్స్‌మెన్ బ్రియాన్ బెన్నెట్ ఆరు స్థానాలు ఎగబాకి 11వ స్థానానికి చేరుకున్నాడు. దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మెన్ ర్యాన్ రికెల్టన్ 13వ స్థానానికి, ఐడెన్ మార్క్రామ్ 16వ స్థానానికి చేరుకున్నారు. సూపర్-8లో విండీస్‌పై అద్భుతంగా ఆడిన సంజు శాంసన్.. 25 స్థానాలు ఎగబాకి 40వ స్థానానికి చేరుకున్నాడు. జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా కూడా బ్యాట్స్‌మెన్ జాబితాలో కెరీర్‌లో అత్యుత్తమ ర్యాంక్ 43వ స్థానానికి చేరుకున్నాడు. బౌలింగ్ విభాగంలో టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఆధిపత్యం కొనసాగుతోంది. ఈ ప్రపంచకప్‌లో వరుణ్ చక్రవర్తి 12 వికెట్లు పడగొట్టాడు. రషీద్ ఖాన్ రెండోస్థానంలో ఉండగా.. పాక్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ 3వ స్థానానికి ఎగబాకాడు. ఆదిల్ రషీద్, కార్బిన్ బాష్ ఒక్కోస్థానం కోల్పోయి 4వ, 5వ స్థానాల్లో ఉన్నారు. భారత పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఒక స్థానం ఎగబాకి ఏడో స్థానానికి చేరుకోగా.. అర్ష్‌దీప్ సింగ్ ఆరు స్థానాలు ఎగబాకి 13వ స్థానానికి చేరుకున్నాడు. ఇంగ్లాండ్ పేసర్ లియామ్ డాసన్ తొమ్మిది స్థానాలు ఎగబాకి 14వ స్థానానికి చేరుకున్నాడు. దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ లుంగీ ఎంగిడి ఆరు స్థానాలు ఎగబాకి 20వ స్థానానికి చేరుకున్నాడు. ఆల్ రౌండర్ జాబితాలో జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా 328 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. హార్దిక్ పాండ్యా రెండో స్థానానికి చేరుకోగా.. సైమ్ అయూబ్ మూడోస్థానానికి పడిపోయాడు. జాసన్ హోల్డర్ ఎనిమిది స్థానాలు ఎగబాకి 11వ స్థానానికి చేరుకున్నాడు. వరల్డ్ కప్ ముగిసేలోపు ఈ ర్యాంక్‌ల్లో మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉంది.

# కీలక పోరుకు టీమిండియా సిద్ధం

**నేడు వాంఖడే మైదానం వేదికగా సెమీఫైన్-2**

**ఇంగ్లండ్‌తో అమీతుమీ తేల్చుకోనున్న భారత్**

**అభిషేక్ శర్మపై వేటు పడే అవకాశం!**



ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో టీమిండియా కీలక పోరుకు సిద్ధమైంది. ముంబైలోని వాంఖడే మైదానం వేదికగా గురువారం రాత్రి 7 గంటలకు ప్రారంభమయ్యే సెమీఫైన్-2లో ఇంగ్లండ్‌తో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఫైనల్ చేరనుండటంతో ఇరు జట్లు విజయమే లక్ష్యంగా సన్నదమవుతున్నాయి. వెస్టిండీస్‌తో తమ ఆఖరి సూపర్-8 మ్యాచ్‌లో అసాధారణ ప్రదర్శనతో విజయం సాధించిన భారత్.. అదే జోరు కనబర్చి ఇంగ్లండ్‌ను మట్టికరిపించాలనుకుంటుంది. తద్వారా టీ20 ప్రపంచకప్ 2022 సెమీఫైనల్లో ఎదురైన పరాజయానికి ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటుంది. బలబలాల పరంగా ఇరు జట్లు పటిష్టంగా ఉండటంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. లీగ్ దశను భారత్ అజేయంగా ముగిస్తే.. సూపర్-8ను ఇంగ్లండ్ అజేయంగా ముగించి సెమీస్‌కు అర్హత సాధించింది. పేలవ ప్రదర్శనతో జట్టుకు భారంగా మారిన విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మను తుది జట్టు నుంచి తప్పించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. బ్యాటింగ్‌తో పాటు ఫీల్డింగ్‌లోనూ అభిషేక్ శర్మ తీవ్రంగా నిరాశపర్చాడు. విండీస్‌తో మ్యాచ్‌లో రెండు సునాయస క్యాచ్‌లను వదిలేసాడు. ఇప్పటి వరకు ఆడిన 6 మ్యాచ్‌ల్లో మూడు సార్లు డకౌట్ అయిన అభిషేక్ శర్మ 80 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒకే ఒక్క హాఫ్ సెంచరీ ఉంది. ఆఫ్ స్పిన్నర్‌ను ఎదుర్కోవడంలో అభిషేక్ శర్మ తడబడుతున్నాడు. ఈ క్రమంలోనే అతన్ని పక్కనపెట్టి రింకూ సింగ్‌ను ఆడించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. కానీ టీమ్‌మేనేజ్‌మెంట్ ఆ సాహసం చేయకపోవచ్చు. ఎలాంటి మార్పులు లేకుండా గత కాంబినేషన్‌నే కొనసాగించే అవకాశాలు ఉన్నాయి. టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తీ గత మూడు మ్యాచ్‌ల్లో తీవ్రంగా తడబడ్డాడు. ధారళంగా పరుగులిచ్చుకున్నాడు. దాంతో వరుణ్ చక్రవర్తీని తప్పించి కుల్దీప్ యాదవ్‌ను ఆడిస్తారా? అనే చర్చ కూడా జరుగుతుంది. కానీ ఇంగ్లండ్‌పై వరుణ్ చక్రవర్తీకి మెరుగైన రికార్డ్ ఉంది. కాబట్టి అతన్ని కొనసాగించే అవకాశాలు ఉన్నాయి. అయితే వాంఖడే పిచ్ స్పిన్‌కు అనుకూలంగా ఉంటుంది. అలా అని కుల్దీప్ యాదవ్‌ను ఆడిస్తే టీమిండియా బ్యాటింగ్ డెప్త్ తగ్గనుంది. కాబట్టి మరోసారి కుల్దీప్ యాదవ్‌కు నిరాశే ఎదురవ్వనుంది. టీ20ల్లో ఎక్స్‌ట్రా బ్యాటర్‌తో ఆడితే ప్రయోజనం ఉంటుందని టీమిండియా మేనేజ్‌మెంట్ గట్టిగా నమ్ముతుంది. వ్యూహాత్మకంగా కుల్దీప్ యాదవ్‌ను ఆడించాలను కుంటే వరుణ్ చక్రవర్తీ, అర్ష్‌దీప్ సింగ్‌లో ఒకరు బెంచ్‌కు పరిమితమవుతారు. బ్యాటింగ్ లైనప్‌లో ఎలాంటి మార్పులు జరిగే ఛాన్స్ లేదు. ఓపెనర్లుగా అభిషేక్ శర్మ, సంజూ ఆడనున్నారు. లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కోసం సంజూను తిరిగి ఆడించగా.. అతను కెరీర్ బెస్ట్ ఇన్నింగ్స్ ఆడాడు. అభిషేక్ శర్మ కూడా చెలరేగితే టీమిండియాకు తిరుగుండదు. ఇషాన్ కిషన్, సూర్య, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ మిడిల్, లోయార్డర్‌లో ఆడనున్నారు. రింకూ సింగ్ బెంచ్‌కే పరిమితం కానున్నాడు. సూర్య ఒత్తిడిని పక్కనపెట్టి స్వేచ్ఛగా ఆడాల్సిన అవసరం ఉంది. జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ పేస్ బాధ్యతలు పంచుకోనుండగా.. హార్దిక్ అతనికి అండగా నిలవనున్నాడు. శివమ్ దూబేతో బౌలింగ్ వేయించలేని పరిస్థితి నెలకొంది. ఎక్స్‌ట్రా బౌలింగ్ ఆప్షన్ ఎవరా? అనేది టీమిండియాకు సవాల్‌గా మారింది. సిరాజ్‌కు మరోసారి మొండి చెయ్యే ఎదురు కానుంది.



ఇంగ్లండ్‌తో సెమీఫైనల్లో తలపడే భారత తుది జట్టు(అంచనా)
అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తీ, జస్‌ప్రీత్ బుమ్రా.

# వాంఖడేను సైలెంట్ చేస్తాం..

## టీమిండియాకు సామ్ కరన్ హెచ్చరిక


టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా నేడు జరగబోయే భారత్ ఇంగ్లాండ్ సెమీఫైనల్ పోరుకు ముందే వాతావరణం వేడెక్కింది. మైదానంలోకి అడుగుపెట్టక ముందే ఇంగ్లాండ్ ఆటగాళ్లు మైండ్ గేమ్స్ మొదలుపెట్టారు. ముఖ్యంగా ఇంగ్లాండ్ స్టార్ ఆల్ రౌండర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు భారత అభిమానుల్లో సెగ పుట్టిస్తున్నాయి. వాంఖడే స్టేడియం అంటేనే క్రికెట్?కు పెట్టింది పేరు, అక్కడ ప్రేక్షకుల అరుపులతో స్టేడియం దద్దరిల్లిపోతుంది. అటువంటి స్టేడియాన్ని నిశ్శబ్దంగా మారుస్తామని సవాల్ విసరడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ముంబయిలో జరగబోయే ఈ కీలక పోరులో గెలిచి ఫైనల్?కు దూసుకెళ్లాలనే కసితో ఉన్న టీమిండియాను ఆ మాటలు ఎంతవరకు ప్రభావితం చేస్తాయో చూడాలి. సెమీ ఫైనల్?కు ముందు జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్?లో సామ్ కరన్ మాట్లాడుతూ గురువారం వాంఖడే స్టేడియం చాలా ప్రశాంతంగా, నిశ్శబ్దంగా ఉంటుందని తాను భావిస్తున్నట్లు నవ్వుతూ చెప్పారు. “ఒకవేళ స్టేడియంలోని ప్రేక్షకులు నిశ్శబ్దంగా ఉన్నారంటే, మైదానంలో ఇంగ్లాండ్ జట్టు చాలా బాగా రానిస్తుందని అర్థం” అని వివరించారు. ముంబయి క్రౌడ్ ఇచ్చే మద్దతు తమకు తెలుసని, కానీ వారిని సైలెంట్?గా చేయడం ద్వారా భారత్?పై ఒత్తిడి పెంచవచ్చని కరన్ అభిప్రాయపడ్డారు. అభిమానుల అరుపులను నియంత్రించగలిగితే తాము మ్యాచ్?లో ఆధిపత్యం ప్రదర్శిస్తున్నట్లేనని ధీమా వ్యక్తం చేశారు.

సామ్ కరన్ చేసిన ఈ వ్యాఖ్యలు 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్ ముందు ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ చేసిన వ్యాఖ్యలను గుర్తుకు తెస్తున్నాయి. అప్పట్లో అహ్మదాబాద్?లోని లక్షా ముప్పై రెండు వేల మంది ప్రేక్షకులను నిశ్శబ్దంగా మార్చడం కంటే సంతృప్తినిచ్చే విషయం మరొకటి ఉండదని కమిన్స్ చెప్పారు. అన్నట్లుగానే ఆ మ్యాచ్?లో ఆస్ట్రేలియా భారత్?ను ఓడించి లక్షలాది మంది భారతీయుల హృదయాలను బద్దలు కొట్టింది. ఇప్పుడు సరిగ్గా అదే బాటలో సామ్ కరన్ కూడా స్టేడియంను సైలెంట్ చేస్తామంటూ వ్యాఖ్యానించడం భారత అభిమానులకు ఆ చేదు జ్ఞాపకాలను గుర్తు చేస్తోంది. భారత్?లో ఆడేటప్పుడు ఉండే హై వోల్టేజ్ శబ్దాన్ని తాము బ్లాక్ చేయగలమని సామ్ కరన్ పేర్కొన్నారు. ఇంగ్లాండ్ ఆటగాళ్లు ఐపీఎల్ వంటి టోర్నీల వల్ల ఇక్కడి వాతావరణానికి, ప్రేక్షకులకు బాగా అలవాటు పడ్డారని చెప్పారు. “చాలా మంది యువ క్రికెటర్లు భారత్?తో సెమీస్ ఆడాలని కలలు కంటారు, మాకు ఆ అవకాశం రావడం గొప్ప విషయం” అని కరన్ అన్నారు. స్టేడియం లోపల ఎంత సౌండ్ ఉన్నా దానిని ఒక అద్భుతమైన అనుభవంగా తీసుకుంటామని, కానీ అంతిమంగా మా లక్ష్యం మాత్రం స్టేడియాన్ని నిశ్శబ్దంగా మార్చి ఫైనల్?కు వెళ్లడమేనని కరన్ స్పష్టం చేశారు. భారత్, ఇంగ్లాండ్ జట్లు టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్?లో తలపడటం ఇది వరుసగా మూడోసారి.



2022లో అడిలైడ్?లో జరిగిన సెమీస్?లో ఇంగ్లాండ్ 10 వికెట్ల తేడాతో భారత్?ను చిత్తు చేయగా, 2024లో జార్జ్ టౌన్ వేదికగా జరిగిన పోరులో భారత్ 68 పరుగులతో ప్రతీకారం తీర్చుకుంది. ఈ నేపథ్యంలో సామ్ కరన్ మాట్లాడుతూ 2022లో తాము ఆడిన ఆ ‘పర్ఫెక్ట్ గేమ్’ను మళ్లీ రిపీట్ చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆ రోజు బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారని, జోస్ బట్లర్, అలెక్స్ హేల్స్ అద్భుతమైన బ్యాటింగ్?తో భారత్?ను ఓడించినట్లు గుర్తు చేసుకున్నారు. ఈ మ్యాచ్?లో తమ జట్టు నుంచి ఒక పర్ఫెక్ట్ గేమ్ వస్తుందా లేదా అనే విషయం తనకు అనవసరమని సామ్ కరన్ వ్యాఖ్యానించారు. “నాకు పర్ఫెక్ట్ గేమ్?తో పనిలేదు, ఏదో ఒక రకంగా మ్యాచ్ గెలిచి మరోసారి ప్రపంచకప్ ఫైనల్?కు చేరుకోవడమే నా ప్రధాన లక్ష్యం” అని కుండబద్దలు కొట్టారు. గత ఐదు వారాలుగా తాము పడుతున్న కష్టమంతా ఈ సెమీస్ గెలిచి ఫైనల్ చేరడానికేనని వివరించారు. గెలుపు కోసం ఎంతటి కష్టనష్టాలకైనా సిద్ధమని, వాంఖడే స్టేడియంలో భారత్?ను వారి సొంత ప్రేక్షకుల ముందే ఓడించి తీరుతామని సామ్ కరన్ ధీమా వ్యక్తం చేశారు. వాంఖడే స్టేడియం నరేంద్ర మోదీ స్టేడియం కంటే చిన్నదైనప్పటికీ, అక్కడి ప్రేక్షకులు చేసే సౌండ్ చాలా ఎక్కువగా ఉంటుంది. ముంబయి ప్రేక్షకుల మద్దతు సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమిండియాకు కొండంత బలాన్ని ఇస్తుందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. సామ్ కరన్ వంటి ఆటగాళ్ల మైండ్ గేమ్స్?కు పడిపోకుండా, తమ సహజమైన ఆటతో ఇంగ్లాండ్?కు బుద్ధి చెప్పాలని టీమిండియా భావిస్తోంది. వెస్టిండీస్?పై సంజు శాంసన్ ఆడిన ఇన్నింగ్స్ ఇచ్చిన ఊపుతో భారత్ ఈ మ్యాచ్?లో కూడా పైచేయి సాధించాలని పట్టుదలతో ఉంది. సామ్ కరన్ విసిరిన ఈ ‘సైలెన్స్’ సవాల్ ను టీమిండియా స్వీకరించి, వాంఖడేలో ఇంగ్లాండ్ బౌలర్ల పని పడుతుందో లేదో చూడాలి.

## హిస్టరీ క్రియేట్ చేయనున్న జస్‌ప్రీత్ బుమ్రా..



టీ20 ప్రపంచకప్ 2026 క్లైమాక్స్‌కు చేరుకుంది. మార్చి 5న ముంబైలోని వాంఖడే స్టేడియంలో భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరగనున్న రెండో సెమీఫైనల్ పోరుపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. అయితే ఈ మ్యాచ్ కేవలం భారత్ ఫైనల్ చేరుతుందా లేదా అన్నదానికే పరిమితం కాలేదు.. టీమిండియా గన్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా కెరీర్‌లో ఒక మైలురాయిని చేరుకోవడానికి సిద్ధంగా ఉన్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో బుమ్రా 500 వికెట్ల క్లబ్‌లో చేరడానికి సరిగ్గా ఒక్క అడుగు దూరంలో ఉన్నాడు. ఇప్పటివరకు భారత క్రికెట్ చరిత్రలో కేవలం ఏడుగురు బౌలర్లు మాత్రమే ఈ అరుదైన ఘనతను సాధించారు. ఇప్పుడు ఆ దిగ్గజాల సరసన బుమ్రా పేరు కూడా చేరబోతోంది. ప్రస్తుతం బుమ్రా గణాంకాలు చూస్తే.. మూడు ఫార్మాట్లు (టెస్టులు, వన్డేలు, టీ20లు) కలిపి మొత్తం 499 వికెట్లు పడగొట్టాడు. ఇందులో టెస్టుల్లో 234 వికెట్లు, వన్డేల్లో 149 వికెట్లు, టీ20 ఇంటర్నేషనల్స్‌లో 116 వికెట్లు ఉన్నాయి. ఇంగ్లాండ్‌తో జరిగే ఈ సెమీఫైనల్ మ్యాచ్‌లో బుమ్రా ఒక్క వికెట్ తీసినా, అంతర్జాతీయ స్థాయిలో 500 వికెట్ల మార్కును అందుకున్న ఎనిమిదో భారత బౌలర్‌గా చరిత్ర సృష్టిస్తాడు. ఒక ఫాస్ట్ బౌలర్‌గా, అది కూడా గాయాల బెడదను తట్టుకుంటూ ఇన్ని వికెట్లు తీయడం బుమ్రాలోని అసాధారణ ప్రతిభకు నిదర్శనం. భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన జాబితాను పరిశీలిస్తే.. అనిల్ కుంబ్లే (956), రవిచంద్రన్ అశ్విన్ (765), హర్భజన్ సింగ్ (717), కపిల్ దేవ్ (687), రవీంద్ర జడేజా (634), జహీర్ ఖాన్ (610), జవగల్ శ్రీనాథ్ (551) వంటి దిగ్గజాలు ఉన్నారు. ఇప్పుడు బుమ్రా కూడా ఈ ఎలైట్ లిస్టులోకి చేరడం ఖాయంగా కనిపిస్తోంది. ముఖ్యంగా వాంఖెడే వంటి బ్యాటింగ్‌కు అనుకూలించే పిచ్‌పై ఇంగ్లాండ్ బ్యాటర్లను కట్టడి చేయడంలో బుమ్రా పాత్ర కీలకం కానుంది. జోస్ బట్లర్ లేదా సాల్ట్ వంటి కీలక వికెట్లను బుమ్రా తన 500వ వికెట్‌గా మార్చుకుంటాడేమో చూడాలి. ఈ వరల్డ్ కప్ టోర్నీలో టీమిండియా ప్రదర్శన అద్భుతంగా సాగుతోంది. సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో ఒక్క ఓటమి మినహా, భారత్ అన్ని మ్యాచ్‌ల్లోనూ ఆధిపత్యం ప్రదర్శించింది. ముఖ్యంగా సూపర్ 8 చివరి పోరులో వెస్టిండీస్‌పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించి సెమీస్‌కు దూసుకొచ్చింది. అటు ఇంగ్లాండ్ కూడా బలంగా ఉంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609